epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుక.. మన పత్రిక | తెలుగు దినపత్రిక

సమయం

విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 19 | సంచిక: 52 | ఎడిటర్ : విక్రం కుమార్ | బుధవారం 3 డిసెంబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |




# రాజకీయ కక్షలు మానండి

## పదేళ్లు అండగా నిలబడండి

రెండేళ్ల క్రితం మీరంతా ఓట్లేసి గెలిపిస్తేనే.. ప్రజలకు మంచి పాలన అందిస్తున్నాం. మంచి ప్రభుత్వం ఉంటేనే ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం, ఉచిత కరెంట్, రేషన్ కార్డులు వస్తాయి. గ్రామాల్లో సర్పంచ్‌లు కూడా మంచోళ్లు ఉండాలి. మంత్రులతో కలిసి పనిచేసే మంచి సర్పంచి మీ ఊళ్లో లేకపోతే.. గ్రామాలు దెబ్బతింటాయి. రాజకీయ కక్షలు మాని పదేళ్లు అండగా నిలబడండి. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెడదాం.

- మంచోళ్లు సర్పంచులుగా ఉంటేనే గ్రామాల అభివృద్ధి
- మంత్రులతో కలిసి పనిచేసే వారినే ఆదరించండి
- రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెడదాం
- ఖమ్మం జిల్లా అభివృద్ధి బాధ్యత నాది
- మన్మోహన్ పేరుతో ఎర్త్ వర్సిటీ
- కొత్తగూడెంలో ఎర్త్ సైన్సెస్ వర్సిటీకి సీఎం రేవంత్ శంకుస్థాపన

**కొత్తగూడెం, డిసెంబర్ 2:** ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపే బాధ్యత తనదేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కొత్తగూడెంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ వర్సిటీని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. 60 ఏళ్ల స్వరాష్ట్ర కలను తీర్చింది ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్.. అందుకే దేశంలో ఉన్న ఏకైక ఎర్త్ సైన్స్ వర్సిటీకి ఆయన పేరు పెట్టామని తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి పునాది రాయి పడింది కూడా పాల్వంచోలనే అని అన్నారు. రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చిన మన్మోహన్‌సింగ్ పేరుతో ఎర్త్ సైన్స్ వర్సిటీ ఏర్పాటు చేసుకోవడం గర్వకారణం అన్నారు. ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రంగాలే ప్రపంచపటంలో తెలంగాణను నిలబెడుతున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని సాగునీటి

మిగతా 2 లో



## నేషనల్ హెరాల్డ్ కేసులకు భయపడేది లేదు

- సోనియా, రాహుల్‌కు మనమంతా ఉన్నాం
- అభివృద్ధి,సంక్షేమంతో ముందుకెళ్తున్నాం
- టీపీసీసీ సమావేశంలో సీఎం

# ఓటర్ల జాబితా సవరణపై చర్చకు అంగీకారం

8న వందేమాతరం.. 9న ఎన్నికల సంస్కరణలపై చర్చ

స్పీకర్ సమక్షంలో అఖిలపక్ష భేటీలో విపక్షాల అంగీకారం




3

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై చర్చకు కేంద్రం అంగీకరించింది. అయితే ప్రత్యేకంగా 'సర్'పై కాకుండా ఎన్నికల సంస్కరణలు అనే విస్తృత అంశాన్ని సభ ముందు ఉంచనుంది. ఈ మేరకు స్పీకర్ ఓం బిర్లా మంగళవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో కేంద్రం, విపక్షాల మధ్య అవగాహన కుదిరింది.

# పార్లమెంట్‌లో సంచార్ సాథీపై రగడ

- ప్రజల ప్రైవసీని దెబ్బతీసేదిని మండిపడ్డ విపక్షం
- దీనిని వెంటనే తొలగించాలని డిమాండ్
- అసవరం లేకుంటే తొలగించవచ్చన్న సింధియా

పార్లమెంట్‌లో సంచార్ సాథీపై అంశంపై తీవ్రస్థాయిలో చర్చ జరిగింది. ప్రధానంగా కాంగ్రెస్, శివసేన, తదితర పార్టీలు దీనిని తీవ్రంగా విమర్శిస్తూ ఇది.. ప్రజల ప్రైవసీ ఉల్లంఘనే అంటూ సభా కార్యక్రమాలకు అడ్డుతగిలాయి. దీంతో సభలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. విపక్ష కాంగ్రెస్ దీని మీద వాయిదా తీర్మానం దాఖలు చేసి సంచార్ సాథీపై విస్తృత చర్చ కావాలని డిమాండ్ చేసింది.



3

# ప్రధాని కార్యాలయం సౌత్ బ్లాక్ పేరు మార్పు

- సేవాతీర్థ్‌గా మారుస్తూ కేంద్రం ఉత్తర్వులు
- రాజ్‌భవన్‌ల పేర్లు లోక్‌భవన్‌లుగా మార్పు




తెలంగాణలోని రాజ్ భవన్ పేరు మారింది. రాజ్ భవన్ ను లోక్ భవన్ గా పేరు మార్చారు. అన్ని రాష్ట్రాల్లో రాజ్ భవన్‌లను లోక్ భవన్ లుగా మార్చాలని కేంద్రం ఉత్తర్వులు జారీ చేయడంతో పేరును మార్చారు. ప్రధాన మంత్రి కార్యాలయం భవనం పేరును కేంద్రం ప్రభుత్వం మార్చింది. దశాబ్దాలుగా సౌత్ బ్లాక్ లో కొనసాగుతున్న ప్రధాన మంత్రి కార్యాలయాన్ని ఆధునీకరించి దాని పేరును సేవా తీర్థ్ గా మారుస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది.

..4లో

# హిల్ట్ పాలసీపై పోరుబాట

- 8 బృందాలతో ఆయా ప్రాంతాల్లో పరిశీలన
- నేటి నుంచి రెండ్రోజులు బృందాల పర్యటన
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి

గ్రేటర్ పరిధిలోని రూ.5లక్షల కోట్ల విలువైన పారిశ్రామిక భూములను హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్ ఫర్మేషన్ పాలసీ హిల్ట్ పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేం దుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ సిద్ధమైంది.



3



## మరింత దిగజారిన రూపాయి మారకం

- రూ. 90వద్ద కనిష్టానికి పడిపోయిన తీరు
- నష్టాల బాటలో సాగిన సూచీలు

.. వివరాలు 3లో



## రోహింగ్యాలకు రెడ్ కార్పెట్ ఆహ్వానం పలకాలా?

అదృశ్యంపై కేసులో సుప్రీం ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు

4

# విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా

## ఆర్టీసీకి మరో వెయ్యి ఈవీ బస్సులు

విద్యుత్ ఉత్పత్తి, పంపిణీపై సీఎం చంద్రబాబు సమీక్ష

**అమరావతి:** ఆర్టీసీకి మరో వెయ్యి ఈవీ బస్సులు వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం సచివాలయంలో విద్యుదుత్పత్తి, పంపిణీలో వ్యయం తగ్గింపు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం

మిగతా 5 లో





2

# గద్వాల ఎస్సీ హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్



# గద్వాల ఎస్సీ హాస్టల్‌లో ఫుడ్‌పాయిజన్

## 15 మంది విద్యార్థులకు అస్వస్థత

**జోగులాంబ గద్వాల, డిసెంబర్ 2:** గద్వాల పట్టణంలోని ఎస్సీ విద్యార్థుల వసతిగృహంలో కలుషిత ఆహారం తిని 15 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఉదయం అల్పాహారంగా ఇచ్చిన ఉప్మా తిన్న తర్వాత సుమారు 15 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు సమాచారం. వెంటనే వారిని గద్వాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, ఒక విద్యార్థి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. సాక్షుల ప్రకారం.. ఉదయం వంటశాలలో తయారైన ఉప్మాలో పురుగులు ఉన్నాయని కొందరు విద్యార్థులు గమనించినప్పటికీ, వార్డెన్ దానిని పెద్దగా పట్టించుకోలేదని వారు చెబుతున్నారు. అనంతరం విద్యార్థులు అరటిపళ్లు, బిస్కెట్లు తీసుకుని పాఠశాలకు వెళ్లిన కొద్ది సేపటికే వాంతులు, కడుపునొప్పి వంటి లక్షణాలు కనిపించాయి. విషయం తెలిసిన వెంటనే విద్యాశాఖ అధికారులు వసతిగృహాన్ని సందర్శించి, ఆహార నమూనాలను సేకరించారు. వంటశాల పరిశుభ్రత, నీటి నాణ్యతపై కూడా విచారణ జరుగుతోంది. జిల్లా అధికారులు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తూ, నిర్లక్ష్యం కారణంగా ఉంటే సంబంధిత సిబ్బందిపై చర్యలు తప్పవని తెలిపారు. ఈ ఘటనతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హాస్టల్‌లో ఆహార నాణ్యత, పరిశుభ్రతపై క్రమం తప్పకుండా తనిఖీలు జరపాల్సిందిగా వారు డిమాండ్ చేస్తున్నారు.

# దేశంలో 811 మందికి ఒక వైద్యుడు

## రాజ్యసభకు తెలిపిన నడ్డా

**న్యూఢిల్లీ, డిసెంబర్ 2:** దేశంలో వైద్యులు–జనాభానిష్పత్తి 1:811 అని కేంద్రం పార్లమెంటుకు మంగళవారం తెలిపింది. సభ్యులు అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆరోగ్యమంత్రి రాజ్యసభలో సమర్పించిన లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు. అల్లోపతి మరియు ఆయుష్ ( ఆయుర్వేదం, యోగా, ప్రకృతి వైద్యం,యునాని, సిద్ధ మరియు హోమియోపతి)ల్లో 80శాతం నమోదిత వైద్యులు అందుబాటులో ఉన్నారని ఊహిస్తే, దేశంలో వైద్యులు–జనాభా నిష్పత్తి 1:811గా అంచనా వేయబడిందని ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. దేశంలో 13,88,185 మంది నమోదిత అల్లోపతి వైద్యులు ఉన్నారని, ఆయుష్ వైద్య విధానంలో 7,51,768మంది రిజిస్టర్డ్ ప్రాక్టిషనర్లు ఉన్నారని కేంద్ర ఆరోగ్యమంత్రి జె.పి.నడ్డా తెలిపారు.దేశంలో మెడికల్ కాలేజీలు, అండర్ గ్రాడ్యుయేట్ (యుజి), పిజి వైద్య సీట్లు గణనీయంగా పెరిగాయని అన్నారు. 2014 నుండి మెడికల్ కాలేజీల సంఖ్య 387 నుండి 818కి, యుజి సీట్లు 51,348 నుండి 1,28,875కి, పిజిసీట్లు 31,185 నుండి 82,059కి పెరిగాయని అన్నారు.

# ఈయేడు తీవ్ర చలి

## హెచ్చరించిన భారత వాతావరణ శాఖ

**న్యూఢిల్లీ,డిసెంబర్ 2:** ఈ శీతాకాలంలో దేశంలోని పలు ప్రాంతాలు మరింత చలితో వణికిపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి. 'చలిగాలి రోజులు' సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ విషయాన్ని భారత వాతావరణ విభాగం ఐఎండి వెల్లడించింది. ఢిల్లీ, హర్యానా, పంజాబ్, తూర్పు యూపీ, ఉత్తర మధ్యప్రదేశ్, పడమటి మహారాష్ట్ర, అరుణాచల్ ప్రదేశ్‌లలో ఈ ప్రభావం ఎక్కువ ఉండనున్నదని తెలిపింది. చలి గాలుల నిర్వచనాన్ని కూడా ఐఎండీ స్పష్టం చేసింది. మైదాన ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రత 10 డిగ్రీలు లేదా అంతకంటే తక్కువ, కొండ ప్రాంతాల్లో 0 డిడ్రీలు లేదా అంతకంటే తక్కువగా ఉంటే దానిని చలిగాలి రోజుగా పరిగణిస్తారు. అలాగే సాధారణ కనిష్ట ఉష్ణోగ్రత కంటే 4.5 నుంచి 6.4 డిగ్రీలు తగ్గినా అదే కోవలోకి వస్తుంది. డిసెంబర్–ఫిబ్రవరి మధ్య కనిష్ట ఉష్ణోగ్రతలు దేశంలోని కేంద్ర, సమీప ద్వీపకల్ప, వాయువ్య ప్రాంతాల్లో సాధారణం నుంచి తక్కువగా ఉండే అవకాశాలు ఉన్నాయి. మిగిలిన ప్రాంతాల్లో మాత్రం కొద్దిగా అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నది. ప్రస్తుత సంవత్సరం లా నినా ప్రభావంలో ఉండడం కూడా చలిగాలుల పెరుగుదలకు కారణమవుతుందని వివరించారు. చలి తీవ్రత పెరుగుదల హెచ్చరికల నేపథ్యంలో జాగ్రత్తలు పాటించాలని వైద్య, ఆరోగ్య నిపుణులు ప్రజలకు సూచిస్తున్నారు. మరీముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, మహిళలు ఉదయం, రాత్రి సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని అంటున్నారు.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సు

## నేడు ప్రధానిని ఆహ్వానించనున్న సీఎం రేవంత్

## వివిధ రాష్ట్రాల బాధ్యతలు మంత్రులకు అప్పగింత

**హైదరాబాద్, డిసెంబర్ 2:** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సుకు ప్రధానమంత్రి మోదీ సహా అన్ని రాష్ట్రాల సీఎంలను ఆహ్వానించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ఢిల్లీ వెళ్తోన్న సీఎం రేవంత్‌రెడ్డి.. బుధవారం ఉదయం 11 గంటలకు ప్రధాని మోదీతో భేటీ కానున్నారు. 'తెలంగాణ రైజింగ్–2025' సదస్సుకు రావాలని ప్రధానిని ఆహ్వానించనున్నారు. అనంతరం పలువురు కేంద్రమంత్రులనూ సదస్సుకు ఆహ్వానించానున్నారు. అలాగే కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్, మల్లికార్జున ఖర్గే సహా ఇతర కేంద్రమంత్రులను ఆహ్వానించనున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సూచన మేరకు పలువురు మంత్రులు గురువారం వివిధ రాష్ట్రాలకు వెళ్లి సీఎంలను ఆహ్వానించనున్నారు. రాష్ట్ర ఎంపీల బృందం.. ఢిల్లీ సీఎం, కేంద్రమంత్రులు, గవర్నర్లను ఆహ్వానించనుంది. ఈ మేరకు మంత్రులకు ఆహ్వాన బాధ్యతలను అప్పగించారు. ఇందులో భాగంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి – జమ్ముకశ్మీర్, గుజరాత్ రాష్ట్రాలకు వెళ్లి సిఎంలను ఆహ్వానిస్తారు. దామెదర్ రాజనర్సింహ – పంజాబ్, హరియాణాలకు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి – ఆంధ్రప్రదేశ్ శ్రీధర్‌బాబు – కర్ణాటక, తమిళనాడు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి – ఉత్తర్‌ప్రదేశ్, పొన్నం ప్రభాకర్ – రాజస్థాన్‌కొండా సురేఖ – ఛత్తీస్‌గఢ్, సీతక్క – పశ్చిమ బెంగాల్, తుమ్మల నాగేశ్వరరావు – మధ్యప్రదేశ్, జూపల్లి కృష్ణారావు – అస్సాం, వివేక్ – బిహార్, వాకిటి శ్రీహరి – ఒడిశా, అడ్లూరి లక్ష్మణ్ – హిమాచల్‌ప్రదేశ్, మహ్మద్ అజారుద్దీన్ –మహారాష్ట్ర సీఎంను ఆహ్వానించనున్నారు.

# మంచోళ్లు సర్పంచులుగా ఉంటేనే గ్రామాలు అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి

ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రంగాలే ప్రపంచపటంలో తెలంగాణను నిలబెడుతున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేస్తాం. భద్రాచలం రాముల వారి సాక్షిగా చెబుతున్నా.. అన్ని జిల్లాలతో పాటు ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత నాది. పాలనకు ఆయువుపట్టయిన శాఖలన్నీ ఖమ్మం జిల్లా మంత్రుల చేతుల్లోనే ఉన్నాయి. రెండేళ్ల క్రితం మీరంతా ఓట్లేసి గెలిపిస్తేనే.. ప్రజలకు మంచి పాలన అందిస్తున్నాం అన్నారు. మంచి ప్రభుత్వం ఉంటేనే ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం, ఉచిత కరెంట్, రేషన్ కార్డులు వస్తాయి. గ్రామాల్లో సర్పంచ్‌లు కూడా మంచోళ్లు ఉండాలి. మంత్రులతో కలిసి పనిచేసే మంచి సర్పంచి మీ ఊళ్లో లేకపోతే.. గ్రామాలు దెబ్బతింటాయని అన్నారు. రాజకీయ కక్షలు మాని పదేళ్లు అండగా నిలబడండి. రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెడదాం. సర్పంచ్ ఎన్నికల్లో మంత్రులు, తుమ్మల, భట్టి, పొంగులేటితో కలిసి గ్రామాలను అభివృద్ధి పథం వైపు నడిపించే వారిని ఎన్నుకోండని సీఎం విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్‌కు కంచుకోట అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మొత్తం కాంగ్రెస్‌కు అండగా నిలబడిందన్నారు. 1969లో తెలంగాణ ఉద్యమానికి పునాదులు పడ్డవే పాల్వంచలోనేనని చెప్పారు. 60ఏండ్లు ఉద్యమం నడవడానికి కారణం ఈ పాల్వంచనే అని చెప్పారు. కొత్తగూడెం థర్మల్ పవర్ ప్లాంట్ కోసం వేలాది ఎకరాలు భూమి ఇచ్చారని చెప్పారు. దేశంలో వ్యవసాయం అభివృద్ధికి కారణం కాంగ్రెస్ అన్నారు రేవంత్. నాగార్జున సాగర్, శ్రీశైలం, ఎస్సారెస్పీ ప్రాజెక్టులు నెహ్రూ కట్టినవేనని తెలిపారు. ఈ పదేళ్లలో ఖమ్మం జిల్లాలోని ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. కృష్ణా,గోదావరి జలాలతో ఖమ్మం జిల్లా తడవాలన్నారు. ఎడ్యుకేషన్ కు సంబంధించి ప్రతీ అవకాశాన్ని జిల్లాకు ఇస్తున్నామన్నారు. పదేండ్లు పాలించినోళ్లు అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత తనదన్నారు. సర్కార్ ఏ సంక్షేమ పథకం మొదలు పెట్టినా.. ఖమ్మం జిల్లా నుంచే ప్రారంభించామని.. సన్నబియ్యం, రేషన్ పంపిణీ ఈ జిల్లా నుంచే ప్రారంభించామన్నారు. మీ ఓటే ఆయుధంగా మారి ప్రజాపాలన అందిస్తుందన్నారు. మంచోడినే సర్పంచ్ గా ఎన్నుకోవాలని.. మందుకో..డబ్బుకో ఓటేస్తే ఊరు మునుగుతుందని సూచించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,ఎంపిలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# నేషనల్ హెరాల్డ్ కేసులకు భయపడేది లేదు

- సోనియా, రాహుల్‌కు అండగా మనమంతా ఉన్నాం
- రాహుల్‌ను ప్రధానిని చేయడమే మన అంతిమ లక్ష్యం
- పార్లమెంట్‌లో ఓట్ చోరీపై చర్చ రాకుండా కుట్రలు
- అభివృద్ధి,సంక్షేమంతో ముందుకు దూసుకెళ్తున్నాం
- టీపీసీసీ సమావేశంలో సీఎం




**హైదరాబాద్, డిసెంబర్ 2:** కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలపై కేసులు పెడితే భయపడేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నేషనల్ హెరాల్డ్ సిబ్బందికి వీరు ఆర్థిక సహాయం అందించారన్నారు. ప్రైవేట్ సంస్థల్లో పని చేసిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఉండవని.. ఈ నేపథ్యంలో ఎప్పుడో మూతపడిన నేషనల్ హెరాల్డ్ సిబ్బందిని మంచి ఆలోచనతో వీరు ఆర్థికంగా ఆదుకున్నారని గుర్తు చేశారు. పత్రికను తిరిగి నడిపించాలనే ఉద్దేశ్యంతో బోర్డు ఆఫ్ డైరెక్టర్లుగా కొంత మంది కాంగ్రెస్ నేతలను తీసుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఒక పత్రిక ఉండాలని నిర్ణయించి.. నేషనల్ హెరాల్డ్ పత్రిక పునరుద్ధరించే ప్రక్రియను వారు చేపట్టారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. దేశం కోసం గాంధీ కుటుంబం త్యాగం చేసిందని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. మంగళవారం హైదరాబాద్‌లో టీపీసీసీ కార్యవర్గ సమావేశంలో రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. దేశంలో కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను ఆయన సోదాహరణంగా వివరించారు.

### ఉస్మానియాను ప్రపంచస్థాయిలో నిలబెడతాం

డిసెంబర్ 7న ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్తామని సీఎం చెప్పారు. ఈ యూనివర్సిటీ అభివృద్ధికి ఎంత ఖర్చు అయినా నిధులు కేటాయిస్తామన్నారు. ఓయూను ప్రపంచ స్థాయిలో నిలబెడతామని ఆయన ప్రకటించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామన్నారు. 9వ తేదీన తెలంగాణ – 2047 పాలసీ డాక్యుమెంట్ ఆవిష్కరణ చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి దిగ్గజ నేతల సలహాలు సైతం తీసుకున్నామని పేర్కొన్నారు.

### ఓఆర్ఆర్ బయటకు పరిశ్రమలు..

కోర్ అర్బన్‌ను క్యూర్ చేయాలని తాము నిర్ణయించామన్నారు. కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తున్నామని స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, పరిశ్రమల తరలింపు తదితర అంశాలు తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని వివరించారు. కొన్ని పరిశ్రమలు నడిచే పరిస్థితి లేక మూతపడ్డాయన్నారు. మరికొన్ని పరిశ్రమల ఊరు, నగరం నడిబొడ్డున ఉన్నాయని.. ఆయా పరిశ్రమలను తరిలిస్తే కొంత భూమి అందుబాటులోకి వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

### బీఆర్ఎస్‌పై ఫైర్..

అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకెళ్తున్నామన్నారు. పదేళ్లలో తెలంగాణకు ఒక్క ఎయిర్‌పోర్టు కూడా తేలేదంటూ బీఆర్ఎస్‌పై రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 4 ఎయిర్‌పోర్టులు తెచ్చామని గుర్తు చేశారు. సంక్షోభంలో ఉన్న తెలంగాణను సంక్షేమం దిశగా తీసుకెళ్తున్నామని వివరించారు. 2034 నాటికి తెలంగాణను వన్ ట్రిలియన్ ఎకానమీ రాష్ట్రంగా చేయడమే తమ ముందున్న లక్ష్యమన్నారు. అందరి కృషితో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామన్నారు.

### డీసీసీలకు వార్నింగ్..

కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. కోటి మంది మహిళలకు చీరలు అందించడమే తమ లక్ష్యమన్నారు. చీరలు అందలేదంటూ ఫిర్యాదులు వస్తే అందుకు డీసీసీలదే బాధ్యత అంటూ సీఎం హెచ్చరించారు. డిసెంబర్ నెలాఖరులోగా మహిళలందరికీ చీరలు అందించాలని డీసీసీలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# త్వరితగతిన గ్లోబల్ సమ్మిట్ వేదిక పనులు

## అవసరమైతే 3 షిప్టుల్లో పనులు చేయండి

## అధికారులను ఆదేశించిన మంత్రి శ్రీధర్‌బాబు

## వేదిక వద్ద ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి

**హైదరాబాద్,డిసెంబర్ 2:** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ హైదరాబాద్ వేదిక వద్ద పనులు చురుకుగా సాగాలని, అవసరమైతే 3 షిఫ్టుల్లో పనులు చేపట్టి పూర్తి చేయాలని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. . మరికొద్ది రోజుల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ హైదరాబాద్ వేదికగా జరగనుంది. ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా.. తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తమయ్యేలా ఈ సమ్మిట్ ఏర్పాట్లు చేయాలని ఉన్నతాధికారులను మంత్రి డి.శ్రీధర్ బాబు ఆదేశించారు. మంగళవారం ఫ్యూచర్ సిటీ వేదికగా జరుగుతున్న ఈ సమ్మిట్ ఏర్పాట్లను మంత్రి శ్రీధర్ బాబు స్వయంగా పరిశీలించారు. ఏ ఒక్క చిన్న పొరపాటు జరగకుండా అన్ని విభాగాల సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా అధికారులకు ఆయన స్పష్టం చేశారు. విభాగాల వారీగా అప్పగించిన బాధ్యతలు, వాటి పురోగతిపై మంత్రి శ్రీధర్ బాబు సమీక్షించారు. పలు దేశాలతోపాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే డెలిగేట్స్, అతిథులు ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా పనులు చేపట్టాలని సూచించారు.



పార్కింగ్, లాజిస్టిక్స్, హాస్పిటాలిటీ, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ సమ్మిట్ వేదిక వద్ద నుంచే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతోపాటు ఇతర విభాగాల ఉన్నతాధికారులతో మంత్రి ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన దిశానిర్దేశర చేశారు. డిసెంబర్ 5వ తేదీ లోపు పనులన్నీ పూర్తి చేసి.. 6వ తేదీన డ్రై రన్ కండక్ట్ చేయాలని ఉన్నతాధికారులను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లోని ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2047 ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ సమ్మిట్‌కు దేశ విదేశాల నుంచి భారీగా ప్రతినిధులు హైదరాబాద్ తరలిరానున్నారు. ఈ నేపథ్యంలో ఎవరికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా.. ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. అలాగే భద్రతను సైతం కట్టుదిట్టం చేస్తుంది. అందుకోసం డీజీపీ శివధర్ రెడ్డి పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే.

# మూగ బాలుడిపై వీధికుక్కల దాడి

## తీవ్ర గాయాలతో నీలోఫర్‌కు తరలింపు

**హైదరాబాద్,డిసెంబర్ 2:** హైదరాబాద్‌లోని హయత్‌నగర్ శివగంగ కాలనీలో ఇంటి ముందు ఆడుకుంటున్న ఏడేండ్ల బాలుడిపై వీధి కుక్కలు దాడి చేశాయి. సుమారు 10 నుంచి 20 కుక్కలు ఎగబడటంతో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. శునకాల దాడిలో అతని చెవి ఊడిపోవడంతో పాటు తల, నడుము, వీపు భాగాల్లో తీవ్రగాయాలయ్యాయి. ప్రకాశం జిల్లాకు చెందిన తిరుపతిరావు, చంద్రకళ దంపతులు మూడేండ్లుగా శివగంగ కాలనీలో కిరాయికి ఉంటున్నారు. వారి కుమారుడు ప్రేమ్‌చంద్ పుట్టుకతో మూగవాడు. మంగళవారం ఉదయం తండ్రి మేస్త్రీ పనికి వెళ్లగా, తల్లి ఇంట్లో నీళ్లు పడుతున్నది. ఈ క్రమంలో ఇంటి బయట ఆడుకుంటున్న ప్రేమ్‌చంద్‌పై ఒక్కసారిగా కుక్కలు దాడి చేశాయి. గమనించిన స్థానికులు వాటిని తరిమేసి బాలుడిని రక్షించారు. అనంతరం అతడిని నల్లకుంట ఫీవర్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడి నుంచి నిలోఫర్‌కు పంపడంతో అత్యవసర వార్డులో చికిత్స అందిస్తున్నారు. కాగా, నగరంలో ప్రతిరోజూ ఏదో ఒక చోట చిన్నారులపై వీధి కుక్కలు దాడి చేస్తున్నాయని,



జీహెచ్‌ఎంసీ అధికారులు ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# హిల్ట్ పాలసీపై బీఆర్ఎస్ పోరుబాట

- ఎనిమిది బృందాలతో ఆయా ప్రాంతాల్లో పరిశీలన
- నేటి నుంచి రెండ్రోజులు ఎనిమిది బృందాల పర్యటన
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి



**హైదరాబాద్, డిసెంబర్ 2:** గ్రేటర్ పరిధిలోని రూ. 5లక్షల కోట్ల విలువైన పారిశ్రామిక భూములను హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ హిల్ట్ పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ సిద్ధమైంది. ఇందులో భాగంగా పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రవ్యాప్తంగా సీనియర్ నాయకులతో కూడిన నిజనిర్ధారణ బృందాలను నియమించారు. ఈ మేరకు పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, క్షేత్రస్థాయి పర్యటనలపై దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత ప్రభుత్వాలు పరిశ్రమల స్థాపన కోసం, ఉపాధి కల్పన కోసం అతి తక్కువ ధరకే కేటాయించిన భూములను, ఇప్పుడు 'మల్టీ యూజ్ జోన్' పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి మారుస్తున్నారని ఆరోపించారు. సుమారు 9,300 ఎకరాల భూములను మార్కెట్ విలువ కంటే అతి తక్కువకు, కేవలం ఎస్ఆర్ఓ రేటులో 30 శాతానికే రెగ్యులరైజ్ చేసి, సుమారు రూ. 5 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టే కుట్ర జరుగుతోందని పేర్కొన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టడానికి, కనీసం స్మశాన వాటికలకు కూడా స్థలాలు లేవని చెబుతున్న ప్రభుత్వం, వేల కోట్ల విలువైన భూములను మాత్రం ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నదని మండిపడ్డారు. ప్రభుత్వ తీరును ఎండగట్టేందుకు హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక వాడలను 8 క్లస్టర్లుగా విభజించి, పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో బృందాలు పర్యటించనున్నాయి. అక్కడ స్థానిక నాయకులను, ప్రజలను కలుపుకొని వాస్తవ మార్కెట్ విలువకు, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఉన్న భారీ వ్యత్యాసాన్ని ప్రజల ముందు ఉంచనున్నారు. వీటితో పాటు అక్కడి పారిశ్రామిక వాడల ద్వారా ప్రజా ఉపయోగ కార్యక్రమాలు ఏమేమి చేయవచ్చు, అక్కడి స్థానిక ప్రజల సుదీర్ఘకాలం డిమాండ్లను ఆకాంక్షలను కూడా పార్టీ నేతలు తెలుసుకోనున్నారు. ఒకప్పుడు అక్కడ పారిశ్రామిక వాడల ఏర్పాటు కోసం ప్రజలు భూములు ఇచ్చిన తీరును ప్రభుత్వం కేటాయించిన తీరును వాటిని అత్యంత చవకగా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వాలు కట్టబెట్టిన అంశాన్ని, వాటి ఉద్దేశాలను పార్టీ నేతల బృందాలు ప్రస్తావించనున్నాయి. డిసెంబర్ 3, 4 తేదీల్లో హిల్ట్ పాలసీ స్కామ్‌పై నిజనిర్ధారణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన ఎనిమిది బృందాలు ఆయా ప్రాంతాల్లో పర్యటించనున్నాయి. ఇందులో భాగంగా..క్లస్టర్-1లో సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు నేతృత్వంలో మాజీమంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మెదక్ ఎమ్మెల్యేల బృందం పాశమైలారం, పటాన్ చెరువు, రామచంద్రాపురం ప్రాంతాలను సందర్శించనున్నారు. క్లస్టర్-2లో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి నేతృత్వంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణీ దేవి, ఉప్పల్ నాయకులు కలిసి నాచారం, మల్లాపూర్, ఉప్పల్, చర్లపల్లి ప్రాంతాల్లో పర్యటిస్తారు. క్లస్టర్-3లో శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనా చారి నేతృత్వంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావుతో కూడిన బృందం మౌలాలి, కుషాయిగూడ పారిశ్రామిక వాడల్లో పర్యటిస్తారు. క్లస్టర్-4లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానందతో కలిసి జీడిమెట్ల, కూకట్‌పల్లి ప్రాంతాల్లో పర్యటించనున్నారు. క్లస్టర్-5లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, ఎమ్మెల్సీ నవీన్ రావు సనత్ నగర్, బాలానగర్ ఏరియాలను పరిశీలిస్తారు. క్లస్టర్-6లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మేడ్చల్ ఇండస్ట్రియల్ పార్కుకు వెళ్తారు. క్లస్టర్-7లో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, స్వామి గౌడ్, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, పటోళ్ల కార్తిక్ రెడ్డి.. కాటేదాన్, హయత్‌నగర్‌లో పర్యటిస్తారు. క్లస్టర్-8లో మాజీ మంత్రి మహ్మూద్ అలీ, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎండీ సలీం, చందులాల్‌తో కూడిన బృందం బారాదరి పారిశ్రామిక వాడను సందర్శించి వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తారు.

## మరింత దిగజారిన రూపాయి మారకం

### రూ.90వద్ద కనిష్టాకి పడిపోయిన తీరు

### నష్టాల బాటలో సాగిన సూచీలు



**న్యూఢిల్లీ,డిసెంబర్ 2:** రూపాయి విలువ మరింతగా దిగజారింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ రూ.90 వద్ద రికార్డు కనిష్టానికి పడిపోవడం మదుపర్లను కలవరపెట్టింది. దీంతో సూచీలకు వరుసగా రెండో రోజు కూడా నష్టాలు తప్పలేదు. రోజంతా సూచీలు నష్టాల బాటలోనే సాగాయి. సోమవారం విదేశీ మదుపర్లు రూ.1, 171 కోట్ల విలువైన షేర్లను అమ్మేయడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తమయ్యారు. అలాగే ఆర్బీఐ వడ్డీ రేట్ల కోత ఇప్పట్లో ఉండదనే అంచనాలు, అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు, క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడం సూచీలను వెనక్కి లాగాయి. దీంతో ఈ రోజు సెన్సెక్స్, నిఫ్టీ నష్టాలతో రోజును ముగించాయి..గత సెషన్ ముగింపు (85, 6416)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం దాదాపు 300 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా నష్టాల్లోనే కదలాడింది. మధ్యాహ్నం తర్వాత ఆ నష్టాలు మరింత పెరిగాయి. నెగిటివ్ వార్తల కారణంగా చివర్లో అమ్మకాలు పెరగడంతో సెన్సెక్స్ భారీగా నష్టపోయింది. చివరకు సెన్సెక్స్ 503 పాయింట్ల నష్టంతో 85, 138 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 143 పాయింట్ల నష్టంతో 26, 032 వద్ద స్థిరపడింది. ÷న్సెక్స్‌లో ఆసియన్ పెయింట్స్, హిటాచీ ఎనర్జీ, మదర్సన్, వోడాఫోన్ ఐడియా, ÷-లగెన్‌మార్క్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి. ఇండియన్ బ్యాంక్, నవుమా హెల్త్‌కేర్, ఎన్‌బీసీసీ, జేఎస్‌డబ్ల్యూ ఎనర్జీ, అదానీ ఎనర్జీ మొదలైన షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 132 పాయింట్లు నష్టపోయింది. బ్యాంక్ నిఫ్టీ 407 పాయింట్లు కోల్పోయింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 89.87గా ఉంది.



## అస్సాం ముఖ్యమంత్రితో తెలంగాణ మీడియా ప్రతినిధుల బృందం భేటీ

**గువాహటి, డిసెంబర్ 2:** ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ), హైదరాబాద్ ఆధ్వర్యంలో ఏడు రోజుల మీడియా ఎక్స్‌పోజర్ టూర్‌లో అస్సాంను సందర్శిస్తున్న తెలంగాణ మీడియా ప్రతినిధుల బృందం మంగళవారం అస్సాం రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిస్వ శర్మను కలిసి పరస్పర చర్చలు నిర్వహించింది. భేటీ సందర్భంగా ముఖ్యమంత్రి రాష్ట్రంలోని పాలన, అభివృద్ధి, సామాజిక-ఆర్థిక పరిస్థితులపై విస్తృతంగా వివరణ ఇచ్చారు. గతంలో తీవ్రవాద కార్యకలాపాల ప్రభావం ఎక్కువగా ఉన్నప్పటికీ, గత దశాబ్దం కాలంగా అస్సాం పూర్తిగా శాంతిని సాధించిందని, ఈ కాలంలో సుమారు 8,000 మంది మాజీ ఉగ్రవాదులు ప్రధాన ధారలోకి వచ్చారని తెలిపారు. దీని వల్ల గ్రామీణ, ఆదివాసీ ప్రాంతాలలో హింసాత్మక ఘటనలు గణనీయంగా తగ్గాయని చెప్పారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ అస్సాం ప్రస్తుతం దేశంలోని అత్యుత్తమ ప్రదర్శన చేస్తున్న రాష్ట్రాలలో ఒకటిగా నిలుస్తోందని తెలిపారు. ఎరువుల తయారీ యూనిట్లు, ఎథనాల్ ప్లాంట్లు, రాబోయే సెమీకండక్టర్ తయారీ యూనిట్ వంటి ముఖ్య ప్రాజెక్టులతో ₹4%-%5 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి ఆకర్షితమవుతున్నాయని వివరించారు. గత ఏడాది 36% మూలధన పెట్టుబడి వృద్ధి రాష్ట్ర అభివృద్ధి వేగాన్ని సూచిస్తోందని చెప్పారు. గత ఐదేళ్లలో రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను యువతకు అందించినట్టు తెలిపారు. ఆరోగ్య రంగంపై మాట్లాడుతూరాష్ట్ర బడ్జెట్‌లో 6% ను ఆరోగ్యానికి కేటాయించారని, "ఒక్కో జిల్లాకు ఒక్క మెడికల్ కాలేజీ" లక్ష్యంతో 15 మెడికల్ కాలేజీలు పూర్తి కాగా, 10 నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో భారతదేశపు తొలి ప్రోటాన్-బీమ్ థెరపీ యంత్రం ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొన్నారు. టాటా ట్రస్ట్‌తో భాగస్వామ్యంగా 17 క్యాన్సర్ ఆసుపత్రులు కూడా నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. మహిళల భద్రతపై ప్రశ్నలకు స్పందిస్తూ ముఖ్యమంత్రిపెద్దలు చదువులో అమ్మాయిల చేరిక పెంపు, టీ ట్రైబ్స్‌లో గర్భిణీ స్త్రీలకు పోషణ సహాయం, పలు స్కాలర్‌షిప్‌లు వంటి చర్యల ద్వారా మహిళా సంక్షేమం బలోపేతం అవుతోందని చెప్పారు. రాష్ట్రంలో మహిళలపై నేరాలు సుమారు 30,000 నుంచి గత మూడు సంవత్సరాల్లో 5,173 కు తగ్గాయి అని వివరించారు. ముఖ్యమంత్రి, తెలంగాణ మీడియా బృందాన్ని వచ్చే రోజుల్లో అస్సాం సంస్కృతి, సంప్రదాయాలు, అభివృద్ధి ప్రయాణాన్ని ప్రత్యక్షంగా తెలుసుకోవాలని కోరారు.

# పవన్ కళ్యాణ్ నరదిష్టి వ్యాఖ్యలు దుర్మార్గం

### పదిరోజులైనా మన మంత్రులకు సోయిలేదు

### మాజీమంత్రి జగదీశ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్





**హైదరాబాద్,డిసెంబర్ 2:** ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ 'నర దిష్టి' వ్యాఖ్యలపై తెలంగాణలో రాజకీయ దుమారం చెలరేగుతోంది. ఈ వ్యాఖ్యలపై తెలంగాణ ప్రతిపక్ష నేతలతో పాటు కాంగ్రెస్ మంత్రులు మూకుమ్మడిగా దాడికి దిగారు. కోనసీమకు తెలంగాణ దిష్టి తగిలిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై పది రోజుల తర్వాత స్పందించిన మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకుల తీరుపై మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ మంత్రులు స్పృహలో లేరని విమర్శించారు. కొందరు వాటర్‌లో నీళ్లు కలుపుకుని స్పృహ కోల్పోతున్నారని ఎద్దేవా చేశారు. మరికొందరు కమిషన్లు పంచుకునే పనిలో బిజీగా ఉన్నారని అన్నారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై పది రోజులకు స్పందించడం హాస్యాస్పదమని జగదీశ్ రెడ్డి అన్నారు. ఒక ప్రాంతం, ఒక మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడితే వాటిని ఉపసంహరించుకోవాలని సూచించారు. ఉద్యమ సమయంలో తామెప్పుడూ ప్రాంతాలను దూషించలేదని తెలిపారు. అన్నదమ్ములుగా విడిపోయి వేర్వేరుగా కలిసి బతుకుదామని కేసీఆర్ ఆనాడే చెప్పారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర విభజన తర్వాత కేసీఆర్ నీడలో హైదరాబాద్‌లో ప్రశాంతంగా ఉన్నామని ఏపీ ప్రజలే చెప్పారని గుర్తుచేశారు. ఇప్పటికైనా పవన్ కల్యాణ్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటే మంచిదని హితవు పలికారు. పవన్ కల్యాణ్ సినిమాలను ఆపుతామని ఇక్కడి మంత్రి కామెడీగా మాట్లాడుతున్నారని కోమటిరెడ్డిని ఉద్దేశించి జగదీశ్ రెడ్డి విమర్శించారు. వాస్తవానికి అభిమానం వేరు.. రాజకీయం వేరు అని చెప్పారు. తమ అభిమాన హీరోగా ఎవరి సినిమాలనైనా ప్రజలు ఆదరిస్తారని తెలిపారు. పది రోజుల తర్వాత కాంగ్రెస్ మంత్రులు స్పందించిన తీరు ఇద్దరిలో మ్యాచ్ ఫిక్సింగ్ జరిగినట్టుందని విమర్శించారు. పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మండిపడుతూ.. పవన్ రాజకీయ ప్రయాణాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఒంటరిగా గెలవలేని వ్యక్తి పవన్ కళ్యాణ్. సొంతగా ఎన్నికల్లో గెలవలేక, కమ్మ, కాపు సామాజిక వర్గాలను ఏకం చేసి సినిమాలో లాగా సమయానికి చంద్రబాబు వచ్చి కాపాడితే గెలిచి ఉప ముఖ్యమంత్రి అయ్యావు. అసలు తెలంగాణ మీద నీకెందుకు అంత ఏడుపు? తెలంగాణ అభివృద్ధిని చూసి ఓర్వలేక మాట్లాడుతున్నావా? అంటూ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రజలను అవమానించేలా పవన్ వ్యాఖ్యలు ఉన్నాయని, వాటిని బీఆర్ఎస్ పార్టీ ఖండిస్తుందని శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ వివాదంపై పవన్ కల్యాణ్ వెంటనే స్పందించి, తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.



## అయ్యా నా భార్యను గెలపించండి

### ఓ వ్యక్తి కన్నీటితో భార్య కోసం ప్రచారం

**సిద్దిపేట, డిసెంబర్ 2:** ఈసారి సర్పంచ్ ఎన్నికల్లో ఎలాగైనా తన భార్యను సర్పంచ్‌గా గెలిపించాలని ఓ వ్యక్తి ఇల్లిల్లు తిరుగతూ ప్రచారం చేపట్టాడు. ఎలాగైనా గెలిపిస్తే గ్రామానికి సేవ చేస్తానంటూ ఆ వ్యక్తి కంటతడి పెట్టుకున్నాడు. ఈ ఘటన సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి గ్రామంలో జరిగింది. నాగుల ప్రశాంత్ అనే వ్యక్తి గత సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. రెండో విడత నామినేషన్లకు మంగళవారం చివరి రోజు కావడంతో భార్యతో నామినేషన్ వేయించాడు. గత ఎన్నికల్లో తాను ఓడిపోయాయని.. ఈసారి తన భార్య నాగుల స్రవంతిని గెలిపించాలని వేడుకుంటూ కంటతడి పెట్టుకున్నారు. ఈసారి తనను సర్పంచ్‌గా గెలిపించాలని స్రవంతి ఓటర్లను కోరారు. మహిళకు రిజర్వ్ కావడంతో అతను తన భార్యను బరిలోకి దింపాడు. గతంలోనే తాను ఉన్నదంతా ఖర్చు పెట్టానని అన్నాడు. అందువల్ల ఈసారి గెలిపించాలని వేడుకున్నాడు.

## పవన్‌జీ క్షమాపణలు చెప్పండి

### లేదంటే తెలంగాణలో మీ సినిమాలు ఆడవ్

### సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి హెచ్చరిక



**హైదరాబాద్, డిసెంబర్ 2:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు రాజకీయాలు తెలియవని తెలంగాణ రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. పవన్ కల్యాణ్ తెలిసీ తెలియకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. డిప్యూటీ సీఎం కాగానే ఆయన ఏదేదో మాట్లాడుతున్నారని తెలిపారు. ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోనసీమలో పర్యటించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ఆయన డిమాండ్ చేశారు. పవన్ క్షమాపణ చెబితే.. తెలంగాణలో ఆయన సినిమా ఒకటి, రెండు రోజులు ఆడుతుందన్నారు. లేకుంటే సినిమాలు ఆడవని మంత్రి కోమటిరెడ్డి చెప్పారు. పవన్ కల్యాణ్ సోదరుడు చిరంజీవి సూపర్ మ్యాన్ అని అభివర్ణించారు. ఆయనకు రాజకీయాలతో సంబంధం లేదని గుర్తు చేశారు. అన్ని తెలుసుకుని మాట్లాడితే మంచిదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు మంత్రి హితవు పలికారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యల వల్ల తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తాము ఎంతో నష్టపోయామని మంత్రి కోమటిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ ఆదాయాన్ని విశాఖపట్నం, కాకినాడ, తిరుపతికే వాడుకున్నారని వివరించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ వల్ల నష్టపోయామని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నామని మంత్రి కోమటిరెడ్డి చెప్పుకొచ్చారు. కోనసీమ ప్రాంతంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ నాయకుల దిష్టి వల్ల ఈ ప్రాంతంలోని కొబ్బరి మొక్కలు ఎండిపోయాయంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై తెలంగాణలోని రాజకీయ నాయకులు తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ తెలంగాణ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

## రేవంత్ సభ అట్టర్ ఫ్లాప్

### లిఫ్టుకు రెండుసార్లు శంకుస్థాపన చేస్తారా

### మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



**హైదరాబాద్,డిసెంబర్ 2:** సీఎం రేవంత్ రెడ్డి విజయోత్సవాల మొదటి సభ అట్టర్ ఫ్లాప్ అయ్యిందని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. కొడంగల్, నారాయణ్ పేట లిఫ్ట్‌కు పార్లమెంటు ఎన్నికల సందర్భంగా శంకుస్థాపన చేశారు. మక్తల్‌లో పంచాయతీ ఎన్నికల సందర్భంగా మరోసారి సీఎం శంకుస్థాపన చేశారన్నారు. ఒకే ప్రాజెక్టుకు సీఎం రెండు సార్లు శంకుస్థాపన చేస్తారా ? అని ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడుతూ.. హామీలు అమలు చేయలేదు కనుకే సీఎం సభకు జనాలు రాలేదన్నారు. కేసీఆర్‌కు పేరు వస్తుందనే పాలమూరు-రంగారెడ్డి పథకాన్ని సీఎం పూర్తి చేయడం లేదు. కమిషన్ల కోసమే కొడంగల్ లిఫ్ట్ పథకాన్ని ముందుకు తెచ్చారు.. సీఎం, ఆయన సోదరులు కమిషన్ల కక్కుర్తిలో మునిగిపోయారు. కేసీఆర్ ఫార్మా సిటీకి సేకరించిన 14 వేల ఎకరాలను వాడుకుని ఫ్యూచర్ సిటీ అని మభ్యపెడుతున్నారన్నారు. ఎన్నికలప్పుడు ఫార్మా భూములను రైతులకు తిరిగి ఇస్తామని రేవంత్ హామీ ఇచ్చి మాట తప్పారు. ఫ్యూచర్ సిటీని నార్త్ ఇండియా సినీ యాక్టర్లకు అప్పజెబుతున్నారు. రామోజీ ఫిలిం సిటీ ఉండగా ఇంకా వేరే ఫిలిం సిటీలు ఎందుకు? అని ప్రశ్నించారు. కేసీఆర్ కృషి వల్లే కోకాపేటలో ఎకరాకు రూ.150 కోట్ల ధర పలుకుతోంది. కేసీఆర్ వేసిన వెంచర్లలో ఎ÷-లాట్లు అమ్ముకుని రేవంత్ బతుకుతున్నాడు. రేవంత్‌కు దమ్ముంటే ఫ్యూచర్ సిటీలో వెంచర్ వేసి కోకాపేట రేటు తెప్పించగలరా ? అని పట్నం నరేందర్ రెడ్డి ప్రశ్నించారు.



సంపాదకీయం

# పార్లమెంటులో విపక్షం రచ్చ రాజకీయం!

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఊహించినట్లుగానే వాయిదాలతో మొదలయ్యాయి గతానికి భిన్నాంగా సమావేశాలు ప్రారంభం కాలేదు. గతంలోనూ ఇలాగే వాయిదాల మీద వాయిదాలు పడుతూ..మధ్యమధ్యలో ప్రభుత్వం తనకు కావాల్సిన ఎజెండాను పూర్తి కానిచ్చుకుని, నిరవధికంగా వాయిదా వేస్తూ వస్తోంది. ఇదే తంతు గత కొన్నేళ్లుగా చూస్తున్నాం. గొడవ చేయడం, తాము పట్టిన అంశంపైనే చర్చించాలని విపక్షం పట్టుబట్టడం.. ప్రభుత్వం ససేమిరా అనడం..వాయిదా పడడం కూడా గత సమావేశాల్లో చూశాం. ఇప్పుడు కూడా అందుకు భిన్నంగా ఏమీ జరగడం లేదు. విపక్షాలు ఇదే పెద్ద విజయంగా భావిస్తున్నాయి. కోరుకున్న అంశంపై ఎలా చర్చించాలో తెలియని వారంతా పార్లమెంటులో ఎంపిలుగా ఉన్నారు. ఏ రూల్ కింద కోరితే చర్చకు వస్తుందో అందరికీ తెలుసు. కానీ రూల్ బ్రేక్ చేసి, పట్టుబట్టి చర్చించాలని కోరుకోవడం దుర్మార్గం. పార్లమెంటులో ప్రజల సమస్యలపై చర్చించడం ద్వారా ప్రతిపక్షం ప్రధాన బాధ్యతను తీసుకోవాలి. కానీ గత దశాబ్దకాలంగా అలాంటి సంప్రదాయం తుంగలో తొక్కారు. గొడవ చేయడం విపక్షం వంతయితే..వాయిదా వేయడం ప్రభుత్వం విధానంగా మారింది. ఈ క్రమంలో సోమవారం ప్రారంభమైప పార్లమెంట్ శీతాకాల సమావేశాలు తొలిరోజే వాయిదాతో మొదలయ్యాయి. పార్లమెంటు కార్యకలాపాలను శాంతియుతంగా ముందుకు తీసుకెళ్లకుండా మొండిగా వ్యవహరించడంలో ఇరుపక్షాలు తమవంతు పాత్రను సమర్థంగా నిర్వహించాయి. ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ పక్రియపై అత్యవసర చర్చ జరపాలని, ప్రతిపక్షాలు డిమాండ్ చేయడం, దానిని తిరస్కరించడం ద్వారా విలువైన పార్లమెంట్ సమయం తొలిరోజు, మలిరోజు ఢిల్లీ కాలుష్యంలో కలిసి పోయాయి. సర్ ద్వారా నకిలీ, చనిపోయిన వారి ఓట్లను తొలగిస్తే విపక్షాలకు అభ్యంతరం ఎందుకన్నది మొదట చర్చించాలి. దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన వారు ఇక్కడ ఓటు ఎలా పొందారన్నది రెండో ప్రశ్న. ఈ రెండింటికీ విపక్షాల వద్ద సమాధానం లేదు. ఒక రాజ్యంగా సంస్థ ఎన్నికల సంఘం చేపట్టిన ప్రక్రియను అడ్డుకోవడం రాజ్యాంగాన్ని వ్యతిరేకించడమే అవుతుంది. రాజ్యాంగ బుక్‌ను పట్టుకుని ఊరేగుతున్న రాహుల్, ఆయన అనుచరగణానికి ఇది కూడా తెలియకపోవడం మూర్ఖత్వంగానే చూడాలి. రాజ్యాంగ ప్రసాదించిన హక్కుల గురించి మాట్లాడుతున్న రాహుల్ పరివారం దీనిని ఎందుకు వ్యతిరేకిస్తున్నారో చెప్పాలి. రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘాన్ని తక్కువ చేసి మాట్లాడడం, వారు చేసే ప్రక్రియలను అడ్డుకోవడం రాజ్యాంగ రక్షణ అవుతుందా అన్నది రాహుల్ చెప్పాలి. ఓట్ల తొలగింపు ప్రక్రియలో ఎవరి ఓటయినా గల్లంతయితే నిలదీయాలి. ఇప్పటికే సుప్రీం గడప దొక్కిన రాహుల్ ఒక్క ఓటుపైనా అఫిడవిట్ దాఖలు చేసి ఆధారాలు చూపలేక పోయారు. బీహార్‌లో ఓటమి అన్నది రాహుల్ స్వయంకృతం తప్ప మరోటి కాదు. ఇవన్నీ కూడా తెలిసి చేస్తున్నవే తప్ప మరోటి కాదు. ఇందులో ప్రజలపై వారికి ఎలాంటి ప్రేమా లేదు. కేవలం అధికార దాహంతో చేస్తున్నవే. అలా కానట్లయితే పార్టమెంటులో చర్చకు నోటీస్ ఇచ్చి, తగిన సమయంలో చర్చించవచ్చు. కానీ అలా చేయడం లేదంటే.. రచ్చ చేయడం వారి లక్ష్యంగా కనిపిస్తోంది. ఇటీవల చనిపోయిన వారి ఆధార్ నంబర్లు దాదాపు 2కోట్లను ఉడాయ్ రద్దు చేసింది. అంటే అది తప్పుచేసినట్లుగా భావించాలా? చనిపోయిన వారి ఓట్లు, ఊరుమారిన వారి ఓట్లు, అక్రమంగా దేశంలో ఓటర్లుగా నమోదైన విదేశీయుల ఓట్లను అలాగే ఉంచుమంటారా అన్నది రాహుల చెప్పాలి. నిజానికి అధికారంలోకి రావడమే లక్ష్యంగా రాహుల్ చేస్తున్న యాగీలో భాగమే ఈ ఓటు రచ్చ. ప్రజలు ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలను పక్కన పెట్టి తొలిరోజే పార్లమెంటరీ సాంప్రదాయాలను ప్రతిపక్షాలు తుంగలో తొక్కాయి. ఫలితంగా లోక్‌సభ వరుసగా రెండ్రోజులు పూర్తిగా స్తంభించిపోయింది. రాజ్యసభలో ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. ఇది ఇలాగే కొనసాగుతుంది తప్ప కొత్తగా వీరినుంచి ఆశించడానికి ఏమీ ఉండదు. ఎందుకంటే..ఎస్ఐఆర్‌పై పార్లమెంటు దద్దరిల్లింది. ప్రతిపక్షాల ఆందోళనతో లోక్‌సభలో వాయిదాల పర్వం నడిచింది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీసాం..అని చెప్పుకోవడానికి తప్ప మరోటి కాదు. అందుకే తొలిరోజే.. ఎస్ఐఆర్‌పై చర్చించాలని పట్టుపడుతూ ప్రతిపక్ష సభ్యులు సభా వేదిక వద్దకు దూసుకెళ్లారు. ఇలా వారు అధికారంలో ఉన్నప్పుడు బిజెపి కూడా చేసిన తతంగమే. ఇది కూడా తమ పోరాటంగా వారు భావిస్తున్నారు. పార్లమెంటు ను స్తంభింప చేయడం అన్నది ఓ విజయంగా భావిస్తున్నారు. సర్‌పై ఎలాగూ ప్రభుత్వం వెంటనే చర్చకు అనుమతించదు. ఎందుకంటే వాయిదా తీర్మానం అన్నది కొంపలు మునిగే సమయంలో మాత్రమే అనుమతిస్తారు. అందుకే విపక్షాలు ఇచ్చిన తీరర్మానాన్ని స్పీకర్ ఓంబిర్లా తిరస్కరించడంతో వేదిక వద్దనే ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ఎస్ఐఆర్ ను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయొద్దంటూ నినదించారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. ప్రతిపక్ష సభ్యుల ఆందోళనలపై స్పీకర్ ఓం బిర్లా స్పందిస్తూ అన్ని అంశాలపై చర్చకు సిద్ధమే నని స్పష్టం చేశారు. ప్రజలు మిమ్మల్ని పార్లమెంట్‌కు పంపింది. నినాదాలు, ఆందోళనలు చేయడానికి కాదని స్పష్టం చేశారు.. ఇలా రెండోరోజూ ఇదే సీన్ రిపీట్ అయ్యింది. గతంలో ఆదానీ విసయంలో కూడా ఇలాగే చేశారు. పార్లమెంట్‌ను స్తంభింప చేయడం విజయమనుకుంటే ప్రజలకు జవాబు చెప్పాలి. పార్లమెంట్ అన్నది ప్రజల సొత్తు. కవలం 20,30 మంది ఎంపిలది కాదని గుర్తించాలి. ప్రతిపక్షాలు ఎస్ఐఆర్ అంశంపై అత్యవసర చర్చకు డిమాండ్ చేశాయి. ప్రతిపక్షాల డిమాండ్‌ను పరిశీలిస్తున్నామని, అత్యవసర చర్చ సాధ్యం కాదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చెప్పారు. అయినా ఆందోళన చేస్తున్నారంటే రాజకీయం తప్ప మరోటి కాదు. ఇలాంటి విపక్షాల వల్లనే పార్లమెంటులో ఏ సమస్యా చర్చకు రావడం లేదు. ప్రభుత్వం కూడా ఇదే కోరుకుంటోంది. చర్చలు జరిగితే వారి వ్యవహారం కూడా బయట పడుతుంది. అయితే చర్చల కోసం సక్రమమైన పద్దతిలో విపక్షాలు వ్యూహాత్మకంగా వ్యవహరించనంత కాలం రచ్చ సాగుతూనే ఉంటుంది.

# పార్లమెంట్‌లో సంచార్ సాథీపై రగడ

- ప్రజల ప్రైవసీని దెబ్బతీసేదని మండిపడ్డ విపక్షం
- దీనిని వెంటనే తొలగించాలని డిమాండ్
- అవసరం లేకుంటే తొలగించవచ్చన్న సింధియా





**న్యూఢిల్లీ, డిసెంబర్ 2:** పార్లమెంట్‌లో సంచార్ సాథీపై అంశంపై తీవ్రస్థాయిలో చర్చ జరిగింది. ప్రధానంగా కాంగ్రెస్, శివసేన, తదితర పార్టీలు దీనిని తీవ్రంగా విమర్శిస్తూ ఇది.. ప్రజల ప్రైవసీ ఉల్లంఘనే అంటూ సభా కార్యక్రమాలకు అడ్డుతగిలాయి. దీంతో సభలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. విపక్ష కాంగ్రెస్ దీని మీద వాయిదా తీర్మానం దాఖలు చేసి సంచార్ సాథీపై విస్తృత చర్చ కావాలని డిమాండ్ చేసింది. సంచార్ సాథీ యాప్.. ఫోన్ యూజర్ల కదలికల్ని, మెసేజెస్, కాల్స్ మానిటర్ చేస్తుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ దీనిని ఇదొక డిస్టోపియన్ టూల్ అని.. ఇది ప్రతి భారతీయుడిని మానిటర్ చేయడమే కాకుండా.. వారి ఆర్థిక హక్కులపై దాడిగా అభివర్ణించారు. దీని అమలు రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు. కాంగ్రెస్ ఎంపి రేణుక చౌదరి దీనిపై వాయిదా తీర్మానం దాఖలు చేశారు. మరో ఎంపిప్రియాంక చతుర్వేది మాట్లాడుతూ ఇది ఒక దారుణమైన పరిణామమని.. ఇది భవిష్యత్‌లో నియంతృత్వానికి దారితీస్తుందన్నారు. ప్రజల గోప్యతను హరిస్తుందన్నారు. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాగరిక ఘోష్ కూడా దీనిని తీవ్రంగా తప్పుబట్టారు. ఇది ప్రభుత్వంపై నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తుందని విమర్శించారు. విపక్షాల ఆందోళన నేపథ్యంలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు.. సంచార్ సాథీ యాప్‌పై వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. సంచార్ సాథీ మీద చర్చకు ప్రభుత్వం వ్యతిరేకం కాదని, కానీ ఎజెండా ప్రకారం సెషన్‌లో 14 బిల్లులపై ఫోకస్ పెడదామని సూచించారు. అటు, డిపార్ట్ మెంట్ ఆఫ్ టెలికామ్ కూడా దీనిపై స్పందించింది. సంచార్ సాథీ కేవలం ప్రజల సైబర్ సెక్యూరిటీ కోసం ఉద్దేశించింది మాత్రమేనని, ఇందులో ప్రైవసీ ఉల్లంఘన లేదంది. ఈ యాప్ యూజర్ డేటా రక్షిస్తుందని తెలియజేసింది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య సింధియా కీలక ప్రకటన చేశారు. స్మార్ట్‌ఫోన్ యూజర్లు తమ మొబైల్ నుంచి సంచార్ సాథీ యాప్‌ను డిలీట్ చేసుకోవచ్చని చెప్పారు. ఆ యాప్ తప్పనిసరి కాదని ఆయన క్లారిటీ ఇచ్చారు. ఇండియాలో స్మార్ట్‌ఫోన్లు తయారు చేసే కంపెనీలకు ఇటీవల కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ కీలక ఆదేశాలు ఇచ్చింది. కచ్చితంగా స్మార్ట్‌ఫోన్లలో ప్రభుత్వ సంబంధిత సంచార్ సాథీ యాప్‌ను ప్రీ-ఇన్‌స్టాల్ చేసి ఉంచాలని పేర్కొన్నది. ఆ ఆదేశాలను విపక్షాలు తప్పుపడుతున్నాయి. సంచార్ సాథీ యాప్ వల్ల గోపత్యకు భంగం కలిగే అవకాశాలు ఉన్నట్లు విమర్శలు చెబుతున్నారు. భారత్‌లో విక్రయించే అన్ని మొబైళ్లలో ప్రభుత్వం రూపొందించిన సైబర్ సెక్యూరిటీ యాప్ సంచార్ సాథీని డిఫాల్ట్‌గా అందించాలని కేంద్రం మొబైల్ తయారీ సంస్థలను ఆదేశించింది. దీనిపై సోమవారం రాత్రి పీఐబీ ప్రెస్‌నోట్‌ను విడుదల చేసింది. ఈ ఆదేశాల అమలుకు 90 రోజుల గడువు ఇచ్చిన కేంద్రం.. దానికి సంబంధించి 120 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ప్రెస్‌నోట్‌లో స్పష్టం చేసింది. దీనిపై విపక్షాలు గగ్గోలు పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం కేంద్రం వెనక్కి తగ్గింది. ఇది తప్పనిసరి కాదని వెల్లడించింది. ఆ యాప్‌ను డిలీట్ చేసుకోవచ్చని చెప్పింది. అయితే దేశాన్ని నియంతృత్వం వైపు తీసుకెళ్తున్నారని కాంగ్రెస్ ఎంపి ప్రియాంకాగాంధీ దుయ్యబట్టారు. ఫోన్లపై నిఘానో, సంచార్ సాథీ యాప్ విషయమో కాదు.. అన్ని అంశాల్లో వారి వైఖరి అలాగే ఉందని కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఇది పెగాసస్ ప్లస్‌ప్లస్. బిగ్ బ్రదర్ మన ఫోన్‌ను, మొత్తం మ ఓన ప్రైవేటు జీవితాన్ని స్వాధీనం చేసుకుంటాడని కాం ఓగ్రెస్ నేత కార్తి చిదంబరం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయితే విపక్షాలు పార్లమెంట్ సమావేశాలకు అంతరాయం సృష్టించొద్దని, అన్ని అంశాలపైనా చర్చించేందుకు సిద్ధమని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఆ విమర్శలను తోసిపుచ్చారు. కమ్యూ ఓనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా స్పందించారు. ఆ యాప్‌ను వాడాలనుకోకపోతే.. మొబైల్ ఫోన్ వినియోగదారులు దానిని తొలగించే ఆప్షన్ ఉందని వెల్లడించారు. మీరు దానిని కొనసాగించాలని అనుకుంటే.. మీ ఫోన్‌లో ఉంచుకోవచ్చు. డిలీట్ చేయాలనుకుంటే చేసేయొచ్చు. మీరు ఫోన్ కొనుగోలు చేసినప్పుడు ఎన్నో యాప్‌లు ముందుగానే ఇన్‌స్టాల్ అయి ఉంటాయి. అవి వద్దనుకుంటే తొలగించుకుంటాం కదా. ఇది యూజర్ల రక్షణకు సంబంధించిన అంశం. ఇందులో తప్పనిసరి ఏమీ లేదు. మీరు రిజిస్టర్ కాకపోతే.. అది అచేతనంగా ఉండిపోతుంది. డిలీట్ చేసుకోవచ్చు. అయితే మోసం నుంచి తమను తాము రక్షించుకోవడానికి ఒక యాప్ ఉందని ప్రతిఒక్కరికీ తెలియదు. కాబట్టి ఆ సమాచారాన్ని వెల్లడి చేయడం ప్రభుత్వ బాధ్యత‘ అని మంత్రి వెల్లడించారు. ఫోన్ తయారీదారులకు ఆదేశాలు జారీ చేయడం వెనకగల కారణం ఇదేనన్న ఉద్దేశంలో సమాధానం ఇచ్చారు.

## జైలులో ఇమ్రాన్ ఖాన్ క్షేమం

ప్రభుత్వ అనుమతితో జైలును సందర్శించిన సోదరి



**లాహోర్, డిసెంబర్ 2:** పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ మృతిచెందారంటూ వచ్చిన వదంతులకు ఎట్టకేలకు తెరపడింది. ఆయన జైల్లో సురక్షితంగానే ఉన్నారని సోదరి ఉజ్మా ఖానుమ్ తెలిపారు. అయితే, మానసికంగా వేధిస్తున్నట్లు ఆరోపించారు. ఇమ్రాన్‌ను కలిసేందుకు అనుమతించా లంటూ పెద్ద ఎత్తున ఆందోళనలు చెలరేగిన విషయం తెలిసిందే. దీంతో ఉజ్మాతో పాటు ఓ లాయర్ ఆయన్ని కలిసేందుకు జైలు అధికారులు మంగళవారం అనుమతించారు. కొన్నిరోజులుగా ఇమ్రాన్ మరణించారంటూ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వదంతులు వ్యాపించిన విషయం తెలిసిందే. వీటన్నింటినీ అక్కడి ప్రభుత్వం ఖండించింది. అయినప్పటికీ.. ఆయన్ని చూపించాలని, ఆరోగ్య పరిస్థితిపై వివరాలు వెల్లడించాలని మద్దతుదారులు డిమాండ్ చేశారు. ఇమ్రాన్‌ను కలిసేందుకు అనుమతించాలని కుటుంబ సభ్యులు కోరారు. అందుకు జైలు అధికారులు మంగళవారం వరకూ నిరాకరిస్తూ వచ్చారు. దీంతో ఇమ్రాన్ పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్ ఏ ఇన్సాఫ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే ఇమ్రాన్‌ను కలిసేందుకు అధికారులు అనుమతించారు.

## 50 రోజుల్లో 2వేల మంత్రాల పఠనం

కాశీ కుర్రాడు వేదమూర్తికి మోడీ ప్రశంసలు




**న్యూఢిల్లీ, డిసెంబర్ 2:** 19 ఏళ్ల పండితుడు వేదమూర్తి దేవావ్రత్ మహేశ్ రేఖేపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. దండక్రామ పారాయాణాన్ని పూర్తి చేసిన క్రమంలో ఆ కుర్రాడిని ప్రధాని మెచ్చుకున్నారు. శుక్ల యజుర్వేదంలోని మధ్యాంధినిలో ఉన్న సుమారు 2000 మంత్రాలను ఆ యువకుడు పారాయణం చేశారు. వరుసగా 50 రోజుల్లో ఆ మంత్రాలను అతను వల్లించాడు. ఇదో గొప్ప ఘనత అని ప్రధాని మోదీ తన ప్రశంసలో పేర్కొన్నారు. రాబోయే తరాలు ఈ అద్భుత ఘనతను గుర్తుంచుకుంటాయని అన్నారు. భారతీయ సంస్కృతి పట్ల ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఆ కుర్రాడు సాధించిన ఘనతను గర్విస్తారన్నారు. ఎటువంటి అవరోధాలు లేకుండా శుక్ల యుజుర్వేదంలోని 2 వేల మంత్రాలను ఆ యువకుడు పఠించినట్లు చెప్పారు. కాశీ నియోజకవర్గానికి చెందిన ఆ కుర్రాడు ఆ పవిత్ర పట్టణంలో అసాధారణ ఫీట్‌ను సాధించడం పట్ల సంతోషంగా ఉందని ప్రధాని అన్నారు. తన ఎక్స్ అకౌంట్‌లో మోదీ మెసేజ్ చేశారు. ఆ కుర్రాడికి సపోర్టు ఇచ్చిన కుటుంబసభ్యులకు, పండితులుకు, సంస్థలకు ప్రధాని థ్యాంక్స్ తెలిపారు. మరో వైపు హర్యానాలోని జాజర్‌లో ఉన్న సిద్ధ బాబా పాల్‌నాథ్ ఆశ్రమాన్ని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ సందర్శించారు. ప్రాణ ప్రతిష్ట, ఆత్మ భండార కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. సనాతన సంస్కృతి, మానవ పరిణామ క్రమంలో దాని ప్రభావాన్ని ఆయన తన ప్రసంగంలో తెలిపారు.

## సేవాతీర్ధ్‌గా ప్రధాని కార్యాలయం సౌత్ బ్లాక్

రాజ్‌భవన్‌ల పేర్లు లోక్‌భవన్‌లుగా మార్పు

**న్యూఢిల్లీ,డిసెంబర్ 2:** తెలంగాణలోని రాజ్ భవన్ పేరు మారింది. రాజ్ భవన్ ను లోక్ భవన్ గా పేరు మార్చారు. అన్ని రాష్ట్రాల్లో రాజ్ భవన్‌లను లోక్ భవన్ లుగా మార్చాలని కేంద్రం ఉత్తర్వులు జారీ చేయడంతో పేరును మార్చారు. ప్రధాన మంత్రి కార్యాలయం భవనం పేరును కేంద్రం ప్రభుత్వం మార్చింది. దశాబ్దాలుగా సౌత్ బ్లాక్ లో కొనసాగుతున్న ప్రధాన మంత్రి కార్యాలయాన్ని ఆధునీకరించి దాని పేరును సేవా తీర్థ్ గా మారుస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే గవర్నర్ల అధికారిక నివాసం రాజ్ భవన్ ను లోక్ భవన్ గా మార్చాలని కేంద్రం సూచించిన సంగతి తెలిసిందే.. ఈ మేరకు పశ్చిమబెంగాల్,తమిళనాడు, గుజరాత్, అస్సాం, కేరళ, త్రిపుర, ఒడిశా రాజ్ భవన్ లను లోక్ భవన్ లుగా మార్చారు. ఇపుడు తెలంగాణ రాజ్ భవన్ పేరు మారింది.

## ఓటర్ల జాబితా సవరణపై చర్చకు అంగీకారం

8న వందేమాతరం.. 9న ఎన్నికల సంస్కరణలపై చర్చ

స్పీకర్ సమక్షంలో అఖిలపక్ష భేటీలో విపక్షాల అంగీకారం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 2:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై చర్చకు కేంద్రం అంగీకరించింది. అయితే ప్రత్యేకంగా ’సర్’పై కాకుండా ఎన్నికల సంస్కరణలు అనే విస్తృత అంశాన్ని సభ ముందు ఉంచనుంది. ఈ మేరకు స్పీకర్ ఓం బిర్లా మంగళవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో కేంద్రం, విపక్షాల మధ్య అవగాహన కుదిరింది. ఆ ప్రకారం డిసెంబర్ 8న వందేమాతరం పై, 9న ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభలో చర్చ జరుగనున్నట్టు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. ’లోక్‌సభ స్పీకర్ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నందున దానిపై డిసెంబర్ 8 తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి చర్చ జరపాలని సమావేశం నిర్ణయించింది. అలాగే డిసెంబర్ 9 తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి ఎన్నికల సంస్కరణలపై చర్చ మొదలవుతుంది’ అని కిరణ్ రిజిజు సామాజిక మాధ్యమం ’ఎక్స్’లో తెలిపారు. కాగా, అఖిలపక్ష సమావేశానంతరం మీడియాతో కాంగ్రెస్ విప్ కె.సురేష్ మాట్లాడుతూ, ఎస్ఆర్ఐ అంశంపై చర్చించాలని విపక్షాలు కోరాయని, ఎస్ఐఆర్‌ను కూడా జతచేసి ఎన్నికల సంస్కరణలపై విస్తృత చర్చకు సమావేశం నిర్ణయించిందని తెలిపారు. సభలో 10 గంటల చొప్పున రెండు డిబేట్లకు సమయం కేటాయించారని, అవసరమైతే సమయం మరింత పొడిగించే అవకాశం ఉంటుందని చెప్పారు.

## రోహింగ్యాలకు రెడ్ కార్పెట్ ఆహ్వానం పలకాలా?

అదృశ్యంపై కేసులో సుప్రీం ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు




**న్యూఢిల్లీ, డిసెంబర్ 2:** రోహింగ్యా శరణార్థులను వెనకేసుకుని వచ్చేలా పిటిషన్ దాఖలు చేయడంపై సుప్రీం ఆగ్రహం వ్యక్తం చేసింది. రోహింగ్యాల అదృశ్యంపై దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్ విచారణ సందర్భంగా.. సుప్రీంకోర్టుకీలక వ్యాఖ్యలు చేసింది. దేశంలోకి అక్రమంగా ప్రవేశించే వారికి.. న్యాయస్థానం అసాధారణ రక్షణలు కల్పించాలా అని ప్రశ్నించింది. రోహింగ్యాలు అదృశ్యమవుతున్నారని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌పై భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా ’వారికి రెడ్‌కార్పెట్ వేసి.. ఆహ్వానించాలని మీరు కోరుకుంటున్నారా’ అని పిటిషనర్‌ను సూటిగా ప్రశ్నించింది. రోహింగ్యాలు సొరంగ మార్గాల ద్వారా భారత్‌లోకి వచ్చి.. ఆహారం, ఆశ్రయం వంటి హక్కులను డిమాండ్ చేస్తున్న విషయాన్ని ప్రస్తావించింది. ’ఉత్తర భారతదేశంలో మనకు చాలా సున్నితమైన సరిహద్దు ఉంది. చొరబాటుదారులు చట్టవిరుద్ధంగా ప్రవేశిస్తే.. వారిని ఇక్కడ ఉంచాల్సిన బాధ్యత మనకు ఉందా?’ అని వ్యాఖ్యానించింది.

# విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా

మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతూ.. ట్రాన్స్‌మిషన్ నష్టాలను గణనీయంగా తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గించుకునేందుకు ఎంవోయూలు కుదుర్చుకోవాలి. ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ ఎంవోయూలు చేసుకోవాలి. రాష్ట్రంలో పీఎం కుసుమ్ సహా రూఫ్‌టాప్ ప్రాజెక్టులు వేగంగా అమలు చేయాలి. ఒప్పందాలు చేసుకున్న ప్రాజెక్టులు 60 రోజుల్లో కార్యాచరణ ప్రారంభించేలా చూడాలన్నారు. ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు మరో ఏడాది ప్రోత్సాహకాలు కొనసాగించాలి. థర్మల్ పవర్ స్టేషన్లలోని బూడిదను వివిధ అవసరాలకు వినియోగించాలి. ప్రభుత్వ భవనాలపై సౌర విద్యుత్ ప్రాజెక్టులను చేపట్టేలా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజల్లోనూ విద్యుత్ పొదుపుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆర్టీసీకి త్వరలోనే వెయ్యి ఈవీ బస్సులు వస్తాయి. రాష్ట్రంలో 5వేల ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సీఎం దిశానిర్దేశంచేశారు. సమీక్షలో విద్యుత్ వ్యవస్థపై గత ప్రభుత్వ విధానాలు ప్రస్తావనకు వచ్చాయి. అసమర్థ నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని గత పాలకులు అస్తవ్యస్థం చేశారని సీఎం చంద్రబాబు విమర్శించారు. పీపీఏ రద్దుతో రూ.9వేల కోట్ల భారాన్ని వైకాపా ప్రభుత్వం ప్రజలపై మోపిందన్నారు. విద్యుత్ వినియోగించ కుండానే



ప్రజాధనాన్ని కంపెనీలకు చెల్లించిందని చెప్పారు. ప్రభుత్వ భవనాలపై విస్తృత స్థాయిలో సౌర విద్యుత్ ప్రాజెక్టులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలి. . ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజల్లోనూ విద్యుత్ పొదుపుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. గత అసమర్థ నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని అస్తవ్యస్థం చేశారు. పీపీఏ రద్దుతో రూ.9వేల కోట్ల భారాన్ని వైసీపీ ప్రభుత్వం ప్రజలపై మోపింది. విద్యుత్ వినియోగించ కుండానే ప్రజా ధనాన్ని కంపెనీలకు చెల్లించిందని విమర్శించారు.

# అమరావతికి రెండో విడత భూ సమీకరణ

## ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**అమరావతి :** ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధిలో భాగంగా రెండో విడత భూసమీకరణకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవలి కేబినెట్‌లో ఈభూముల సేకరణకు ఆమోదించారు. ఏడు గ్రామాల్లో 16,666.57 ఎకరాల పట్టా, ఎసైన్డ్ భూమి సమీకరణ బాధ్యతను సీఆర్డీఏ కమిషనర్‌కు అప్పగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. పల్నాడు జిల్లా అమరావతి మండలంలోని వైకుంఠపురంలో 1,965 ఎకరాలు, పెద్దమద్దూరులో 1,018 ఎకరాల పట్టా, యండ్రాయి గ్రామ పరిధిలో 1,879 ఎకరాల పట్టా, 46 ఎకరాల అసైన్డ్ భూమి.. కర్లపూడి లేమ్లలెలో 2,603 ఎకరాల పట్టా భూమి, 51 ఎకరాల అసైన్డ్ భూమిని సమీకరించనున్నారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలంలోని హరిశ్చంద్రపురంలో 1,448.09 ఎకరాల పట్టా, 2.29 ఎకరాల అసైన్డ్, పెదపరిమిలో 5,886.18 ఎకరాల పట్టా మరో గ్రామం కలిపి మొత్తం 7 గ్రామాల్లో 16,562.52 ఎకరాల పట్టా భూములు, 104.01 ఎకరాల అసైన్డ్‌భూముల్ని సమీకరించాలని సీఆర్డీఏ కమిషనర్‌ను ఆదేశించింది. ఈ భూసమీకరణలో 3,828.30 ఎకరాల ప్రభుత్వ భూమి కూడా ఉంది.

**రాయలసీమ యూనివర్సిటీకి రూ.7.92 కోట్లు విడుదల**

కర్నూలులోని రాయలసీమ యూనివర్సిటీలో అభివృద్ధి పనులకు ఏపీ ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. రూ.7.92 కోట్ల అదనపు నిధులు విడుదలకు ప్రభుత్వం పరిపాలనా పరమైన ఉత్తర్వులు జారీ చేసింది. రాయలసీమ యూనివర్సిటీలో భవన నిర్మాణాల చెల్లింపులకు నిధులు వెచ్చించాలని సూచించింది. తదుపరి చర్యలు తీసుకోవాలని యూనివర్సిటీ రిజిస్ట్రార్, ఉన్నత విద్యాశాఖను ప్రభుత్వం ఆదేశించింది.

# చట్టాలను అడ్డం పెట్టుకుని దుర్వినియోగం

మొదటి పేజీ తరువాయి



నంతకాలంన్యాయంనీ, అధికారాన్ని అడ్డం పెట్టుకొని కేసులు ఉపసంహరించుకున్న ఏకైక సీఎం చంద్రబాబు అని ఆరోపించారు. జగన్ హయాంలో నిర్మించిన మెడికల్ కాలేజీలను చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేటు చేతుల్లోకి ఇవ్వడానికి పిపిపి మోడల్‌ను ప్రయోగించడం అత్యంత దుర్మార్గమని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ తీవ్రంగా విమర్శించారు. ఈ మే-రకు ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ప్రభుత్వం పై వరుస ఆరోపణలు చేశారు. కోవిడ్ తర్వాత పేదలకు మెరుగైన వైద్యం అందించాలన్న ఆలోచనతో మాజీ సీఎం వైఎస్ జగన్ 17 మెడికల్ కాలేజీలను ప్రారంభించారని, అందులో ఐదు కాలేజీలు నిర్మాణం పూర్తయి రెండేళ్లుగా అడ్మిషన్లు కూడా కొనసాగుతున్నాయని ఆయన గుర్తుచేశారు. దేశంలో ఎక్కడా విద్య, వైద్యం పూర్తిగా ప్రైవేటీకరణలో లేవని, ప్రజలకు ఈ సేవలను అందించడం ప్రభుత్వాల బాధ్యతగా పేర్కొన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ పూర్తిచేసినట్లు తెలిపారు. గవర్నర్ అపాయింట్ మెంట్ లభించిన వెంటనే ఆ సంతకాలను సమర్పిస్తామని ప్రకటించారు. ఇటీవల తుఫానుతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, ధాన్యం కొనుగోలు వేగంగా జరగడం లేదని బొత్స దుయ్యబట్టారు. తడిచిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చినప్పుడల్లా పంటలకు గిట్టుబాటు ధరలు ఉండవని, రైతుల వద్ద కొనుగోలు శక్తి తగ్గిపోయి జీఎస్టీ వసూళ్లు కూడా పడిపోయాయని అన్నారు. ఆరు వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి మెడికల్ కాలేజీలు పూర్తి చేయడానికి ప్రభుత్వానికి మనసు రావడం లేదని, పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వడం, ఎరువులు సమకూర్చడంలో పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు. ఈ సీజన్‌లో కూడా ఎరువుల కొరత తప్పదనే పరిస్థితి కనిపిస్తోందని హెచ్చరించారు. గత 18 నెలల్లో రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దెబ్బతిన్నా యని, గత అయిదేళ్లలో జరిగిన నేరాల కంటే ఎక్కువ నేరాలు ఈ కాలంలోనే నమోదయ్యాయని బొత్స ఆరోపించారు. ప్రభుత్వం అన్ని రంగాల్లో అట్టడుగున ఉందని, అప్పుల్లో అగ్రస్థానంలో ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఎమ్మెల్సీల రాజీనామాల విషయంలో ఒత్తిళ్లు, ప్రలోభాలే కారణమని, మండలి ఛైర్మన్

తీసుకున్న నిర్ణయం సరైందని అన్నారు. 2019 ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ గెలుచుకున్న స్థానాలేంటని ప్రశ్నించిన ఆయన, 'పవన్ 15 ఏళ్లు కలిసి ఉండాలని కోరుకుంటే సరిపోదు, ప్రజలు కోరుకోవాలి' అన్నారు. ఈ ప్రభుత్వానికి 15 ఏళ్లు కాదు, 15 నెలలు కూడా అధికారంలో కొనసాగేందుకు హక్కు లేదని మండిపడ్డారు. వ్యవసాయం దండగ అని నమ్మే చంద్రబాబు నుంచి రైతులకు మేలు జరగదని బొత్స వ్యాఖ్యానించారు. సూట్‌బూట్ వేసుకున్న ధనవంతులకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారని ఆరోపించారు. వైఎస్సార్, వైఎస్ జగన్ రైతులకు పెద్దపీట వేశారని గుర్తుచేశారు.

# చంద్రబాబు అనైతిక రాజకీయాలు

**అమరావతి :** తప్పుడు రాజకీయాలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని వైసీపీ నేత,మాజీ మంత్రి పేర్ని నాని ఆరోపించారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వంపై మరోసారి పేర్ని నాని కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. చంద్రబాబు గతంలో ఒక పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలను మంత్రులుగా ప్రమాణం చేయించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన అన్నారు. మనుషులను ప్రలోభాలకు గురి చేయడంలో చంద్రబాబుకు సరితూగే వ్యక్తి లేరని విమర్శించారు. కొనుగోలుదారులను సిద్ధం చేసి, బయానాలు ఇప్పించి, నేతలను రాజీనామా చేయించేందుకు ఒత్తిడి తెస్తారని ఆరోపించారు. రాజీనామా చేసిన వారిని ఆమోదించమని సంబంధిత పార్టీలు అడగాలి, కానీ ఇక్కడ పరిస్థితి రివర్స్‌గా ఉందని అన్నారు. మా పార్టీ ఎమ్మెల్సీల రాజీనామాలు కూడా చంద్రబాబు రాజకీయ అనైతిక క్రీడలో భాగమేనని పేర్ని నాని ఆరోపించారు. చంద్రబాబు చట్టాలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. గతంలో ఆరోగ్య కారణాలతో బెయిల్‌పై వచ్చారని, కానీ వెంటనే 18 గంటల ర్యాలీ నిర్వహించి, అప్పటి నుంచి ఆస్పత్రికి కూడా వెళ్లలేదని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు ఉపయోగించకుండా, వైసీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టేందుకే ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. అమరావతి అంశంపై కూడా ఆయన చంద్రబాబుపై విమర్శలు గుప్పించారు. అమరావతి విషయంలో రైతులను నట్టేట ముంచే విధంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని అన్నారు. గతంలో జగన్ శాసన రాజధాని ఇదేనని స్పష్టంగా చెప్పారు, కాని చంద్రబాబు మాత్రం అమరావతి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపించారు.

# నకిలీ మద్యం కేసులో జోగి బ్రదర్స్‌కు 14 రోజుల రిమాండ్

**అన్నమయ్యజిల్లా :** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన ములకలచెరువు నకిలీ మద్యం కేసులో ఇప్పటివరకు 33 మందిపై ఎక్సైజ్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితులుగా చేర్చిన మాజీ మంత్రి జోగి రమేష్, జోగి రాములను పిటి వారెంట్‌పై ఎక్సైజ్ పోలీసులు తంబలపల్లి కోర్టులో హాజరుపరిచారు. ఇబ్రహీంపట్నం నకిలీ మద్యం కేసులో నిందితులుగా నెల్లూరు సెంట్రల్ జైల్లో ఉన్న వీరిద్దరినీ భారీ బందోబస్తు నడుమ తంబలపల్లి కోర్టుకు తీసుకువచ్చారు. నిందితులకు తంబలపల్లి కోర్టు జడ్జి ఉమర్ ఫరూక్ 14 రోజులు రిమాండ్ విధించారు. అనంతరం వారిని నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు. ఈ కేసులో ఇప్పటివరకు 29 మందిని అరెస్టు చేయగా మరో నలుగురు పరారీలో ఉన్నారు. కోర్టుకు హాజరు పరిచి బయటకు తీసుకొచ్చిన సందర్భంలో జోగి రమేష్‌ను తంబళ్లలపల్లి ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి, మదనపల్లి వైసిపి సమన్వయకర్త నిషార్ అహ్మద్ కలిశారు. ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు.

# శ్రీశైలం టోల్‌గేట్ వద్ద రివాల్వర్ స్వాధీనం

**నంద్యాల :** శ్రీశైలం టోల్‌గేట్ వద్ద రివాల్వర్ కలకలం రేపుతోంది. దేవస్థానం సెక్యూరిటీ సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టగా.. ఓ వ్యక్తి నుంచి 9 ఎంఎం పిస్టల్ ఒకటి బయటపడింది. దీంతో సదరు తుపాకీని స్వాధీనం చేసుకున్న పోలీసులు.. విచారణ చేపట్టారు. కాగా.. రివాల్వర్ తీసుకువచ్చిన వ్యక్తిని మధ్యప్రదేశ్ వాసిగా శ్రీశైలం ఆలయ అధికారులు గుర్తించారు. ఆ రాష్ట్రానికి చెందిన సైబర్ క్రైమ్ ఎస్ఐఅని ఆయన పోలీసులకు చెప్పుకున్నట్టు తెలుస్తోంది. అయితే.. ఈ ఘటనపై విచారణలో భాగంగా.. సదరు వ్యక్తి నుంచి రివాల్వర్ సహా ఐడెంటిటీ కార్డును స్వాధీనం చేసుకుని విచారణ చేపట్టినట్టు శ్రీశైలం సీఐ ప్రసాదరావు పేర్కొన్నారు.

# అమిత్ షాతో లోకేశ్ భేటీ



మొదటి పేజీ తరువాయి

సమర్పించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో మంత్రి లోకేష్, రాష్ట్ర హోంమంత్రి అనిత ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తుపాను ప్రభావం, పునరావాస చర్యలు, నష్టపరిహారం అవసరాలపై సమగ్ర వివరాలు లోకేష్ అందించారు. తుపాను వల్ల మొత్తం రూ.6,352 కోట్ల నష్టం జరిగినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నివేదికలో పేర్కొంది. మొంథా తుపాను మొత్తం 3,109 ప్రభావిత గ్రామాల్లో ప్రభావం చూపించింది.. తుపాను తీరం దాటి సమయం: అక్టోబర్ 28 రాత్రి, కాకినాడ సమీపంలో గాలి వేగం గంటకు 100 కి.మీ వేగంతో ఉంది. అయితే, పునరావాస చర్యల్లో 1.92 లక్షల మందిని 2,471 శిబిరాలకు తరలించాం. తుఫాను అనంతరం ప్రభావిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున వెంటనే రూ.3,000 చొప్పున తక్షణ ఆర్థిక సాయం పంపిణీ చేసింది. అదేవిధంగా, కూలిన చెట్ల తొలగింపు, విద్యుత్ పునరుద్ధరణ, తాగునీటి సరఫరా వంటి అత్యవసర చర్యలు చేపట్టినట్లు లోకేష్ వివరించారు. అత్యవసర అవసరాల నిమిత్తం రూ.60 కోట్లు ప్రభుత్వ ఖజానా నుంచి విడుదల చేసినట్లు తెలిపారు. ఇదిలావుంటే దిల్లీలో ఏపీ మంత్రి లోకేశ్ పర్యటన కొనసాగుతోంది. విమానాశ్రయాల రూపకల్పన, నిర్మాణం, నిర్వహణలో అంతర్జాతీయంగా పేరున్న జీఎంఆర్ సంస్థకు చెందిన సీనియర్ అధికారులతో మంత్రి లోకేశ్ మంగళవారం భేటీ అయ్యారు. ఏపీలోని విశాఖపట్నం వద్ద దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ అభివృద్ధిపై విస్తృతంగా చర్చించారు. ఎడ్యుసిటీని జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేయనున్నారు. విశాఖ ప్రాంతంలో ఏవియేషన్ ఎడ్యుసిటీ అభివృద్ధి ద్వారా విమానయాన, అంతరిక్ష, రక్షణ రంగాల.. విద్య, శిక్షణకు హబ్‌గా మారుతుంది. ఇందుకోసం ప్రత్యేక నైపుణ్యం కలిగిన అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలను తీసుకురానున్నారు. ఏవియేషన్ ఎడ్యుసిటీ ఏర్పాటు ఉత్తరాంధ్ర ప్రాంతానికి గేమ్ ఛేంజర్‌గా మారడంతో పాటు ఏపీ ఏవియేషన్ క్లస్టర్ అభివృద్ధిని వేగవంతం చేయనుంది. ఈ సమావేశంలో కేంద్ర పౌర విమాన యాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణలో సమస్యలకు చెక్

**అమరావతి :** ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం విక్రయ పద్ధతిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సివిల్ సప్లై భవన్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ధాన్యం సేకరణ, అందుతున్న ఫిర్యాదులపై అధికారులతో సివిల్ సప్లై భవన్‌లో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 1,77,934 మంది రైతుల నుంచి 11,93,743 మెట్రిక్ టన్నుల ధాన్యం తమ ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. ఇందుకు సంబంధించి ఆయా రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.2,830 కోట్లు జమ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన ఎటువంటి సమస్యలున్నా 1967 టోల్‌ఫ్రీ నెంబరును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెంబరు సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉంటుందన్నారు. రైతులు ధాన్యం రిజిస్ట్రేషన్ సమస్యలు, టోకెన్ రావడంలో ఆలస్యం, మిల్లుల్లో తూకం సమస్యలు, ఎఫ్‌టిఓ పెండింగ్, రవాణా లేదా గోనె సంచుల కొరత వంటి వాటితో పాటు ఏదైనా కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోళ్లు ఆగిపోవడం వంటి సమస్యలన్నింటినీ టోల్ ఫ్రీ నెంబరుకు తెలియజేయవచ్చన్నారు. ఫోన్ చేసే ముందు రైతులు వారి ఆధార్, రిజిస్ట్రేషన్, టోకెన్ నెంబర్లు, గ్రామం పేరు, రైతు సేవా కేంద్రం వివరాలు దగ్గర ఉంచుకోవాలని మంత్రి సూచించారు. కంట్రోల్ రూమ్‌లో ఫిర్యాదును నమోదు చేసి సంబంధిత అధికారులకు పంపుతామన్నారు. సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు అధికారులు చొరవ తీసుకుంటారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లై అధికారులు, మండలాల వారీ రైతులు, రైస్‌మిల్లర్లు రైతు సేవా కేంద్రాల నిర్వాహకులను ఫోన్ ద్వారా సంప్రదించి ధాన్యం కొనుగోలు సమస్యలను తెలుసుకుని వారికి సూచనలు అందిస్తారన్నారు. ఈ సమీక్షలో సివిల్ సప్లై డైరెక్టర్ ఆర్ గోవిందరావు, సివిల్ సప్లై అడ్మిన్ మేనేజరు జి శిరీష, కంట్రోల్ రూమ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఐఏఎస్ అధికారి కూతురు బలవన్మరణం

## ప్రేమించి పెళ్లి చేసుకుని కట్నవేధింపులకు బలి

**గుంటూరు :** పెళ్లైన కొద్ది నెలలకే ఓ ఐఏఎస్ అధికారి కుమార్తె ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గుంటూరు జిల్లా తాడేపల్లిలో నివాసం ఉంటున్న సీనియర్ ఐఏఎస్ చిన్నరాముడు కుమార్తె మాధురి సాహితీబాయి(27) ఆదివారం రాత్రి తన గదిలోని బాత్‌రూమ్‌లో ఉరివేసుకుంది. నంద్యాల జిల్లా బేతంచర్ల మండలం బుగ్గనపల్లి తండాకు చెందిన రాజేష్‌నాయుడిని 2025 మార్చిలో ఆమె ప్రేమించి కులాంతర వివాహం చేసుకుంది. వివాహమైన మూడో నెల నుంచి భర్త తనను వేధిస్తున్నాడంటూ తల్లిదండ్రులకు ఆమె తెలియజేయగా, కుమార్తెను అక్కడి పోలీసుల సహకారంతో రెండు నెలల కిందట తాడేపల్లిలోని నివాసానికి తీసుకొచ్చారు. అప్పటి నుంచి ఆమె పుట్టింటిలోనే ఉంటోంది. ఈ నేపథ్యంలో ఆదివారం బలవన్మరణానికి పాల్పడింది. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని మృతదేహాన్ని మంగళగిరి ఎయిమ్స్‌కు తరలించారు. తల్లి లక్ష్మీబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చిన్నరాముడు మీడియాతో మాట్లాడుతూ.. 'ఉద్యోగం ఉందని మోసం చేసి మా కుమార్తెను రాజేష్‌నాయుడు మహానందిలో రిజిస్టర్ మ్యారేజీ చేసుకున్నాడు. పెద్దల సమక్షంలో మళ్లీ పెళ్లి చేస్తామని చెప్పి అతడితో మా కుమార్తెను పంపాం. ఈ క్రమంలో ఆమెను అదనపు కట్నం తెమ్మంటూ రాజేష్ వేధింపులకు గురి చేశాడు. నీకు తానే దిక్కు, చంపేస్తానని బెదిరించేవాడు. కనీసం మాకు ఫోన్ చేయాలన్నా భర్త అనుమతి తీసుకోవాల్సి వస్తోందని, ఇక్కడ ఉండలేనని కుమార్తె చెప్పడంతో రెండు నెలల కిందట ఇంటికి తీసుకొచ్చాం. వచ్చిన నాటి నుంచి తన భర్తది నిజమైన ప్రేమ కాదని, అందుకే తీసుకెళ్లేందుకు రావడం లేదని కుమార్తె బాధపడుతూ ఉండేది. మాకు ఇలా దూరమవుతుందని అనుకోలేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

# పవన్ వ్యాఖ్యలను వక్రీకరించవద్దు

## జనసేన పార్టీ ప్రకటన విడుదల

**అమరావతి :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై వస్తోన్న విమర్శలపై జనసేన పార్టీ స్పందించింది. రైతులతో ముచ్చటిస్తూ చెప్పిన మాటలను వక్రీకరిస్తున్నారు. ఇరు రాష్ట్రాల మధ్య సుహృద్భావ వాతావరణం దృష్ట్యా పవన్ కల్యాణ్ మాటలను వక్రీకరించవద్దని జనసేన పార్టీ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ఇటీవల కోనసీమ జిల్లాలో దెబ్బతిన్న కొబ్బరి చెట్లను పరిశీలించేందుకు అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..గోదావరి జిల్లాలు అన్నపూర్ణగా భాసిల్లుతున్నాయి. రాష్ట్రం విడిపోవడానికి కారణం వీటి పచ్చదనమే. నిత్యం పచ్చగా ఉంటుందని తెలంగాణ నాయకులంతా అంటారు. ఇప్పుడు కొబ్బరికి దిష్టి తగిలినట్లుంది అని పవన్ వ్యాఖ్యానించారు.

## డిసెంబర్ 15 నుండి టీజీ బి పాస్ సేవల నిలిపివేత.

**హైదరాబాద్, డిసెంబర్ 2( సమయం న్యూస్).** తెలంగాణ బిల్డింగ్ పర్మిషన్ అప్రూవల్ అండ్ సెల్ఫ్ సర్టిఫికేషన్ సిస్టమ్ సేవలను రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 15 నుండి శాశ్వతంగా నిలిపివేయనుంది. ఇప్పటివరకు GHMC, HMDA మరియు పట్టణ ప్రణాళిక శాఖ పరిధిలోని భవనాలు, లేఅవుట్ అనుమతులకు TGbPASS ద్వారా స్వీకరించిన దరఖాస్తులు ఇకపై కొత్తగా ప్రారంభించిన BuildNow పోర్టల్ ద్వారా మాత్రమే ప్రాసెస్ కానున్నాయి.మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ శాఖ ఇప్పటికే TGbPASS నుండి BuildNowకు సంబంధిత డేటాను ఏకీకృతం చేసింది. డిసెంబర్ 15 తర్వాత కూడా TGbPASSలో ఏదైనా పత్రాల కొరత ఉన్నప్పుడు, దరఖాస్తుదారులు అవసరమైన డాక్యుమెంట్లను BuildNow పోర్టల్‌లో సమర్పించే అవకాశం అందుబాటులో ఉంటుందని MA&UD అధికారి తెలిపారూ

## పదవీవిరమణ అనంతరం సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**హన్మకొండ డిసెంబర్2( సమయం న్యూస్) :** పదవీ విరమణ అనంతరం పోలీస్ సిబ్బంది సేవా కార్యక్రమాలకు సమయం కేటాయించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ విభాగంలో సుధీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారుల మంగళవారం ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ సుధీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖ కు సేవాలందించిన పదవీవిరమణ చేస్తున్న అధికారులు నేటి తరం పోలీసులకు ఆదర్శంగా నిలుస్తారని. పదవీ విరమణ అనంతరం పోలీస్ సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని. పదవీ విరమణ తర్వాత ప్రభుత్వం నుండి అందే డబ్బు ను భవిష్యత్తు అవసరాలకు భద్రపర్చుకోవాలని సీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్, శ్రీనివాస్, ఏసీపీ, సురేంద్ర, ఆర్.ఐ సతీష్, స్పర్జన్ తో పాటు, ఇతర పోలీస్ సిబ్బంది, పదవీ విరమణ సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించండి.



**రాయపోల్, డిసెంబర్ 2:**స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల విషయంలో ఎలాంటి లోటు లేకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసు శాఖ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించింది.తొగుట సీఐ లతీఫ్ ఆధ్వర్యంలో పోలీసు బలగాలు రాయపోల్ మండల కేంద్రంలోని ప్రధాన వీధులతో పాటు వడ్డేపల్లి,రాం సాగర్ గ్రామాలలో ఫ్లాగ్‌మార్చ్ ను నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ లతీఫ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చట్ట-సమాధాన పరిస్థితులపై ప్రజల్లో నమ్మకం కల్పించేందుకు, గ్రామాల్లోనూ ప్రత్యేక పహారా చేపడతామని సీఐ తెలిపారు. ఎవరైనా ఆచరణలో ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలు ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు, బెదిరింపులకు లొంగవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో రాయపోలు ఎస్సై మానస క్యూ ఆర్టి టీమ్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాతారం మండలంలో పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన..

- రెవెన్యూ అదనపు జిల్లా కలెక్టర్ అశోక్ కుమార్.




**కాటారం డిసెంబర్2( సమయం న్యూస్).:** రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మంగళవారం కాటారం మండలంలోని కొత్తపల్లి, చింతకాని, రేగులగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అకస్మికంగా పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ఆయన కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా అనే అంశంపై ప్రత్యేకంగా ఆరాతీశారు. తూకం విధానం, తేమ కొలిచే పరికరాల పనితీరు, ధాన్యం నిల్వ సదుపాయాలు, గన్నీ సంచుల లభ్యత వంటి అంశాలను సమీక్షించారు.అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలన్నారు. రైతులకు చెల్లింపులు సకాలంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఈ తనిఖీలో జిల్లా పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, తహసీల్దార్ నాగరాజు, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్తులపై వరాల జల్లు కురిపిస్తున్న సర్పంచ్ అభ్యర్థులు

- ఇంటింటికి 5 లక్షల బీమా, పెళ్లికి పుస్తె మెట్టెలు,
- ఉచిత అంబులెన్స్ లాంటి అనేక హామీలు ఇస్తున్న సర్పంచ్ అభ్యర్థులు

తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, గ్రామ ప్రజలకు పోటాపోటీగా హామీలు ఇస్తున్న అభ్యర్థులురంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం కొత్తపేట గ్రామంలో తనను సర్పంచ్‌గా గెలిపిస్తే ప్రతి ఇంటికి రూ.5 లక్షల చొప్పున జీవిత బీమా చేస్తానని హామీ ఇచ్చిన పనుల వనమ్మ నరసింహ యాదవ్ అనే అభ్యర్థిఅయితే ఆ గ్రామంలో 700 ఇండ్లు ఉండగా, ప్రతీ ఇంటికి ఏడాదికి రూ.1200 ప్రీమియం కడితే, ఏడాదికి రూ.8.40 లక్షలు, ఐదేళ్లకు రూ.42.5 లక్షలు అవుతుందని తెలిపిన గ్రామస్తులుఈ హామీతో పాటు తన మ్యానిఫెస్టోలో మొత్తం 15 హామీలు ప్రకటించిన సదరు అభ్యర్థిఆడబిడ్డ పుడితే బంగారు తల్లి పథకం కింద రూ.5 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్, ఆడబిడ్డ పెళ్లికి పుస్తె మెట్టెలు, అబ్బాయి వివాహనికి రూ.5,116 ఇస్తానని, ఊర్లో నెలకోసారి మెడికల్ క్యాంపు నిర్వహణ, శస్త్రచికిత్స అవసరం ఉన్నవారికి రూ.15వేల ఆర్థికసాయం, ఇల్లు కట్టుకునేవారికి స్లాబ్ వేసుకునే సమయంలో రూ.21వేలు, ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు, బ్యాగులు, బూట్ల పంపిణీ, ఉన్నత చదువులకు ఆర్థిక సాయం, గ్రామంలో గ్రంథా లయం ఏర్పాటు, శివరాత్రి, శ్రీరామ నవమి, మొహరం సందర్భంగా ఊర్లో అన్నదానం, రంజాన్లో ఇఫ్తార్ విందు ఏర్పాటు, గ్రామ భద్రత కోసం అన్ని వీధుల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, దహన సంస్కారాలకు రూ.10వేలు, అంత్యక్రి యల కోసం వైకుంఠ రథం ఏర్పాటు చేస్తానని తన మ్యానిఫెస్టో ద్వారా ప్రకటించిన సదరు అభ్యర్థిగద్వాల జిల్లా గట్టు మండలం సల్కాపరం గ్రామంలో తనను




గెలిపిస్తే తాను అమ లు చేసే 22 హామీలతో మేనిఫెస్టోను వంద రూపాయల బాండ్ పేపర్ మీద రాసిచ్చి, ఈ హామీలను అమలు చేయకపోతే పదవి నుండి తప్పుకుంటానని బాండ్ పేపర్లో పేర్కొన్న ఆంజనేయులు అనే సర్పంచ్ అభ్యర్థి అభ్యర్థులు కురిపిస్తున్న వరాల జల్లు కారణంగా, ఇచ్చే హామీల కారణంగా, వేలం పాట ద్వారా అనేక గ్రామాల్లో సర్పం చ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్న గ్రామస్తు లుఆది లాబాద్ జిల్లాలో 22 మంది, నిజామాబాద్ జిల్లాలో 10 మంది, కామారెడ్డిలో 5 మంది, నిర్మల్ జిల్లాలో 8 మంది, ఖమ్మం జిల్లాలో 6 మంది, జనగామ జిల్లాలో 6, వరంగల్ జిల్లాలో 5 మంది, మహబూబాబాద్ జిల్లాలో 3 మంది, మహబూబ్‌నగర్ జిల్లాలో 2 మంది, ములుగు, భూపాల పల్లి జిల్లాలో ఒక అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామస్తులునల్గొండ జిల్లా కొండమల్లెపల్లి మండలం చిన్న ఆడిశర్లపల్లి గ్రామంలో, గుర్రంపోడు మండలం ముల కలపల్లి గ్రామంలో దేవాలయం నిర్మిస్తామని చెప్పిన అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ ప్రజలు

# గ్రామీణ శ్రేయస్సు, స్థితిస్థాపక కార్యక్రమం అమలుకి జిల్లా ఎంపిక

- గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పెంపు
- మహిళలు, యువత, రైతులకు లబ్ధి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగాం డిసెంబర్2( సమయం న్యూస్).:** వలసలను నిరోధి ,ంచడానికి... గ్రామీణ ప్రాంతాలలో ఉద్యోగ అవకా శాలను సృష్టించడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన గ్రామీణ శ్రేయస్సు స్థితిస్థాపకత కార్యక్రమానికి... జనగాం జిల్లా ఎంపిక అయ్యిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం తెలిపారుగ్రామీణ జీవనోపాధిని మెరుగుపరచి.. మహిళలను, యువత ను, రైతులని మరింత సంపన్నంగా.. స్థితిస్థాపకంగా మార్చేందుకు..కేంద్ర ప్రభుత్వం 2025 బడ్జెట్ లో ప్రకటించిన ఈ కార్యక్రమానికి జిల్లా ఎంపిక అయిన నేపథ్యంలో.... మంగళ వారం రూరల్ డెవలప్మెంట్ జాయింట్ సెక్రటరీ కి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న స్థితి గతులను వివరించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ద్వారాగ్రామీణ శ్రామిక శక్తికి కొత్త నైపుణ్యాలను అందించడం,అలాగే ఆయా ప్రాంతాల్లో పెట్టుబడులను ప్రోత్సహించడం,వ్యవసాయం, ఇతర గ్రామీణ సంస్థలను మెరుగుపరచడానికి కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను స్వీకరి ంచడం తదితర అంశాలకు సంబందించిన కార్యక్రమా లను చేపట్టడం జరుగుతుం దన్నారుఈ కార్యక్రమం ద్వా రా జిల్లా లో ముున్ముందు కేంద్ర ప్రభుత్వం మార్గ దర్శ కాలకు అనుగుణంగా వివిధ కార్యక్రమాలను చేపట్టను న్నట్లు తెలిపారుపనుల కోసం వేరే ప్రాంతాలకు వలసలు అవసరం లేకుండా గ్రామాల్లో తగినంత అవకాశాలను సృష్టించే గ్రామీణ మహిళలు రైతు లు,యువత, భూమిలేని కుటుంబాలు లబ్ధి పొందనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు

## జిల్లా కలెక్టర్ ను సన్మానించిన టీఎన్జీవో



**కరీంనగర్ డిసెంబర్2( సమయం న్యూస్).:** ప్రజాసేవ, పరిపాలన, వినూత్న కార్యక్రమాల రూపకల్పనలో చేసిన విశిష్ట కృషిని గుర్తిస్తూ కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రతిష్ఠాత్మక భారత్ గౌరవ్ అవార్డు ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, చిన్నజీయర్ స్వామి చేతుల మీదుగా అందుకున్న సందర్భంగా టీఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదలు, అనాథలు, బలహీన వర్గాల కోసం కృషి చేస్తున్నాం జిల్లా కలెక్టర్ కు ఈ అవార్డు రావడం సంతోషకరమైన విషయమని అన్నారు. కరీంనగర్ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అనాథ బాలికకు వివాహం నిర్వహించడం మానవత్వానికి నిలువెత్తు ఉదాహరణగా నిలిచిందన్నారు.“ శుక్రవారం సభ” పేరిట ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమం మహిళల అభ్యున్నతికి ఎంతో దోహదం చేస్తుందని తెలిపారు. మహిళ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందనే భావనతో ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా మహిళలందరికీ 50 వేల ఖరీదైన ఉచిత వైద్య పరీక్షలు చేయించడం గొప్ప విషయమని అన్నారు. పదో తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు నూతన ప్రోత్సాహం ఇస్తూ, మళ్లీ బడిబాట పట్టించే ప్రత్యేక మార్గదర్శక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. పనిచేసే ప్రాంతపు భాష, సంస్కృతులను స్వయంగా నేర్చుకుంటూ ప్రజల మనసుల్లో స్థానం సంపాదించిన అరుదైన అధికారిణి పమేళా సత్పతి గారేనని అన్నారు. బధిర విద్యార్థుల అవసరాలను అర్థం చేసుకోవడానికి స్వయంగా సైన్ లాంగ్వేజ్ నేర్చుకుని దివ్యాంగుల కోసం విశేష సేవలు అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షకార్యదర్శులు దారం శ్రీనివాస్ రెడ్డి, సంఘం లక్ష్మణరావు, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాగి శ్రీనివాస్, కార్యదర్శి సర్దార్ ఆర్మీందర్ సింగ్, తిరుమల శారద, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు%-%కార్యదర్శులు కోట రామ స్వామి, శంకర్, లవ్ కుమార్, కమలాకర్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ చేపట్టిన సుందరీకరణ పనులు దాదాపు పూర్తి

- ఈ నెల 4 వ తేదీన ప్రారంభానికి ఏర్పాట్లు





**హైదరాబాద్, డిసెంబర్ 02,(సమయం న్యూస్).:** జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం ప్రాంగణంలో చేపట్టిన సుందరీకరణ పనులు దాదాపుగా పూర్తి అయ్యాయి.ఫౌంటైన్, ల్యాండ్ స్కేపింగ్, గాంధీజీ, డా బి ఆర్ అంబేడ్కర్ విగ్రహాలు, పెయింటింగ్ పనులు పూర్తి అయ్యాయి.ప్రారంభానికి వీలుగా తుది మెరుగులు దిద్దుతున్నారు. సుందీరకరణ పనుల పురోగతిని ఇప్పటికే పలుమార్లు జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి,అధికారులు పరిశీలించారు.ఈ నెల 4 వ తేదీన ఫౌంటైన్, గాంధీజీ, డా బి ఆర్ అంబేడ్కర్ విగ్రహాలను ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# మున్సిపల్ కార్మికులకు ప్రత్యేక వైద్య కేంద్రం

- కార్మికులు, సిబ్బందికి రూ.30 లక్షల జీవిత బీమా
- ఆరోగ్య జాగ్రత్తలు తప్పక పాటించాలి
- పిపీఈ కిట్ల పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి పమేలా సత్పతి



**కరీం నగర్ డిసెంబర్2( సమయం న్యూస్). :** మున్సిపల్ కార్మికుల ఆరోగ్యం, సంక్షేమం దృష్ట్యా వారి కోసం ప్రత్యేక వైద్య కేంద్రం ఏర్పాటు చేసి సేవలు అందిస్తామని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. వారధి సొసైటీ సహకారంతో మున్సిపల్ కార్మికులకు పిపిఈ కిట్ల పంపిణీ కార్యక్రమం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయితో కలిసి కార్మికులకు రక్షణ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు విధిగా పిపిఈ కిట్లను ధరించాలని, ఆరోగ్య జాగ్రత్తలను తప్పక పాటించాలని సూచించారు. ఇప్పటికే మునిసిపల్, పంచాయతీ కార్మికులకు జిల్లా యంత్రాంగం తరఫున ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లిస్తున్నామని అన్నారు. ప్రస్తుతం కార్మికులతో సహా జవాన్లు ఇన్స్పెక్టర్లు, శానిటేషన్ వర్కర్లు ఎలక్ట్రిసిటీ కార్మికు లతో సహా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న సిబ్బందికి రూ. 30 లక్షల ప్రమాద బీమా చేయిం చామని వివ రించారు. కార్మికుల శ్రేయస్సు కోసం ప్రత్యేక వైద్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కేంద్రంలో వైద్యుడు సహా మందులు అందుబాటులో ఉంటాయని, కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా వినియోగించు కోవచ్చని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అనేక కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు. కార్మికులు వారి కేవైసీ వివరాలు సమర్పి ంచాలని సూచించారు. కార్మికుల కోసం ప్రతి నెలా ఈఎస్ఐ చెల్లిస్తున్నామని, అనారోగ్య రీత్యా సెలవులు అవసరమైన వారు ఈఎస్ఐ ద్వారా జీతాలు పొందవచ్చని తెలిపారు. ము న్సిపల్ కార్పొరేషన్ లో ప్రతి కార్మికునికి బీమా, వైద్య సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు. అనారోగ్యంతో ఉన్న కార్మి కులు మెడికల్ ఇన్ వాల్యుయేషన్ కోసం దరఖాస్తు చేసు కోవచ్చని సూచించారు. కార్మికుల ఏ సమస్య అయినా పరి ష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. డిప్యూటీ కమిషనర్లు ఖాదర్ మొహినుద్దీన్, వేణుమాధవ్, మెడికల్ ఆఫీసర్ సుమన్, వారధి సొసైటీ మెంబర్ సెక్రటరీ ఆంజనేయులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ డిసెంబర్2( సమయం న్యూస్).:** మంగళవారం కలెక్టర్ కార్యాలయం వి.సి కాన్ఫరెన్స్ హాల్ లో గ్రామ పంచాయతీ ఎన్నికలనిర్వహణ పై రాజకీయపార్టీల ప్రతినిధులతోసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మోడల్ కోడ్ పాటించాలని కోరారు జిల్లాలోని మొత్తం 3674 పోలింగ్ కేంద్రాలకుగాను, మూడు దశల్లో 999 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు గా గుర్తించామని తెలిపారుఈ పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు సజావుగా సాగేందుకు పూర్తిస్థాయి భద్రత కోసం, వెబ్‌కాస్టింగ్, సీసీటీవీ కెమెరాలు, సూక్ష్మ పర్యవేక్షకులు (మైక్రో అబ్జర్వర్లు) వీటితోపాటు కట్టుదిట్టమైన పోలీస్ భద్రతను కూడా ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. సమావేశంలో, రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలను, నివృత్తి చేస్తూ, వారి సూచనలు, సలహాలు పరిగణలోకి తీసుకుంటామని అన్నారు. నామినేషన్ తిరస్కరణపై అభ్యంతరాలు పరిశీలన సమయంలోనే నమోదు చేయాలిబీ ఆలస్యంగా ఇచ్చే అభ్యంతరాలు స్వీకరించబడవని తెలిపారు. ఇప్పటి వరకు మొదటి దశ నామినేషన్ల స్క్రూటినీ పూర్తి అయిందని తెలిపారు. రిటర్నింగ్ ఆఫీసర్ (ఆర్.ఓ) వద్ద తిరస్కరించబడిన వారు అప్పీల్‌కు వెళ్లవచ్చని, అయితే ఆర్.డి.ఓ వద్ద అప్పీల్ తిరస్కరించబడితే అది తుది నిర్ణయం అవుతుందని స్పష్టం చేశారు. అభ్యర్థులకు ఎన్నికల గుర్తులు వారి తుది జాబితా లోని పేర్ల అక్షర క్రమం ఆధారంగా కేటాయిస్తామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలో వివాదాలు లేకుండా ఉండేందుకు మంచి ప్రవర్తన కలిగిన ఏజెంట్లను నియమించాలని రాజకీయ పార్టీలకు సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా, విజయవంతంగా పూర్తయ్యేలా తమ అభ్యర్థులకు కూడా మార్గనిర్దేశం చేయాలని పార్టీ నేతలను కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జడ్.పి.సి.ఈ.ఓ ఇంచార్జిడి.పి.ఓ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం, ఏ.ఐ.ఎం.ఐ.ఎం, తదితర ముఖ్య రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. వివిధ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రేపటి నుండి మూడవ విడత నామినేషన్ ప్రక్రియ

- నర్సాపూర్, చిలిపిచేడ్, కౌడిపల్లి, కొల్చారం, శివంపేట్, వెల్దుర్తి, మాసాయిపేట్, మండలాల్లో నామినేషన్ స్వీకరణ కి ఏర్పాట్లు పూర్తి
- ఎన్నికల సంఘం ఆదేశాలను పాటించాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ డిసెంబర్2( సమయం న్యూస్) :** సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరిగే మూడవ విడత నామినేషన్ స్వీకరణ ప్రక్రియకి పూర్తి ఏర్పాట్లు చేసినట్లు లిజిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. రేపటినుండి జరగబోవు మూడో విడత నామినేషన్ ప్రక్రియ లో భాగంగా కొల్చారం ఎంపీడీవో కార్యాలయాన్ని కలెక్టర్ మంగళవారం సందర్శించారు. ఈ నెల 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు..07 మండలాలకు సంబంధించిన 183 గ్రామపంచాయతీలు, 1528 వార్డులకు జరిగే మూడవ విడత నామినేషన్ ప్రక్రియ కి సంబందించి అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధం గా ఉన్నారన్నారు5 గంటలకు నామినేషన్ కేంద్రం గేటు మూసివేయాలని,నామినేషన్ కేంద్రంలో ఉన్న అభ్యర్థుల నుండి మాత్రమే నామినేషన్లు స్వీకరించాలని,ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి ప్రక్రియ ను త్వరగా పూర్తి చేసేలా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఎన్నికల నిర్వహణ లో అలసత్వం వహించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ స్వీకరణ కేంద్రం ముందు గ్రామపంచాయతీలోని వార్డుల వారీగా ఫోటో ఓటర్ల జాబితా, రిజర్వేషన్ల వివరాలను ప్రదర్శించాలని, నామినేషన్ కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో గుంపులుగా ఎవరిని అనుమతించరని.. నామినేషన్ సమర్పించే అభ్యర్థులు, ప్రతిపాదించే వారికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారునామినేషన్ల స్వీకరణలో ఎన్నికల సంఘం జారీ చేసిన నియమాలకు లోబడి వ్యవహరించాలని, నామినేషన్ పత్రాల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన, అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని అధికారులకు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాసాచారి, ఎంపీడీవో , రిటర్నింగ్ అధికారులు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తో యువకుని మృతికి కారకుడైనా విద్యుత్ శాఖ లైన్ మెన్ కు ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష

-జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐ.పీ.ఎస్



**వికారాబాద్, డిసంబర్,02(సమయం న్యూస్) :** 2020 సంవత్సరంలో వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మైలార్ దేవరం (మదన్‌పల్లి) గ్రామంలో విద్యుత్ శాఖలో పనిచేసే లైన్‌మెన్ అబ్దుల్ జలీల్ ఎల్‌సి తీసుకోకుండా నిర్లక్ష్యం తో కుషా రెడ్డి అనే యువకుడిని కరెంట్ పోల్‌పైకి ఎక్కించి, షాక్ తో అతని మృతికి కారణమయ్యాడు. ఇట్టి కేసులో వాదోపవాదనలు విన్న వికారాబాద్ జిల్లా ప్రిన్సిపల్ మరియు సెషన్స్ జడ్జి డా. ఎస్. శ్రీనివాస్ రెడ్డి నిందితునికి ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ. 25,000/- జరిమానా విధించడం జరిగింది అని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐ.పీ.ఎస్ తెలియజేయడం జరిగింది. జరిమానా చెల్లించడంలో విఫలమైతే, నిందితుడు అదనంగా ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష అనుభవించవలసి ఉంటుంది. ఇట్టి కేసులో నిందితునికి శిక్ష పడే విధంగా పని చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్: పి. సుధాకర్ రెడ్డి, మొదటి ధర్యాప్తు అధికారి అప్పటి వికారాబాద్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రావు, రెండవ ఐఓ అప్పటి వికారాబాద్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ప్రస్తుత ఇన్‌స్పెక్టర్ బి. భీమ్ కుమార్, బ్రీఫింగ్ అధికారులు ఎస్. శ్రీనివాస్, ఎస్సై, సత్యనారాయణ, ఎస్సై, CDO ఎల్. నరేందర్, ఏ ఎస్సై, లైసనింగ్ అధికారులు ఎస్. శ్రీనివాస్, ఎస్సై చంద్ర శేఖర్, ఏ ఎస్సై,లను జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

# మున్సిపల్ శానిటేషన్ కార్మికులకు మహిళా సంఘాల మహిళలకు స్వేచ ఆటో డ్రైవర్స్ కు ఓరియెంటేరిన్ ప్రోగ్రామ్.




**వరంగల్ డిసెంబర్2( సమయం న్యూస్) :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, ఆస్కి సంయుక్త ఆధ్వర్యం లో హన్మకొండ పరిధి కి చెందిన వాలంటీర్లు,సానిటరీ జవాన్ లు, ఔత్సాహిక మహిళ సంఘ సభ్యురాలు, స్వచ్ఛ ఆటో డ్రైవర్ లకు తడి పొడి చెత్త సేకరణ పై బల్దియా ప్రధాన కార్యాలయం లో నిర్వహించిన ఓరియంటేషన్/అవగాహన కార్యక్రమానికి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి ముఖ్య అతిథి గా హాజరైన నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి.. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, ఎం హెచ్ ఓ డా.రాజేష్, టి ఎం సి వెంకట్ రెడ్డి, సానిటరీ సూపర్ వైజర్ లు నరేందర్, గోల్కొండ శ్రీను, సానిటరీ ఇన్స్పెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆల్ ఇండియా స్టేట్ యూనివర్సిటీస్ కో కన్వీనర్‌గా కమల్ సురేష్




**ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 2 (సమయం న్యూస్) :** ఉత్తరాఖండ్ డెహ్రాడూన్‌లో నవంబర్ 28 నుండి 30 వరకు జరిగిన 71వ జాతీయ మహాసభల్లో హైదరాబాద్‌కు చెందిన జర్నలిజం రీసెర్చ్ స్కాలర్ కమల్ సురేష్‌ను ఏబీవీపీ ఆల్ ఇండియా స్టేట్ యూనివర్సిటీస్ కో కన్వీనర్‌గా జాతీయ అధ్యక్షుడు ప్రొఫెసర్ రఘురాజ్ కిషోర్ తివారీ నియమించారు. ఈ సందర్భంగా కమల్ సురేష్ మాట్లాడుతూతనకు ఈ కీలక బాధ్యతలు అప్పగించిన ఏబీవీపీ తెలంగాణ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల కోసం దేశవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల పర్యటనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విశ్వవిద్యాలయాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, టీచింగ్-నాన్ టీచింగ్ ఖాళీల భర్తీ, రీసెర్చ్ అవకాశాల విస్తరణ కోసం కృషి చేస్తానని అన్నారు. విద్యార్థుల్లో జాతీయ చైతన్యం పెంపొందించడం, విశ్వవిద్యాలయ సమస్యలపై నిరంతర ఉద్యమం ఏబీవీపీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గతంలో కమల్ సురేష్ ఓస్మానియా విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల అధ్యక్షుడు, సైఫాబాద్ జోనల్ ఇన్‌చార్జ్, చార్మినార్ జిల్లా కన్వీనర్, భాగ్యనగర్ విభాగ్ కన్వీనర్‌గా, అలాగే రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఎన్నో బాధ్యతలు నిర్వర్తించిన విషయం తెలిసిందే.

# మీడియా సెంటర్, ఎంసిఎంసి కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



**నిజామాబాద్, డిసెంబర్ 02 ( సమయం న్యూస్).** గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) సెల్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం సందర్శించారు. ఎన్నికల సందర్భంగా ఎంసిఎంసి ద్వారా చేపడుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంసిఎంసి కేంద్రంలోని రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం కంట్రోల్ రూమ్ ను సందర్శించి ఎన్నికలతో ముడిపడిన అంశాలకు సంబంధించి ఫోన్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు, సూచనలను పరిశీలించారు. కలెక్టర్ వెంట ఎంసిఎంసి కమిటీ మెంబర్ సెక్రెటరీ ఎన్.పద్మశ్రీ తదితరులు ఉన్నారు.

## విస్తృత తనిఖీలు నిర్వహించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు



**నిజామాబాద్, డిసెంబర్ 02 ( సమయం న్యూస్) :** గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు జీవీ.శ్యాంప్రసాద్ లాల్ మంగళవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల పని తీరును, నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. ఇందల్వాయి మండలంలో ఎఫ్.ఎస్.టీ బృందాలు చేపడుతున్న తనిఖీలను గమనించి, పలు సూచనలు చేశారు. ఎన్నికలలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే అవకాశం ఉన్నందున గట్టి నిఘా కొనసాగిస్తూ, పకడ్బందీగా సోదాలు జరపాలని అన్నారు. అనంతరం టోల్ ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టును తనిఖీ చేశారు. ఇప్పటివరకు సోదాలలో పట్టుబడిన లిక్కర్ నిల్వల గురించి వివరాలను అడిగి తెలుసుకుని, రిజిష్టర్లు పరిశీలించారు. అక్కడి నుండి ఇందల్వాయి ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకుని ఎన్నికల సామాగ్రిని పరిశీలించారు. సజావుగా పోలింగ్ నిర్వహణ కోసం అవసరమైన మెటీరియల్ అందుబాటులో ఉందా అని పక్కాగా పరిశీలన చేసుకోవాలని సూచించారు. సిరికొండ మండలం పెద్ద వాల్గోట్, ఇందల్వాయి మండలం తిర్మన్ పల్లి, డిచ్పల్లి మండలం నడిపల్లి, ధర్పల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలను సందర్శించి నిబంధనలకు అనుగుణంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను నిర్వహిస్తున్నారా అని పరిశీలన జరిపారు.

## ఈ నెల 3, 4 తేదీలలో నవీపేట్ ప్రధాన రైల్వే గేట్ మూసివేత

**నిజామాబాద్, డిసెంబర్ 2 ( సమయం న్యూస్).** మరమ్మతులు కొనసాగుతున్న దృష్ట్యా నవీపేట వద్ద గల 188 నెంబర్ లెవెల్ క్రాసింగ్ రైల్వే గేటును 2025 డిసెంబర్ 3, 4వ తేదీలలో మూసి ఉంచడం జరుగుతుందని దక్షిణ మధ్య రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజినీర్ బి.శ్రీనివాస్ తెలిపారు. మరమ్మత్తులు, డబ్లింగ్ పనులు చేపట్టాల్సిన కారణంగా ఈ నెల 3 ఉదయం 6.00 గంటల నుండి ఆ మరుసటి రోజు అయిన 4వ తేదీ సాయంత్రం 6.00 గంటల వరకు రైల్వే గేటు మూసి ఉంచబడుతుందని అన్నారు. 4వ తేదీన సాయంత్రం 6.00 గంటల అనంతరం రైల్వే గేటును తెరుస్తామని, రాకపోకలు యధావిధిగా పునరుద్ధరించబడతాయని తెలిపారు. ప్రయాణికులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి, మరో రెండు రోజుల పాటు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా రాకపోకలు జరపాలని సూచించారు. నిజామాబాద్-బాసర మార్గంలో ప్రయాణించాల్సిన ద్విచక్ర వాహనదారులు కమలాపూర్ మహంతం, మొకనపల్లి, గుండారం మీదుగా, ఇతర వాహనదారులు కల్యాపూర్, సాటాపూర్, తడ్బిలోలి, ఫకీరాబాద్ మీదుగా రాకపోకలు సాగించాలని సీనియర్ సెక్షన్ ఇంజినీర్ బీ.శ్రీనివాస్ కోరారు.

## ఐకెపి ద్వారా చేపడుతున్న వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన-ఏడీఏ కె. శంకర్ రాథోడ్



- రైతులకు ధాన్యాన్ని తెచ్చుకునేందుకు తగినన్ని
- గన్ని సంచులను ఏర్పాటు చేయాలి-శంకర్ రాథోడ్

**బొంరస్ పేట మండలం, డిసంబర్,02(సమయం న్యూస్) :** ఎరుపు మల్ల గ్రామంలో బొంరస్ పేట మండలం ఐకెపి ద్వారా చేపడుతున్నటువంటి వరి కొనుగోలు కేంద్రాన్ని కొడంగల్ సహాయ వ్యవసాయ సంచాలకులు కె. శంకర్ రాథోడ్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు కొనుగోలు కేంద్రానికి వరి ధాన్యాన్ని తేమశాతం 12 నుండి 15 శాతం వరకు ఉండేటట్లు చూసుకొని తమ తమ కళ్ళల్లో మంచిగా ఆరబెట్టుకొని దుమ్ము మరియు ధూళి లేకుండా చూసుకొని వరి కొనుగోలు కేంద్రానికి తీసుకు వచ్చినట్లయితే కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులకు కోరారు మరియు అక్కడున్న సిబ్బందికి సకాలంలో తూకాలు వేయించి రైతులకు ఇబ్బంది లేకుండా సంబంధిత మిల్లులకు వరి ధాన్యాన్ని తరలించవలసిందిగా ఆదేశించడం జరిగింది మరియు రైతులకు ధాన్యాన్ని తెచ్చుకునేందుకు తగినన్ని గన్ని సంచులను ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగింది. ఏఈఓ శైలజ కొనుగోలు కేంద్రం సంబంధించిన సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## వరి కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్





**పరిగి మండలం, డిసంబర్,02(సమయం న్యూస్):** జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ పరిగి మండలంలో సుల్తాన్పూర్ , రంగంపల్లి,గడి సింగపూర్ గ్రామాల్లో.వరి కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. తనిఖీల్లో భాగంగా సెంటర్ కి వచ్చిన దాన్యమును వెంటనే రైతుల నుంచి కొనుగోలు చేసి టాకింగ్ చేసిన విధంగా రైస్ మిల్లులకు వరి ధాన్యం వెంటనే పంపవలసిందిగా సెంట్ ఇన్చార్జిలకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వరి ధాన్యమును రైతుల నుంచి కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుంది , రైతుల పండించిన ప్రతి చివరి గింజను కొనుగోలు చేస్తామని రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా కావలసిన గోనె సంచులను మరియు లారీలను అందుబాటులో ఉంచటం జరిగిందని తెలియజేస్తూ, రైతులు కూడా కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యమును వరి కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలన్నారు.రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదని జిల్లా యంత్రాంగం అంతయు అందుబాటులో ఉన్నట్లు వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ తెలిపారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

- మహిళల భద్రత కు అండగా "షీ" టీమ్
- పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ నర్సింహులు



**కుల్కచర్ల మండలం, డిసంబర్,02(సమయం న్యూస్)** మహిళల భద్రత కోసమే "షీ" టీమ్ నిరంతరం పనిచేస్తుందని వికారాబాద్ జిల్లా పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ నర్సిములు తెలిపారు. మంగళవారం కుల్కచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని చౌడాపూర్ గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జిల్లా ఎస్పీ స్నేహ మేహ్రా, పరిగి డిఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఎంఇఓ సి. రాంచందర్, ప్రధానోపాధ్యాయులు బి. రామకృష్ణ సమక్షంలో పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ నర్సింహులు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ మాట్లాడుతూ మహిళలు బాలికలకు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ శాఖ ద్వారా ఏర్పరిచిన టోల్ ఫ్రీ నెంబర్లు 100, 181 ను సంప్రదించాలని అన్నారు. అదేవిదంగా మొబైల్ వాడకం దారులు అనుకొని పరిస్థితులలో సైబర్ క్రైమ్ లో మోసపోయినట్లు గుర్తించిన వెంబడి టోల్ ఫ్రీ నెంబర్ 1930కు తగిన సమాచారాన్ని ఇవ్వాలన్నారు. అంతే కాకుండా మహిళలు బాలికలు టి-సేఫ్ యాప్ ను ప్లే స్టోర్ ద్వారా యాక్టివేట్ చేసుకోవాలన్నారు.ముఖ్యంగా యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్ యాక్ట్, రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ సేఫ్టీ, తదితర అంశాలను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబు చందు, ఉపాధ్యాయులతో పాటు "షీ" టీమ్ సభ్యులు బి. సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ నవాబ్ పెట్, మండలాల్లో నామినేషన్ స్వీకరణ కేంద్రాలను తనిఖీ

- చేసిన ఎన్నికల సాదారణ పరిశీలకులు షేక్ యాస్మిన్ బాష.



**వికారాబాద్ జిల్లా, డిసెంబర్,02(సమయం న్యూస్) :** మంగళవారము వికారాబాద్ మండలం సిద్దలుర్ ,నవాబ్ పేట్ మండలం నవాబ్ పెట్, ఏక్మామిడి గ్రామ పంచాయతీ కార్యాలయాలలో నిర్వహిస్తున్న ఎన్నికల నామినేషన్ ల ప్రక్రియ ను పరిశీలించారు. ఎన్నికలను పురస్కరించుకుని గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న నామినేషన్ల స్వికరణ కేంద్రాలను పరిశీలించారు. సర్పంచ్, వార్డు స్థానాల ఎన్నిక కోసం జారీ చేసిన నోటిఫికేషన్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచి ంచారు. నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ను పరిశీలించారు. అవసరమైన వారికి హెల్ప్ డెస్క్ ద్వార సహాయ సహకారాలు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని, విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా అమలయ్యేలా చూడాలని, నిర్ణీత గడువు లోపల నామినేషన్ లు స్వీకరించేందుకు టోకెన్లు జారీ చేయాలని అధికారులకు సూచించారు.ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఖర్చుల వివరాలపై పూర్తి అవగాహన కలిపి ంచాలన్నారు. వ్యయ పరిమితిని పక్కాగా లెక్కించేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కొత్త బ్యాంకు అకౌంట్ ద్వారానే ఎన్నికల లావాదేవీలు నిర్వహించాల్సి ఉంటుందని సూచించారు. అనంతరము కల్లెక్ట్రేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను పరిశీలించారు, ఇప్పటి వరకు ఎన్ని కాల్స్ వచ్చాయి, వివరాలు అడుగుతూ రిజిష్టర్ లో తప్పని సరిగా నమోదు చేయాలనీ సూచించారు.సాదారణ పరిశీలకులతో పాటు జిల్లా పంచాయతి అధికారి జయ-సుధ, డి ఎస్ పి శ్రీనివాస్ రెడ్డి,ఆర్ డి ఓ వాసు చంద్ర, డిప్యూటీ కలెక్టర్ పూజ ,ఎం పి డి ఓలు నవీన్ కుమార్, అనురాధ సంబంధిత అధికారులు , తదితరులు ఉన్నారు.

# వక్ఫ్ ఉమ్మీద్ పోర్టల్ , ఎస్ ఐ ఆర్ ప్రకియ లో ముస్లింలు అందరూ భాగస్వాములు కండి

- వక్తల పిలుపు






**ఖమ్మం , డిసెంబర్ 2 : ( సమయం న్యూస్ )** :వక్ఫ్ ఉమ్మిద్ పోర్టల్ తో పాటు ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో ముస్లింలు అందరూ భాగస్వాములు కావాలని పలువురు వక్కలు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక టి ఎన్ జి మీటింగ్ హాలులో జమియత్ ఉలేమా ఏ హింద్ ( జే యు హెచ్ )సంస్థ ఆధ్వర్యంలో వక్ఫ్ ఉమ్మిద్ పోర్టల్ , ఎస్ ఐ ఆర్ పై అవగాహన సదస్సును సంస్థ ఖమ్మం జిల్లా అధ్యక్షులు , రాష్ట్ర ఉపాధ్యక్షులుమౌలానా మహమ్మద్ సయీద్ అహమద్ ఖాస్మిపర్యవేక్షణ లోరాష్ట్ర అధ్యక్షులు మౌలానా సయ్యద్ షా ఎసానొద్దీన్ ఖా స్మిఅధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ప్రసంగించారు. తొలుత జేయు హెచ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మౌలానా సయ్యద్ షా ఎసానోద్దీన్ మాట్లాడుతూమన వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు తప్పనిసరిగాముస్లింలందరూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన వక్ఫ్ ఉమ్మిద్ పోర్టల్ లో వివరాలనునమోదు చేయాలని సూచించారు. ఈ దేశంలో పుట్టి భారతీ-యులుగా జీవిస్తూ , ఇక్కడే మనంజీవితాన్ని ముగిస్తున్నామని కాబట్టి మరో ప్రక్రియ ఎస్ ఐ ఆర్ లోకూడా బాధ్యతగా భాగస్వాములు కావాలన్నారు. చట్టాలను గౌరవించే పౌరులుగా మనం మన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ , ఈనాడు సోషల్ మీడియాలలో వస్తున్న వాటికిప్రభావితం కాకుండా జాగ్రత్తగా ఉండాలని హితవు పలికారు. జే యు హెచ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిహాఫిజ్ పీర్ ఖలీక్ అహ్మద్ సాబిర్ మాట్లాడుతూ వక్ఫ్ ఉమ్మిద్ పోర్టల్ లో ఉమ్మిద్ ఉన్నప్పటికీ ఈ ఉమ్మిద్ పై ఉమ్మిది లేకున్నప్పటికీ వక్ఫ్ ఉమ్మిద్ పోర్టల్ కార్యక్రమంలో మనం పాల్గొన్నాలన్నారు. మన నిర్లక్ష్యం , మన నిలిప్తతకారణంగానే ఇంత ఆలస్యంగా ఒక కార్యక్రమం ఏర్పాటు చేసి , అవగాహనపర్చాల్సి వచ్చిందన్నారు. సమయం తక్కువ గా ఉందని , సుప్రీంకోర్టు దీనిని పొడుగిస్తుందో లేదో తెలియదని , త్వరితగతంగా వక్ఫ్ ఉమ్మిద్ పోర్టల్ లోమసీదులు , దర్గాల ఇతర ఆస్తులకు సంబంధించిన పత్రాలను తీసుకొని , నమోదు చేయాలన్నారు. ఎవరికైనా పత్రాలు లేకున్నా , ఉన్న ఈ పోర్టల్ పై అవగాహనకుంటేసమీప జేయు హెచ్ నాయకులను సంప్రదించాలన్నారు. ఖమ్మం జిల్లాకు సంబంధించి జేయు హెచ్ సభ్యుల సంఖ్యాపరంగా మంచి ప్రగతిలో ఉందని , ఈ నేపద్యంలో ఇక్కడ సదస్సు నిర్వహించటం సంతోషంగా ఉందన్నారు.ఇకనుండి గ్రామ గ్రామాలలో జే యు హెచ్ సమస్త సేవలను , సభ్యులను విస్తరింప చేయాలని పిలుపునిచ్చారు. ఇదే సమయంలో దేశ భవిష్యత్తుకు యువత మార్గదర్శకులని ఆ యువత చెడు మార్గాన వెళ్లకుండా మనం జేయుహెచ్ ఆధ్వర్యంలో వారిని సన్మార్గం చూపించాలన్నారు. జే యు హెచ్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ రశిద్ మాట్లాడుతూ ఎలాంటి నల్ల చట్టాలు వచ్చిన ఈ దేశ పౌరులుగా చట్టాలను గౌరవిస్తూ ప్రతి ప్రక్రియలో శాంతియుతంగా ప్రజాస్వామ్యబద్ధంగా పాల్గొంటామన్నారు. అందరి తోపాటు మేము మాతోపా టు అందరూ అనే రీతిలో ఈ దేశ జీవన ప్రవంతిలో కలసి మెలసి సాగుతామన్నారు. అనంతరం వందన సమర్పణ చేస్తూ కృతజ్ఞతలు ప్రకటించారు. సదస్సు ముందు నగరం లో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జే యు హెచ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మౌలానా ముస్సదిక్ ఖా స్మి , మౌలానా అబ్దుల్ సత్తార్ , నాయకులు మౌలానా హుస్సేన్ , మౌలానా అబ్దుల్ కరీం రషాది, మల్లన్న అబ్దుల్ గని , హాఫిజ్ జమీల్ అహ్మద్ , హాఫిజ్ జ కి ఉ ల్లా, సయ్యద్ ఫురుకాన్ , మౌలానా హి దా య తులా, మునీర్ , హాఫిజ్ జవాద్ తదితరులు పాల్గొన్నారు.

# "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" కార్యక్రమం ద్వారా సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం

● జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,IPS.

**వికారాబాద్, డిసెంబర్,02(సమయం న్యూస్) :** జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో సైబర్ నేరాలపై అవగాహన పెంచేందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో, "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో 42 రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమం డిసెంబర్ 2 నుండి జనవరి 12 వరకు ప్రతి వారం ఒక్క ప్రత్యేక థీమ్‌తో అవగాహన కార్యక్రమాల రూపంలో చేపట్టబడుతుంది. ఈ కార్యక్రమం భాగంగా, ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో కళాశాల విద్యార్థినులు, విద్యార్థులకు ఆన్‌లైన్ జూమ్ మీటింగ్ ద్వారా సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివదర్ రెడ్డి ఆధ్వర్యంలో రూపొందించిన "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పోస్టర్‌ను ఈ సందర్భంగా విడుదల చేశారు. అనంతరం విద్యార్థులతో సైబర్ నేరాలకు మోసపోకూడదనే ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా ఎస్పీ విద్యార్థులతో మాట్లాడుతూ సైబర్ నేరాలను నివారించాలంటే మార్గం ప్రజల్లో అవగాహన కల్పించడమే, చదువుకున్న యువత సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుంటే తమ కుటుంబ సభ్యులకు, పరిసరాల్లోని ప్రజలకు కూడా తెలియజేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అలాగే సైబర్ నేరగాళ్లు Loan Apps, Online Links, Investment Frauds, Fraud Calls, OTP scams, Digital Arrest, WhatsApp/Twitter Links, Online Scratch Cards, APK Files వంటి పద్ధతులతో మోసాలను చేస్తున్నారు కాబట్టి ఏ అనుమానాస్పద లింకులు, ఫైళ్ళు క్లిక్ చేయవద్దని సూచించారు. ఎవరైనా సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని, NCRP పోర్టల్ (www.cyber-crime.gov.in) లో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ తక్షణ చర్య తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, డిసిఆర్‌బి డీఎస్పీ జానయ్య కళాశాల విద్యార్థినులు, విద్యార్థులు పాల్గొన్నారు.






# భూపాలపల్లి - డిసెంబర్ 2025 టూర్స్ అండ్ ప్యాకేజెస్ ప్రకటన

**భూపాల పల్లి డిసెంబర్2( సమయం న్యూస్).:** భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ గారు మీడియాతో మాట్లాడుతూ తెలిపారు:"ప్రజల సౌకర్యార్థం భూపాలపల్లి డిపో నుండి డిసెంబర్-2025 నెలకు సంబంధించి ప్రత్యేక టూర్ ప్యాకేజీలను ప్రకటిస్తున్నాము. ప్రయాణికులు తక్కువ ఖర్చుతో, అత్యంత సురక్షితంగా, సౌకర్యవంతంగా తమ యాత్రలను పూర్తిచేసుకోడానికి ఈ ప్యాకేజీలు ఎంతో ఉపయోగపడతాయి. ప్రతి టూర్‌కు అనుగుణంగా డిపో ప్రత్యేక బస్సులను కూడా ఏర్పాటు చేసింది" అని పేర్కొన్నారు. డిసెంబర్-2025 టూర్ ప్యాకేజీ షెడ్యూల్

1) భద్రాచలం %- 1 Day Tour (SL Bus, 490 Kms)
తేదీలు:
06-12-2025

2) అన్నవరం %- 3 Days Tour (SL Bus, 1100 Kms)
తేదీలు:
09-12-2025
10-12-2025
11-12-2025



12-12-2025

3) విశాఖపట్నం (Vizag) - 3 Days Tour (EXP Bus, 1350 Kms)
తేదీలు:
16-12-2025
17-12-2025
18-12-2025
19-12-2025

4) అరుణాచలం - 4 Days Tour (SL Bus, 1950 Kms)
తేదీలు:
24-12-2025
25-12-2025
26-12-2025
27-12-2025
28-12-2025

డిపో మేనేజర్ గారు మాట్లాడుతూ
"ప్రతి టూర్‌కు సంబంధించి ముందుగానే బుకింగ్స్ ప్రారంభించాం. బుకింగ్ కోసం :- 9701967519, 9177864835. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ కుటుంబ సభ్యులతో సుఖదాయకంగా యాత్రలు చేయాలని కోరుతున్నాం. భద్రత, సమయపాలన, ప్రయాణికుల సంతృప్తిమా డిపో యొక్క ప్రధాన లక్ష్యాలు. అలాగే ఈ సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో మీడియా మద్దతుకు ధన్యవాదాలు" అని తెలిపారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలను సక్రమంగా నిర్వహించే బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదే

● జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ డిసెంబర్2( సమయం న్యూస్) :** గ్రామ పంచాయతీ ఎన్నికలను క్షేత్రస్థాయిలో సక్రమంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన ప్రధాన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనని జిల్లా కలెక్టర్ విజయేందిరబోయి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం లో,జడ్.పి. సమావేశ మందిరంలో ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్య సూచనలు చేశారు. ఎన్నికల ప్రక్రియలో అనేక దశల్లో అధికారులు పనిచేసినా, క్షేత్ర స్థాయిలో ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర ప్రిసైడింగ్ అధికారులదేనని ఆమె వివరించారు. కేటాయించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు అధికారులు తప్పకుండా సమయానికి హాజరై, సంబంధిత గ్రామ పంచాయతీకి సంబంధించిన స్టేజ్-2 రిటర్నింగ్ అధికారులను అప్రమత్తం సంప్రదించాలన్నారు. వారికి కేటాయించిన ఎలక్షన్ మెటీరియల్‌ను సక్రమంగా తనిఖీ చేసి, బ్యాలెట్ పేపర్లలో తమ ప్రిసైడింగ్ స్టేషన్‌కు సంబంధించిన వివరాలు సరిగా ఉన్నాయా లేదా పరిశీలించాలని సూచించారు. ఎవైనా సీరియల్ నంబర్లు మిస్సైన సందర్భంలో వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆమె స్పష్టం చేశారు. ఎన్నికల రోజు పోలింగ్ నిర్వహణ, కౌంటింగ్, ఉప సర్పంచ్ ఎన్నిక, ధృవపత్రాల జారీ వంటి కార్యక్రమాలు అన్నీ స్టేజ్%-%2 రిటర్నింగ్ అధికారుల పర్యవేక్షణలో ప్రిసైడింగ్ అధికారులు నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. తమకు కేటాయించిన పోలింగ్ కేంద్ర పరిధిని గుర్తించటం, అభ్యర్థుల వివరాలను ప్రదర్శించడం, పోలింగ్ కేంద్రాన్ని ఎన్నికల నిర్వహణకు సిద్ధం చేయడం పూర్తిగా ప్రిసైడింగ్ అధికారుల బాధ్యత అని ఆమె తెలిపారు. ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా, బాధ్యతతో వ్యవహరించాలని, అలాగే ప్రిసైడింగ్ అధికారి పుస్తకంలో ఉన్న అన్ని అంశాలను జాగ్రత్తగా చదివి, పూర్తిగా అర్థం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా పరిషత్ సీఈఓ వెంకటరెడ్డి, డిపిఓ నిఖిత, జిల్లా అసిస్టెంట్ నోడల్ అధికారులు బాలు యాదవ్ బైకని, దుంకుడు శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్లు శ్రీకాంత్, సాయిబాబా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల సంధార్భంగా పోలీస్ అధికారులు అన్నీ శాఖలతో కలసి సమన్వయంతో పనిచేయాలి.

- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపీఎస్

- జిల్లాలో పంచాయతీ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా చూడాలి-ఎస్పీ



**నవాబ్ పెట,మొమిన్ పేట మండలలు, డిసెం బర్,02 (సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లాలో జరగనున్న పంచాయతీ ఎన్నికల దృష్ట్యా, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపీఎస్ మోమిన్‌పేట్ మరియు నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్‌లను ఆకస్మికంగా సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా ఎస్పీ పోలీస్ స్టేషన్ల ఆవరణలను, స్టేషన్‌లోని రికార్డులను, రిసెప్షన్ మరియు వివిధ విభాగాల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్ల నిర్వహణ మరియు సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. అనంతరం మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మోమిన్‌పేట్ గ్రామంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని మరియు ఎంపిడిఓ కార్యాలయంలోని డిఆర్‌సి కేంద్రాన్ని సందర్శించి అక్కడి బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించారు. తదనంతరం నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి, ఆ పరిధిలోని ఏక్ మామిడి గ్రామంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని కూడా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అధికారులను మరియు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. జిల్లాలో పంచాయతీ ఎన్నికలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా, అత్యంత ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా చూడాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి పోలీస్ అధికారి మరియు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా తమకు కేటాయించిన పోలింగ్ లొకేషన్ల యొక్క భౌగోళిక పరిస్థితులు, గత ఎన్నికల చరిత్ర, మరియు అక్కడ ఉన్న సున్నితమైన అంశాల గురించి ప్రతి ఒక్కరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు. రెవెన్యూ మరియు ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ, టీమ్ వర్క్ తో పని చేయాలని, ఎక్కడా చిన్న పొరపాటు కూడా జరగకుండా విధి నిర్వహణలో బాధ్యతగా ఉండాలని ఎస్పీ సిబ్బందిని ఆదేశించారు.

# ఆటో డ్రైవర్ లు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

● మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్

● వాహనదారులకు,ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం



**మద్దూరు మున్సిపల్(మం)డిసెంబర్,02(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాలు నివారించడానికి వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి అని, ఆటో డ్రైవర్‌లు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రయాణికులను సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేర్చాలని మద్దూరు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు. మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా మద్దూరు టౌన్ లో రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, డ్రైవర్లలో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అలవాట్లను పెంపొందించుకోవడం లక్ష్యంగా వాహనదారులకు, ఆటో డ్రైవర్‌లకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ...రోడ్డు ప్రమాదాలలో నిర్లక్ష్యం, ఓవర్‌స్పీడ్, తప్పు దారులు, అనధికారికంగా ప్రయాణికులను ఎక్కువగా ఎక్కించడం వంటి కారణాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ప్రజల ప్రాణలు సురక్షితంగా ఉండేందుకు హెల్మెట్/సీట్‌బెల్ట్ తప్పనిసరిగా వినియోగించడం, ట్రాఫిక్ సంకేతాలు పాటించడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ వాడకూడదని, మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరమని స్పష్టం చేశారు. ఆటో డ్రైవర్‌లు తప్పకుండా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు ఆటో డ్రైవర్లు మద్దూర్ పోలీసులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షుడిగా నియామక పత్రం అందుకున్న జాదవ్ ధారసింగ్ నాయక్.



**తాండూరు,డిసెంబర్,02(సమయం న్యూస్) :** గాంధీ భవన్ లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన టీ పీసీసీ కార్యవర్గ సమావేశంలో పార్టీ ఏఐసిసి ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీ టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్, కుమార్ గౌడ్ చేతుల మీదుగా వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షుడిగా నియామక పత్రం అందుకున్న జాదవ్ ధారసింగ్ నాయక్. ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి కార్యదర్శి సచిన్ సావంత్ పాల్గొన్నారు. వికారాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలని ప్రతి గ్రామంలో పార్టీ కార్యక్రమాలు విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

# సముద్రాల లోపల అగ్ని పర్వతాలు ఉన్నట్టే జలపాతాలు కూడా ఉన్నాయంటారు నిజమేనా?

**హైదరాబాద్ డిసెంబర్2( సమయం న్యూస్).:** సముద్రాలు చాలా లోత్కెనవి. ఇందులో ఉన్నవి కేవలం ఉప్పునీరు. సాధారణంగా సముద్రపు నీరు సముద్రంలో పడడం అంటూ ఉండదు. అక్కడక్కడా నదులు, సముద్రాన్ని కలిసేచోట సముద్రపు మట్టం కన్నా నదిలో నుంచి పడే నీరు చాలా ఎత్తు నుంచి పడినట్టయితే ఆ జలధార పడ్డచోటే సముద్రపు నేలలో ఏద్కెనా నెర్రెలు, ఉన్నట్లయితే ఆ నెర్రెల్లోకి నీరు కిందికి జారినట్లు అనిపిస్తుంది. సముద్రపు జలపాతాలు కావు. మామూలు జలపాతాలే. మారిషస్ ద్వీపాల్లో అక్కడక్కడా కొన్ని చోట్ల ఇసుక మేటలతోపాటు సాంద్ర తరమైన కాల్షియం సల్ఫేటు పదార్థపు రేణువులు సముద్రపు నేల ఎగుడుదిగుడుల్లో చారికల్లాగా పేరుకుపోవడం వల్ల సముద్రంలోనే జలపాతం ఉన్నట్లు భ్రమ కల్గుతుంది. నిజానికి సముద్రాల్లో ఎక్కడా జలపాతాలు లేవు.

# సీ-డాక్ హైదరాబాద్ ఆధ్వర్యంలో 4వ TPO & ఫ్యాకల్టీ మీట్

**హైదరాబాద్, డిసెంబర్ 02,( సమయం న్యూస్).:** ఎలక్ట్రానిక్స్ % ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో పనిచేస్తున్న అగ్రశ్రేణి రీసెర్చ్ % డెవలప్మెంట్ సంస్థ అయిన సెంటర్ ఫర్ డెవలప్మెంట్ ఆఫ్ అడ్వాన్స్డ్ కంప్యూటింగ్ (సీ-డాక్) ం హైదరాబాద్ కేంద్రం డిసెంబర్ 4, 2025న 4వ TPO & ఫ్యాకల్టీ మీట్‌ను హైదరాబాద్‌లో నిర్వహిస్తోంది. సైబర్ సెక్యూరిటీ, బ్లాక్‌చెయిన్, కృత్రిమ మేధస్సు, క్వాంటం కంప్యూటింగ్, స్ట్రాటజిక్ ఎలక్ట్రానిక్స్, IoT, ఆటోనమస్ సిస్టమ్స్, ఎడ్యుకేషనల్ టెక్నాలజీస్, సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ తదితర అత్యాధునిక రంగాల్లో సీ-డాక్ హైదరాబాద్ కీలక పాత్ర పోషిస్తోంది. సంస్థ R&Dతో పాటు ఉత్పత్తి అభివృద్ధి, సేవలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను కూడా నిర్వహిస్తోంది. ఈ మీట్ ఉన్నత విద్య, సాంకేతిక విద్య, నైపుణ్యాభివృద్ధి శాఖల అధికారులు, TPOలు, డీన్లు, ప్రిన్సిపాళ్లు, విభాగాధిపతులు (HoDs), ఫ్యాకల్టీ సభ్యులు, ఇంజనీరింగ్/పాలిటెక్నిక్/ఐటీఐ కాలేజీల అధ్యాపకులు, కేంద్ర విద్యాలయాలు మరియు STEM సబ్జెక్టులను బోధించే PGTల కోసం ప్రత్యేకంగా రూపొందించబడింది. ఈ కార్యక్రమంలో MeitY ఆధ్వర్యంలో జరుగుతున్న స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, విద్యార్థుల ఇంటర్న్‌షిప్ పథకాలు, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్ (FDPs), ఇండస్ట్రీ-అకాడెమియా సహకారం, పరిశ్రమ ఆధారిత శిక్షణా కార్యక్రమాలు, విద్యార్థుల ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే వ్యూహాలు, ఆధునిక సాంకేతిక రంగాల్లో తాజా ధోరణులు మరియు వెలువడు తున్న ఉద్యోగ అవకాశాలపై చర్చలు జరుగనున్నాయి. అదనంగా, సీ-డాక్ R&D శాస్త్రవేత్తలు మరియు ఇంజనీర్లతో ప్రత్యక్ష ఇంటరాక్షన్ అవకాశం ఉంటుంది. కార్యక్రమానికి సీట్లు పరిమితంగా ఉన్నాయి. ముందుగా నమోదు చేసుకున్న వారికి ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. ఆసక్తిగల వారు డిసెంబర్ 3, 2025లోపు క్రింది లింక్ ద్వారా నమోదుచేసుకోవాలి.

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, కేసీఆర్ గారి అభివృద్ధి పాలనను కోరుకుంటూ బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు

- భవిష్యత్తులో గ్రామాలు బాగుపడాలన్నా అది మళ్ళీ కేసీఆర్ గారితోనే సాధ్యం
- కాంగ్రెస్ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల కోసం గ్రామాల్లోకి వస్తున్నారు, 420 హామీలు ఇచ్చి మోసం చేసిన వారిని నిలదీయాలి
- బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, కేసీఆర్ గారి అభివృద్ధి పాలనను కోరుకుంటూ బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు సాగుతున్నాయి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నేరడుగొమ్ము మండలం కాచరాజుపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి రవీంద్ర కుమార్ గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ....అవ్వ తాతలకు నెలకు 4000 పెన్షన్ ఇస్తామని బాండ్లు రాసిచ్చి, అధికారంలోకి వచ్చాక మొండిచేయి చూపారు. రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది.. యాసంగి రైతుబంధు పడలేదు, 2 లక్షల రుణమాఫీ సగం మందికి కూడా పూర్తి కాలేదు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం గోస పెడుతుంది అని ఆయన తెలిపారు. ఎన్నికలప్పుడు కాంగ్రెస్ నాయకులు ఆర్భాటంగా ఆడబిడ్డ పెళ్లికి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తా మని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి రెండేళ్లు అయింది .. ఒక్కరికైనా తులం బంగారం ఇచ్చారా? కొత్తవి దేవుడెరుగు, ఉన్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కూడా నెలల తరబడి పెండింగ్ లో పెట్టి పేదల పెళ్లిళ్లకు సాయం చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు అని ఆయన అన్నారు. ప్రతి గ్రామపంచాయతీకి ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్ ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ గారు. ఒకప్పుడు కరువు, వలసలకు నిలయమైన నేడు దేశానికి ఆదర్శంగా, రోల్ మోడల్ గా తీర్చిదిద్దింది కేసీఆర్ గారే. ఆ అభివృద్ధిని కాపాడుకోవాలనీ అన్నారు. భవిష్యత్తులో గ్రామాలు బాగుపడాలన్నా అది మళ్ళీ కేసీఆర్ గారితోనే సాధ్యమవుతుంది అని ఆయన తెలిపారు. కాంగ్రెస్ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల కోసం గ్రామాల్లోకి వస్తున్నారు అని, 420 హామీలు ఇచ్చి మోసం చేసిన వారిని నిలదీయాలి అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటుతో బుద్ధి చెప్పాలి, చిత్తు చిత్తుగా ఓడించాలి. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే, మళ్ళీ మనకు మంచి రోజులు వస్తాయి, అందరి కష్టాలు తీరుతాయి అని ఆయన తెలిపారు. పార్టీలో చేరిన వారిలో మైనం వెంకటయ్య, కూర ఇదయ్య, కూర ఎల్లయ్య, కుక్కల మల్లయ్య,కూరచిన యాదయ్య,గుడిపల్లి లింగయ్య,కూర అంజి, కూర రత్నాలు, కుక్కల వెంకటయ్య, కుక్కల మల్లయ్య తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వడత్య బాలు, బొమ్ము గోవిందు, పెద్దగోల అంజయ్య, వడిత్య హనుమంతు, కాట్రావత్ హనుమంతు,లాలు, అంజి,బొమ్మ గంగిరాజు, తదితరులు ఉన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని డిస్మిస్ చేయాలి

**తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కాపు పొలిటికల్ జేఏసీ చైర్మన్ వేల్పూరి శ్రీనివాసరావు బహిరంగ లేఖ.**



**హైదరాబాద్ డిసెంబర్2( సమయం న్యూస్):** జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజల కు క్షమాపణ చెప్పాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి డిమాండ్ చేయడం సిగ్గుచేటని కాపు పొలిటికల్ జేఏసీ చైర్మన్ ఆంధ్రప్రదేశ్ ..తెలంగాణ వేల్పూరి శ్రీనివాసరావు విమర్శించారు. అనేక సార్లు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు ఆంధ్రప్రదేశ్‌లో పుట్టిన వారు రాక్షస జాతికి చెందిన వారు అని, ఆంధ్రప్రదేశ్ biryaani పెంట Biryaani ani అవమానం చేసిన, కోమటిరెడ్డి వెంకటరెడ్డి కనీసం ఖండించలేదు , అదే సమయంలో తెలంగాణ కు రావాలి అంటే విసా కావాలా అని, తెలంగాణ పాకిస్తాన్ లో ఉన్నదా అని కాంగ్రెస్ పార్టీ నేత వైయస్ రాజశేఖర రెడ్డి విమర్శలు చేసినా, కోమటిరెడ్డి వెంకటరెడ్డి అడ్డుకోలేదు అని శ్రీనివాసరావు పేర్కొన్నారు. తెలంగాణ కు మొట్ట మొదటి ద్రోహి రాజశేఖరరెడ్డి విగ్రహాలు తెలంగాణ లో పెట్టి పూజలు చేస్తున్న, కోమటిరెడ్డి మౌనంగా ఉన్నారు. 1962 తెలంగాణ ఉద్యమంలో అప్పటి సిఎం కాసు బ్రహ్మానంద రెడ్డి తెలంగాణ ఉద్యమంలో ఉన్న 360 మంది తెలంగాణ ఉద్యమ కారులును పిట్టలను కాల్చినట్లు కాల్చిన, బ్రహ్మానంద రెడ్డి పేరును బంజారాహిల్స్ లో ఉన్న పార్కు కు తీసి వేయలేదు అని శ్రీనివాసరావు లేఖలో పేర్కొన్నారు. తెలంగాణలో పవన్ కళ్యాణ్ సినిమాలు వేయాలి అంటే కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనుమతి కావాలా అని లేఖలో రేవంత్ రెడ్డి ని శ్రీనివాసరావు ప్రశ్నించారు. ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టే కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని మంత్రివర్గం నుండి తొలగించాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. తెలంగాణ లో రాజశేఖరరెడ్డి దోపిడీ చేసిన వేల ఎకరాల భూమిని వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని శ్రీనివాసరావు కోరారు. తెలంగాణ లో సామాజిక న్యాయం సమాధి చేసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని కాంగ్రెసు పార్టీ నుంచి కూడా తొలగించాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కి మరొక లేఖలో విజ్ఞప్తి చేశారు. బిసిల అగ్రనేత Teenmaar Mallanna MLCను అకారణంగా కాంగ్రెస్ పార్టీ నుండి బయటకు పంపడం, రేవంత్ రెడ్డి 50 కోట్లు ఇచ్చి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కి ప్రెసిడెంట్ అయ్యారు అని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విమర్శలు చేసినా, కాంగ్రెసు పార్టీ నుండి తొలగించ లేదు అని, కాంగ్రెసు పార్టీలో బిసిలకు ఒక న్యాయం, రెడ్డి వర్గానికి ఒక న్యాయం ఉంటుందా అని రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీని శ్రీనివాసరావు ప్రశ్నించారు. రాజశేఖరరెడ్డి నుండి అక్రమంగా కాంట్రాక్ట్ పనులు తీసుకుని వేల కోట్లు దోపిడీ చేశారు అని శ్రీనివాసరావు తెలిపారు. రాధాకృష్ణన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## గంజాయి సాగు.. ముగ్గురు అరెస్ట్

**వాంకిడి, డిసెంబర్2( సమయం న్యూస్):** గంజాయి సాగు చేస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాణా ప్రతాప్ తెలిపారు. జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీస్ బృందానికి అందిన విశ్వసనీయ సమాచారం మేరకు వాంకిడి మండలంలో ప్రత్యేక దాడులు నిర్వహించగా అక్రమ గంజాయి సాగు చేస్తుండగా ముగ్గురు నిందితులు వాంకిడిలోని జైత్‌పూర్ కు చెందిన బోర్కుటే సుభాష్, కెరమెరికు చెందిన గుర్నులే సురేష్, ఆసిఫాబాద్‌కు చెందిన ఆత్రం భీమ్ లు ఉన్నారు. వాంకిడి మండలం జైత్‌పూర్ గ్రామంలో లీజుకు తీసుకున్న వ్యవసాయ భూమిలో 16 గంజాయి మొక్కలను అక్రమంగా సాగు చేసినట్టు తెలిపారు. అనంతరం నిందితుల ఇండ్లలోల తనిఖీ చేయగా గుర్నులే సురేష్ ఇంటి నుంచి 200 గ్రాముల ఎండు గంజాయి, ఆత్రం భీమ్ ఇంటి నుంచి 2.4 కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసినట్టు తెలిపారు. మొత్తం 2.6 కిలోల ఎండు గంజాయిను స్వాధీనం చేసి వాంకిడి పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్టు వివరించారు. డ్రగ్స్ రవాణా, నిల్వ, కొనుగోలు, విక్రయాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ నితిక పంథ్ హెచ్చరించారు.



తెలంగాణ కోసం ఆత్మబలిదానం చేసుకున్న కానిస్టేబుల్ కిష్టయ్య ఇద్దరు పిల్లలని 6th class నుండి చదివిస్తున్న కేసిఆర్. అమ్మాయిని MBBS చదివించిన కెసిఆర్, వీణ fees కోసం 24 లక్షలు చెక్ ఇచ్చారు.

## ఉత్తమ సేవా/ప్రతిభ అవార్డుల దరఖాస్తుల స్వీకరణ రద్దు...

- జిల్లా ఇంచార్జి మైనారిటీస్ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్

**పెద్దపల్లి, డిసెంబర్2( సమయం న్యూస్).:** ఉత్తమ సేవా/ప్రతిభ కనబరిచిన క్రైస్తవ వ్యక్తులు లేదా సంస్థలు అవార్డుల దరఖాస్తులు స్వీకరణ రద్దు చేస్తున్నట్లు జిల్లా (ఇంచార్జ్) మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి పి.నరేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున, ఫెలిసిటీషన్ 2025- క్రిస్మస్ వేడుకల కోసం ప్రెస్ నోట్ జారీ చేయడం తక్షణమే నిలిపివేయబడుతుందని, అధికారిక స్పష్టత వచ్చిన తర్వాత తదుపరి సూచనలు జారీ చేయబడతాయి అని మేనేజింగ్ డైరెక్టర్, తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ (మైనారిటీస్) ఫైనాన్స్ కార్పొరేషన్, హైదరాబాద్ తెలియచేసినందున ఈ రోజు అనగా తేది. 02.12.2025 న ప్రచురితమైన ఫెలిసిటేషన్ 2025 - క్రిస్మస్ వేడుకల అవార్డుల దరఖాస్తులు స్వీకరణ రద్దు చేస్తున్నట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ (ఇంచార్జ్ ) అధికారి పి.నరేష్ కుమార్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఎంపీలు వద్దిరాజు, సురేష్ రెడ్డి,దీవకొండ,బండి రాజ్యసభ చైర్మన్ రాధాకృష్ణన్ కు శుభాకాంక్షలు తెలిపిన రాజ్యసభవ్యభ్యులు

**న్యూ ఢిల్లీ డిసెంబర్2( సమయం న్యూస్).:** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర,విప్ దీవకొండ దామోదర్ రావు,రాజ్యసభలో వారి సహచర సభ్యులు డాక్టర్ బండి పార్థసారథి రెడ్డిలు చైర్మన్ సీ.పీ.రాధాకృష్ణన్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఉప రాష్ట్రపతిగా ఉన్న వారే రాజ్యసభ చైర్మన్ గా కూడా బాధ్యతలు నిర్వర్తిస్తారన్న విషయం తెలిసిందే. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమైన సందర్భంగా ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్ర, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డిలు మంగళవారం చైర్మన్ ఛాంబర్

## నవంబర్ నెలలో రికార్డు స్థాయిలో జీఎస్టీ వసూళ్లు..




నవంబర్‌లో రూ. 1.70 లక్షల కోట్ల జీఎస్టీ వసూళ్లు..గతేడాదితో పోలిస్తే 0.7 శాతం వృద్ధి..

## గాంధీ భవన్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన టీపీసీసీ కార్యవర్గ సమావేశం.

**హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు**

హాజరైన ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శులు విశ్వనాథన్, సచిన్ సావంత్, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి, అజారుద్దీన్, సీతక్క, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నూతన డీసీసీ అధ్యక్షులు, పూర్వ డీసీసీ అధ్యక్షులు.

## నామినేషన్ కేంద్రాల ఏర్పాట్లు, రికార్డుల నిర్వహణను పరిశీలించిన జిల్లా సాధారణ పరిశీలకుడు సర్వేశ్వర్ రెడ్డి.



**ముల్కాల పల్లి డిసెంబర్2( సమయం న్యూస్) :** గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పరిశీలించేందుకు జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు వి. సర్వేశ్వర్ రెడ్డి మంగళవారం ముల్కలపల్లి, అన్నపురెడ్డిపల్లి మండలాలలోని పలువురు నామినేషన్ కేంద్రాలను సందర్శించారు. సంబంధిత మండలాల్లో నామినేషన్ల స్వీకరణ పద్ధతి, అందు బాటులో ఉన్న సౌకర్యాలు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు వంటి అంశాలను ఖచ్చితంగా పరిశీలించిన పరిశీలకుడు, అభ్యర్థులు మరియు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిష్పక్షపాత వాతావరణంలో నామినేషన్ కార్యక్రమాలను కొనసాగించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన ముల్కలపల్లి మండలం పరిధిలోని సీతారాంపురం, ముల్కలపల్లి, జగన్నాథపురం గ్రామ పంచాయతీలను, అలాగే అన్నపురెడ్డి పల్లి మండలంలోని అన్నపురెడ్డిపల్లి, నరసాపురం, పెద్దిరెడ్డిగూడం గ్రామ పంచాయతీలను సందర్శించి నామినేషన్ కేంద్రాల్లో జరుగుతున్న పనితీరును సమీక్షించారు. ప్రజాస్వామ్య ప్రక్రియను మరింత బలోపేతం చేసే దిశగా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ పరిశీలనలో సంభంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రెండో వన్డేకు అంతా రెడీ



## మళ్లీ రో-కోపైనే అందరి కళ్లు!
## మరో ఆసక్తికర పోరుకు సిద్ధం
## నేడు రాయ్‌పూర్ వేదికగా రెండో వన్డే

సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌లో శుభారంభం చేసిన టీమిండియా.. మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. నేడు రాయ్‌పూర్ వేదికగా జరిగే రెండో వన్డేలో ఇరు జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. తొలి వన్డే తరహాలోనే రెండో మ్యాచ్‌లోనూ విజయం సాధించి మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసం చేసుకోవాలని టీమిండియా భావిస్తోంది. తద్వారా ఆఖరి మ్యాచ్‌లో బెంచ్ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలనే యోచనలో ఉంది. మరోవైపు తొలి వన్డేలో తృటిలో విజయాన్ని చేజార్చుకున్న సౌతాఫ్రికా.. రెండో మ్యాచ్‌లో విజయం సాధించి సిరీస్ రేసులో నిలవాలనే పట్టుదలతో ఉంది. తొలి మ్యాచ్‌లో కోహ్లీ సెంచరీతో చెలరేగడం.. రోహిత్ శర్మ హాఫ్ సెంచరీతో సత్తా చాటడంతో అప్‌కమింగ్ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇప్పటికే ఇరు జట్లు రాయ్‌పూర్ చేరుకొని ప్రాక్టీస్ కూడా మొదలుపెట్టాయి. అయితే తొలి వన్డేలో రిషభ్ పంత్‌ను పక్కనపెట్టి రుతురాజ్ గైక్వాడ్‌ను ఆడించడం విమర్శలకు దారి తీసింది. ఈ అవకాశాన్ని రుతురాజ్ గైక్వాడ్ సద్వినియోగం చేసుకోలేకపోయాడు. అతను దేశవాళీ క్రికెట్ ఫామ్‌ను కొనసాగించలేకపోయాడు. అయితే రుతురాజ్ గైక్వాడ్‌కు మరో అవకాశం ఇస్తారా? లేక రిషభ్ పంత్‌ను తుది జట్టులోకి తీసుకొస్తారా? అనేది చూడాలి. ఒకవేళ పంత్‌ను ఆడించాలనుకుంటే రుతురాజ్ బెంచ్‌కు పరిమితమవుతాడు. ఈ ఒక్క మార్పు మినహా తుది జట్టును మార్చే అవకాశాలు లేవు. ఓపెనర్లుగా యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ బరిలోకి దిగనున్నారు. తొలి వన్డేలో యశస్వి జైస్వాల్ నిరాశపర్చాడు. శుభ్‌మన్ గిల్ గైర్హాజరీలో అతనికి వచ్చిన అవకాశాన్ని చేజార్చుకున్నాడు. కనీసం ఈ మ్యాచ్‌లోనైనా అతను సత్తా చాటాలి. మరోవైపు రోహిత్ శర్మ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. ఫస్ట్ డౌన్‌లో విరాట్ కోహ్లీ బరిలోకి దిగనున్నాడు. తొలి వన్డేలో అద్భుత శతకంతో కోహ్లీ రెట్టించిన ఉత్సాహంతో ఉన్నాడు. నాలుగో స్థానంలో రుతురాజ్ గైక్వాడ్, రిషభ్ పంత్‌ల్లో ఒకరు బరిలోకి దిగనున్నారు. వాషింగ్టన్ సుందర్ ఐదో స్థానంలో ఆడనుండగా.. కేఎల్ రాహుల్ ఆరో స్థానంలో బ్యాటింగ్ చేయనున్నాడు. సుందర్ విఫలమైనా.. రాహుల్ హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. ఏడో స్థానంలో జడేజా దూకుడుగా ఆడి విలువైన పరుగులు జోడించాడు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ ఆడనుండగా.. హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిధ్ కృష్ణలు పేసర్లుగా కొనసాగనున్నారు. తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డితో పాటు ధ్రువ్ జురెల్, తిలక్ వర్మకు నిరాశే ఎదురవ్వనుంది. ఆల్‌రౌండర్ కోటాలో ఆడాల్సిన నితీష్ కుమార్ రెడ్డి పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతుండటంతో పక్కనపెట్టేసారు. అతని స్థానంలో హర్షిత్ రాణాను ఆడిస్తున్నారు. హర్షిత్ రాణా తొలి వన్డేలో 3 వికెట్లతో సత్తా చాటాడు. అయితే రాంచీ వన్డేలో 349 స్కోర్ చేసినా, భారత్ అతి కష్టంమీద నెగ్గిందనడంలో సందేహం లేదు. భారీ ఛేదనలో సౌతాఫ్రికా ఇన్నింగ్స్ ప్రారంభంలోనే 3 కీలక వికెట్లు కోల్పోయినా, మ్యాచ్ అక్కడదాకా వచ్చిందంటే మన బౌలింగ్? ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. రాయ్?పుర్ పిచ్ స్పిన్నర్లతోపాటు పేసర్లకు కూడా అనుకూలమే. హర్షిత్ రాణా, అర్షదీప్, కుల్దీప్ వికెట్లు తీసినా భారీగా పరుగులు ఇచ్చుకున్నారు. తొలి మ్యాచ్?లో నుంచి పాఠాలు నేర్చుకొని, అవి రిపీట్ కాకుండా చూడాల్సిన బాధ్యత బౌలర్లదే. ప్రత్యర్థి సౌతాఫ్రికా రాంచీ మ్యాచ్?లో ఓడినా, వాళ్లు పోరాడిన తీరు అందర్నీ ఆకట్టుకుంది. ఓవైపు వికెట్లు పడుతున్నా ఆఖరు బ్యాటర్? దాకా పోరాడారు. ఆ రోజు టార్గెట్ ఓ 30 పరుగులు తక్కువ ఉంటే ఫలితం మారేదేమో! ఇక తొలి వన్డేలో ఓటమితో సౌతాఫ్రికా, రెండో మ్యాచ్?కు మరింత సన్నద్ధంగా తిరిగి వస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. బార్ట్?మాన్, సుబ్రయన్, బర్గర్ బౌలింగ్?లో కీలకం కానుండగా, మార్?క్రమ్, డికాక్, రికెల్?టన్, టోనీ జార్జిలతో సౌతాఫ్రికా బలంగా కనిపిస్తుంది. ఇక ఆల్?రౌండర్ మార్కో యాన్సెన్? ఆ జట్టుకు అతిపెద్ద బలంగా ఉన్నాడు. అతడిని ఎదుర్కోవడం భారత్?కు పెద్ద సవాల్ కానుంది. రాయ్‌పూర్ పిచ్ బ్యాలెన్స్?గా ఉంటుంది. తొలి మ్యాచ్?లాగానే ఇందులోనూ భారీ స్కోర్లు నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయి. స్పిన్నర్లు, పేసర్లు ఇద్దరూ ఈ పిచ్‌పై ప్రభావం చూపుతారు. భారత్?లోని అతిపెద్ద మైదానాలలో రాయ్?పుర్ స్టేడియం ఒకటి. బౌండరీ లైన్లు చాలా దూరంగా ఉంటాయి.

**సౌతాఫ్రికాతో తొలి వన్డే తుది జట్టు(అంచనా)**

రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్/రుతురాజ్ గైక్వాడ్, వాషింగ్టన్ సుందర్, కేఎల్ రాహుల్(కెప్టెన్), రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, నితీష్ కుమార్ రెడ్డి, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా.

రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, తిలక్ వర్మ, కేఎల్ రాహుల్(కెప్టెన్), కీపర్, రిషభ్ పంత్(కీపర్), వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, నితీష్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, రుతురాజ్ గైక్వాడ్, ప్రసిధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్, ధ్రువ్ జురెల్.



## మ్యాక్స్‌వెల్ ఐపీఎల్‌కు గుడ్‌బై

ఆస్ట్రేలియా విధ్వంసకర బ్యాటర్ గ్లేన్ మ్యాక్స్‌వెల్ కూడా ఐపీఎల్‌కు గుడ్‌బై చెప్పాడు. ఐపీఎల్ 2026 మినీ వేలానికి తన పేరును రిజిస్టర్ చేసుకోలేదని తెలిపాడు. క్రికెటర్‌గా ఎదిగేందుకు ఐపీఎల్ తనకు ఎంతో ఉపయోగపడిందని, వరల్డ్ క్లాస్ ప్లేయర్లతో ఆడే అవకాశం దక్కిందని సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్‌ను పంచుకున్నాడు. ఐపీఎల్ అభిమానుల ప్రేమ వెల కట్టలేనిదని, తనకు సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు చెప్పాడు. ఐపీఎల్ రిటైర్మెంట్ గురించి ప్రస్తావించకపోయినా.. హింట్ ఇచ్చాడు. 'ఐపీఎల్‌లో ఎన్నో మరపురాని సీజన్స్ తర్వాత ఈ ఏడాది వేలంలో నా పేరును రిజిస్టర్ చేసుకోవద్దని నిర్ణయించుకున్నాను. ఇది చాలా పెద్ద నిర్ణయం. ఈ లీగ్ నాకు ఇచ్చిన ప్రతిదానికీ ఎంతో కృతజ్ఞతతో ఈ నిర్ణయం తీసుకుంటున్నా. ఒక క్రికెటర్‌గా ఎదిగేందుకు నాకు ఐపీఎల్ ఎంతో ఉపయోగపడింది. వరల్డ్ క్లాస్ ప్లేయర్లతో పాటు అద్భుతమైన ఫ్రాంచైజీలకు ప్రాతినిథ్యం వహించే అవకాశం కల్పించింది. క్రికెట్ అంటే ఎంతో అభిరుచి గల అభిమానుల ముందు ఆడే అవకాశాన్నిచ్చింది. ఐపీఎల్‌లోని జ్ఞాపకాలు, సవాళ్లు, భారత అభిమానుల ఉత్సాహం నాతో శాశ్వతంగా ఉంటాయి. ఇన్నేళ్లుగా మీరు అందించిన మద్దతుకు ధన్యవాదాలు. మళ్లీ త్వరలో కలుస్తామని ఆశిస్తున్నాను'అని మ్యాక్స్‌వెల్ తన పోస్ట్‌లో పేర్కొన్నాడు. ఇప్పటికే ఆండ్రీ రస్సెల్, ఫాఫ్ డుప్లెసిస్ ఐపీఎల్‌కు గుడ్ బై చెప్పిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ జాబితాలో మ్యాక్స్‌వెల్ చేరాడు. వేలంలో అమ్ముడుపోమని గ్రహించే ఈ ముగ్గురు ఆటగాళ్లు మినీ ఆక్షన్‌కు దూరంగా ఉన్నారని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. 2012లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో ఐపీఎల్ కెరీర్ ప్రారంభించిన మ్యాక్స్‌వెల్ ముంబై ఇండియన్స్(2013), పంజాబ్ కింగ్స్ (2014-2017, 2020-21, 2025), ఢిల్లీ క్యాపిటల్స్(2018) రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(2021-2024) మొత్తం నాలుగు జట్లకు ప్రాతినిథ్యం వహించాడు. ఈ నాలుగు జట్ల తరఫున 141 మ్యాచ్‌లు ఆడిన మ్యాక్స్‌వెల్ 23.88 సగటుతో 2819 పరుగులు చేశాడు. ఇందులో 18 హాఫ్ సెంచరీలున్నాయి. పంజాబ్ కింగ్స్ తరఫున గత సీజన్‌లో 7 మ్యాచ్‌లు ఆడిన మ్యాక్స్‌వెల్ 48 పరుగులే చేసాడు. దాంతో ఆ జట్టు అతన్ని వేలంలోకి వదిలేసింది.



## చరిత్ర సృష్టించిన అభిషేక్ శర్మ

టీమిండియా స్టార్ ఓపెనర్, సన్‌రైజర్స్ హైదరాబాద్ విధ్వంసకర బ్యాటర్ అభిషేక్ శర్మ చరిత్ర సృష్టించాడు. టీ20ల్లో 19 బంతుల్లోపు 7 హాఫ్ సెంచరీలు నమోదు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ప్రతిష్టాత్మక దేశవాళీ టోర్నీలో భాగంగా ఉప్పల్ వేదికగా బరోడాతో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ తరఫున 18 బంతుల్లో హాఫ్ సెంచరీ నమోదు చేయడం ద్వారా ఈ ఫీట్ సాధించాడు. ఐపీఎల్ హోమ్ గ్రౌండ్ అయిన ఉప్పల్‌లో అభిషేక్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. 19 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లతో 50 పరుగులు చేసి లింబానీ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. గత ఆదివారం బరోడాతో జింఖాన మైదానంలో జరిగిన మ్యాచ్‌లో అభిషేక్ శర్మ భారీ శతకంతో చెలరేగాడు. 52 బంతుల్లో 148 పరుగులు చేశాడు. అదే జోరును తాజా మ్యాచ్‌లోనూ చూపించాడు. టీ20ల్లో అభిషేక్ శర్మకు 19 బంతుల్లోపు ఇది ఏడో హాఫ్ సెంచరీ. అయితే ఇందులో మూడు హాఫ్ సెంచరీ పంజాబ్ తరఫున సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనే నమోదు కాగా.. మరో మూడు ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున వచ్చాయి. భారత్ తరఫున ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 17 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. ఈ ఏడు హాఫ్ సెంచరీలు కూడా 2024 తర్వాతే నమోదు కావడం గమనార్హం. ఈ ఏడు హాఫ్ సెంచరీలను అభిషేక్ శర్మ 12, 14, 16, 17, 19 బంతుల్లో సాధించాడు. ఈ క్రమంలో అభిషేక్ శర్మ.. కీరన్ పోలార్డ్ ఆల్‌టైమ్ రికార్డ్‌ను అధిగమించాడు. కీరన్ పొలార్డ్ 14, 17, 17, 18, 19, 19 బంతుల్లో 6 హాఫ్ సెంచరీలు నమోదు చేయగా.. ట్రావిస్ హెడ్ 16, 16, 17, 18, 19 బంతుల్లో 5 హాఫ్ సెంచరీలు నమోదు చేశారు. ఈ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా విధ్వంసంతో బరోడా 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. అభిషేక్ శర్మకు తోడుగా అన్మోల్‌ప్రీత్ సింగ్(32 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లతో 69) హాఫ్ సెంచరీతో సత్తా చాటడంతో ముందుగా బ్యాటింగ్ చేసిన పంజాబ్ 8 వికెట్లకు 222 పరుగులు చేసింది. అనంతరం బరోడా 19.1 ఓవర్లలో 3 వికెట్లకు 224 పరుగులు చేసి గెలుపొందింది. హార్దిక్ పాండ్యా(42 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లతో 77 నాటౌట్), శివాలిక్ శర్మ(31 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 47 నాటౌట్) పరుగులతో రాణించాడు.

## ఐపీఎల్ 2026 మినీ వేలంలో హోరాహోరీ తప్పదా!




ఇండియన్ ప్రీమియర్ లీగ్ మినీ వేలం ఉత్కంఠభరితంగా జరగనుంది. డిసెంబర్ 16న అబుదాబిలో జరగనున్న ఈ మినీ, కానీ హై-ఇంటెన్సిటీ వేలం కోసం మొత్తం 1,355 మంది ఆటగాళ్లు తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఈసారి భారత్‌కు చెందిన చాలా మంది డొమెస్టిక్ ప్లేయర్లతో పాటు ప్రపంచంలోని టాప్ క్లాస్ అంతర్జాతీయ ఆటగాళ్లు కూడా తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. భారత క్రికెటర్ల జాబితాలో మయాంక్ అగర్వాల్, రవి బిష్ణోయ్, దీపక్ హుడా, కెఎస్ భరత్, వెంకటేష్ అయ్యర్, పృథ్వీ షా, శివం మావి, నవదీప్ సైనీ, చేతన్ సకారియా, రాహుల్ త్రిపాఠి వంటి ఆటగాళ్లు ఉన్నారు. కొత్త సీజన్‌లో తమకు మంచి అవకాశం లభిస్తుందని వారు భావిస్తున్నారు. బీసీసీఐ త్వరలో ఆటగాళ్లందరి బేస్ ప్రైస్‌తో అధికారిక జాబితాను విడుదల చేస్తుంది. క్రికెట్‌బజ్ నివేదిక ప్రకారం, 13 పేజీల ఈ జాబితాలో ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా దేశాలకు చెందిన పలువురు అంతర్జాతీయ క్రికెటర్లు ఐపీఎల్ మినీ వేలంలోకి వచ్చారు. ఆస్ట్రేలియాకు చెందిన కామెరాన్ గ్రీన్, స్టీవ్ స్మిత్, మాథ్యూ షార్ట్ ఇందులో ప్రధాన ఆకర్షణగా నిలిచారు. గత రెండు సీజన్ల నుంచి స్టీవ్ స్మిత్ అమ్ముడుపోవడం లేదు. నిలకడ లేమి, సత్తా చాటే ఇన్నింగ్స్ ఆడకపోవడం.. కీలక సందర్భాలలో జట్టుకు అందుబాటులో ఉండకపోవడం మైనస్ అవుతున్నాయి. 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో ఆస్ట్రేలియా టీ20 జట్టులో భాగం కావడానికి ఐపీఎల్‌లో రాణించాలని ఆశగా ఎదురుచూస్తున్నాడు. గ్లెన్ మాక్స్‌వెల్ దారుణ ఆటతీరుతో విసిగిపోయి పంజాబ్ కింగ్స్ సైతం అతడ్ని రిలీజ్ చేసింది. అయితే తాను ఐపీఎల్ మినీ వేలానికి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాడు. ఆస్ట్రేలియా వికెట్ కీపర్ జోష్ ఇంగ్లిస్ కూడా రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. అయితే పెళ్లి కారణంగా అతడు సీజన్ పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటాడా లేదా అనే దానిపై స్పష్టత లేదు. అయినప్పటికీ, జోష్ ఇంగ్లీష్ వేలంలో పేరు నమోదు చేయడం ద్వారా ఐపీఎల్కి తిరిగి రావాలనే ఆసక్తి ఉన్నట్లు హింట్ ఇచ్చాడు. వేలానికి ముందు కోల్‌కతా నైట్ రైడర్స్ వద్ద ఎక్కువ నగదు ఉంది. ఆండ్రీ రస్సెల్, వెంకటేష్ అయ్యర్‌తో సహా పలువురు స్టార్ ప్లేయర్లను వేలంలోకి విడుదల చేయడంతో కేకేఆర్ వారి పర్సులో అత్యధిక మొత్తం మిగిలి ఉంది. రస్సెల్ ఐపీఎల్ క్రికెట్ నుండి రిటైర్ అయినా, ఈ సీజన్లో కేకేఆర్లో కొత్త ఇన్నింగ్స్ మొదలుపెట్టేందుకు సిద్ధంగా ఉన్నాడు. దీని తరువాత, రెండవ స్థానంలో చెన్నై సూపర్ కింగ్స్ ఉంది. సీఎస్కే ఫ్రాంచైజీ రాహుల్ త్రిపాఠి, దీపక్ హుడా, విజయ్ శంకర్ వంటి ఆటగాళ్లను వేలంలోకి విడుదల చేసింది. ఆశ్చర్యకరంగా శ్రీలంక పేసర్.. జూనియర్ మలింగాగా పిలచుకునే మతీషా పతిరణాను కూడా సీఎస్కే రిటైన్ చేసుకోకుండా వదిలివేసింది. దాంతో ఈ మినీ వేలంలో పతిరణ కోసం గట్టిగానే బిడ్ జరిగే అవకాశం ఉందని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. పలువురు భారత స్టార్ ప్లేయర్లను సైతం జట్లు రీటైన్ చేసుకోలేదు. మహ్మద్ షమీ లాంటి స్టార్ పేసర్‌ను సన్‌రైజర్స్ జట్టు రిలీజ్ చేయడం తెలిసిందే.

## అర్జున్ టెండూల్కర్ ఆల్ రౌండర్ షో



క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ ఆల్-రౌండర్‌గా తన ఆటతీరుతో ఆకట్టుకుంటున్నాడు. దేశీయ టీ20 టోర్నమెంట్ అయిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో గోవా జట్టు తరఫున ఆడుతున్న అర్జున్, మధ్యప్రదేశ్‌పై జట్టుకు అద్భుత విజయాన్ని అందించాడు. ఈ లెఫ్ట్ హ్యాండ్ బౌలర్ పవర్‌ప్లేలో అద్భుతమైన స్పెల్‌తో కీలక వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి జట్టును కట్టడి చేయడంలో ముఖ్యపాత్ర పోషించాడు. గోవా జట్టు ఈ మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. అర్జున్ బౌలింగ్, బ్యాటింగ్‌తో ఈ సీజన్‌లో గోవా తమ రెండో విజయాన్ని నమోదు చేసింది. మధ్యప్రదేశ్ మొదట బ్యాటింగ్ చేసి 170 పరుగులు చేసింది. కానీ అర్జున్ టెండూల్కర్ పవర్‌ప్లేలో వేసిన కీలకమైన స్పెల్ కారణంగా వారు మరింత పెద్ద స్కోరు చేయలేకపోయారు. గోవా తరఫున తొలి ఓవర్‌ను వేసిన అర్జున్, ఐదో బంతికే శివాంగ్ కుమార్ను డకౌట్ చేసి ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేర్చాడు. ఆ తర్వాతి ఓవర్‌లోనే మరో కీలక వికెట్ అంకుష్ సింగ్ను కూడా అవుట్ చేశాడు. చివరి ఓవర్లలో కొంచెం ఎక్కువ పరుగులు ఇచ్చినా, అతను వెంకటేష్ అయ్యర్‌ను కేవలం 6 పరుగులకే అవుట్ చేసి తన మూడో వికెట్‌ను సాధించాడు. ఈ మ్యాచ్‌లో గోవా తరఫున బెస్ట్ బౌలింగ్ పర్ఫామెన్స్ (3 వికెట్లు) చేసింది అర్జున్ టెండూల్కరే. మధ్యప్రదేశ్ తరఫున హర్‌ప్రీత్ సింగ్ అజేయంగా 80 పరుగులు చేయగా, కెప్టెన్ రజత్ పాటిదార్ 29 పరుగులు, ఆఖర్లో అంకిత్ వర్మ 4 సిక్సర్ల సహాయంతో 34 పరుగులు చేశారు. మధ్యప్రదేశ్ విధించిన 170 పరుగుల లక్ష్యాన్ని గోవా 18.3 ఓవర్లలో సులభంగా ఛేదించింది. బౌలింగ్‌లో అద్భుత ప్రదర్శన తర్వాత, అర్జున్ టెండూల్కర్ ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్‌గా కూడా బరిలోకి దిగాడు. బ్యాటింగ్‌కు రాగానే మూడు ఫోర్లు కొట్టి దూకుడు చూపినా, 16 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద తిరుపరేష్ సింగ్ బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు. ఆ తర్వాత అభినవ్ తల్వారేజా, కెప్టెన్ సుయష్ ప్రభుదేసాయి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. వీరిద్దరూ కలిసి 66 బంతుల్లో 89 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. కెప్టెన్ సుయష్ ప్రభుదేసాయి అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి అజేయంగా 75 పరుగులు చేశాడు. చివర్లో లలిత్ యాదవ్ తో కలిసి కేవలం 27 బంతుల్లో 57 పరుగులు జోడించి జట్టుకు విజయాన్ని అందించాడు. ఈ విజయంతో సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో గోవా తమ రెండో విజయాన్ని నమోదు చేసుకుంది. అర్జున్ టెండూల్కర్ ఆల్-రౌండర్ ప్రదర్శన, ముఖ్యంగా పవర్‌ప్లేలో అతడు చూపిన బౌలింగ్ పర్ఫామెన్స్, గోవా విజయంలో కీలక పాత్ర పోషించింది.

# హిందీలో అడుగు పెట్టాలంటే ఆర్భాటం తప్పనిసరి

## మళయాల నటుడు దుల్కర్ సల్మాన్



హిందీ, మలయాళ చిత్ర పరిశ్రమల మధ్య ఎంతో వ్యత్యాసం ఉందని నటుడు దుల్కర్ సల్మాన్ అన్నారు. హిందీలో ప్రవేశించాలంటే హంగూ..ఆర్భాటంఅవసరం అన్నారు. లేదంటే మనలను కనీసం చూడకూడా చూడరని వ్యాఖ్యానించారు. భాషతో సంబంధం లేకుండా వరుస సినిమాలతో అలరిస్తున్న దుల్కర్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో బాలీవుడ్‌లో పనిచేసిన అనుభవాన్ని పంచుకున్నారు. హిందీ సినిమాలో నటించేటప్పుడు పెద్ద స్టార్ అని అనిపించుకోకపోతే వాళ్లు ఎంతో నిర్లక్ష్యం చేస్తారని అన్నారు. తాను బాలీవుడ్‌లో నటించేటప్పుడు నా చుట్టూ ఎప్పుడూ ఇద్దరు వ్యక్తులు ఉండేవారు. నేను స్టార్ అని అందరినీ నమ్మించాల్సి వచ్చింది. లేకపోతే నాకు కనీసం కూర్చోవడానికి కుర్చీ కూడా ఉండదు. మోనిటర్ చూడడానికి స్థలం కూడా ఇవ్వరు. మన చుట్టూ జనాలు ఉంటేనే వాళ్లు మనల్ని గుర్తిస్తారు. లగ్జరీ కారులో వస్తేనే మనల్ని స్టార్ అనుకుంటారు. అలాంటి భావన దురదృష్టకరం. మలయాళ సినిమా సెట్‌లో పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంటుంది. ఎక్కువ ఖర్చు ఉండదు. లగ్జరీకి ప్రాధాన్యం ఇవ్వరు. రాష్ట్రంలో ఎన్నో ప్రాంతాల్లో షూటింగ్ చేస్తాం. ఇంటినుంచి అన్నీ తెచ్చుకుంటాం. ఎక్కువగా సొంత ఖర్చులే పెట్టుకుంటాం అని దుల్కర్ అన్నారు. 2018లో దుల్కర్ కార్వాన్ చిత్రంతో హిందీ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టారు. ఇటీవలే 'కాంత'తో ప్రేక్షకులను పలకరించారు. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం డిసెంబర్ 12 నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రసారం కానున్నట్లు వార్తలు వస్తున్నాయి.



# అడల్ట్ కామెడీతో సైక్ సిద్ధార్థ

టాలీవుడ్ యువ నటుడు నందు, యామిని భాస్కర్ జంటగా నటిస్తున్న సినిమా 'సైక్ సిద్ధార్థ'. మీలాంటి యువకుడి కథ అనేది ఉపశీర్షిక. అడల్ట్ కామెడీతో తెరకెక్కుతున్న ఈ మూవీకి వరుణ్ రెడ్డి దర్శకత్వం వహిస్తుండగా ప్రియాంక రెబెకా శ్రీనివాస్, సాక్షి అత్రి, మౌనిక తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. నిర్మాత శ్యామ్ సుందర్ రెడ్డితో పాటు నందు కూడా ఈ చిత్ర నిర్మాణంలో భాగస్వామిగా ఉన్నారు. ఈ చిత్రం డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే అడల్ట్ కామెడీగా ఈ చిత్రం రాబోతుందని తెలుస్తుంది. ఎక్కువగా బూతులతోనే ట్రైలర్‌ను నింపేశారు.



# సెలబ్రిటీలు మరణిస్తే ఇంత దిగజారుడా

## ఇదేం జర్నలిజం అంటూ వాపోయిన జాన్వీ

సెలబ్రిటీలు మరణించినప్పుడు మీడియా వ్యవహరిస్తోన్న తీరుపై నటి జాన్వీకపూర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. తన తల్లి శ్రీదేవి మరణించినప్పుడు అందరూ తనను టార్గెట్ చేశారని బాధ పడ్డారు. కొందరు తన మాటలను మీమ్స్‌గా కూడా ఉపయోగించుకున్నారని అవి చూసినప్పుడు కలిగిన బాధ మాటల్లో వర్ణించలేనని అన్నారు. తాజాగా లెజెండరీ నటుడు ధర్మేంద్ర మృతి చెందినప్పుడు కూడా మీడియా అత్యుత్సాహం చూపించిందని అది నిజమైన జర్నలిజం కాదని జాన్వీ అసహనం వ్యక్తంచేశారు.తన తల్లి మరణించినప్పుడు టీవీ చూడడానికి కూడా భయం వేసిందని జాన్వీ అన్నారు. అమ్మ మరణంపై ఎన్నో అవాస్తవాలు రాశారు. ఒక కూతురుగా ఎంతో గందరగోళానికి గురయ్యాను. ఎప్పటికీ కోలుకోలేనేనని భయపడ్డా. ఆ తర్వాత అన్నీ అర్థం చేసుకొని నా పనిపై దృష్టిపెట్టాను అని జాన్వీ చెప్పారు. తాను ఇండస్ట్రీలోకి రావడానికి కొన్ని నెలల ముందే మా అమ్మ ఈ లోకాన్ని విడిచిపెట్టింది. నా తొలి చిత్రం ప్రచారంలో నేను మా అమ్మను గుర్తుచేసుకుంటూ చెప్పిన మాటలపై కొందరు మీమ్స్ చేశారు. నన్ను టా÷-గ్గ÷ట్ చేసి మాట్లాడేవారు. అవి చూసి కొన్ని రోజులు అన్నిటికీ దూరంగా ఉన్నాను. ఆ కాలాన్ని నేను ఇప్పటికీ మర్చిపోలేను. ఆ సమయంలో నేను ఏది చెప్పినా అది అందరికీ తప్పుగానే అనిపించేది. తల్లి మరణంపై కుమార్తె బాధ పడితే దాన్ని కూడా అపహాస్యం చేస్తారని ఎవరైనా ఊహించగలరా. ధర్మేంద్ర విషయంలో కొందరు మరింత దిగజారి ప్రవర్తించారు. సెలబ్రిటీల విషయంలో ఇలా జరగడం ఇదే తొలిసారి కాదు.. వ్యూస్, లైక్స్ కోసం ఇష్టం వచ్చింది రాస్తున్నారు. ఇలాంటి ధోరణిని ప్రోత్సహించకూడదని జాన్వీ అన్నారు.



## యానిమల్ ఛాన్స్ వచ్చివుంటే తిరస్కరించే దాన్ని: రసిక దుగల్

బాలీవుడ్ నటి రసిక దుగల్ మరోసారి తన సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచింది. పితృస్వామ్యాన్ని ప్రోత్సహించే సినిమాలను తాను ఎప్పటికీ అంగీకరించబోనని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా బాలీవుడ్‌లో భారీ విజయం సాధించిన 'యానిమల్' వంటి సినిమా ఆఫర్ తనకు వస్తే తాను 'నో' చెప్పేదానినని తెలిపింది. 'మీర్జాపూర్', 'ఢిల్లీ క్రైమ్' వంటి పాపులర్ వెబ్ సిరీస్‌లతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రసిక దుగల్.. సినిమాలను ఎంచుకునే విషయంలో తన విధానాన్ని తాజాగా ఒక ఇంటర్వ్యూలో పంచుకుంది. నేను ఎంచుకునే ప్రతి సినిమా యొక్క రాజకీయాలు నాకు చాలా ముఖ్యం. కేవలం పైపైన చూడడం కాకుండా, అది నా నిర్ణయాలకు మూలస్తంభంగా నిలుస్తుంది. ఒకవేళ నాకు 'యానిమల్' వంటి సినిమాలో అవకాశం వచ్చి ఉంటే దానికి నేను ఖచ్చితంగా 'నో' చెప్పేదాన్ని. ఎందుకంటే పితృస్వామ్యాన్ని ప్రోత్సహించే ప్రాజెక్ట్‌ను నేను ఒకరోజు అంగీకరిస్తానేమోననేదే నా అతిపెద్ద భయం అని రసిక దుగల్ అన్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

# బంధం ఉన్నంత వరకే కొనసాగుతుంది

## రాజ్‌నిడుమోరు మాజీ భార్య శ్యామాలి



తెగించిన వ్యక్తులు దానికి తగినట్లుగానే వ్యవహరిస్తారని దర్శకుడు రాజ్ నిడిమోరు, నటి సమంత వివాహబంధంపై రాజ్ మాజీ భార్య శ్యామాలి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నో రోజులుగా వస్తోన్న రూమర్స్‌కు చెక్ పెడుతూ దర్శకుడు రాజ్ నిడిమోరు, నటి సమంత వివాహబంధంతో ఒక్కటయ్యారు. ఈ జంటకు నెటిజన్లు, సెలబ్రిటీలు శుభాకాంక్షలు తెలుపుతోన్న వేళ.. రాజ్ మాజీ భార్య శ్యామాలి పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఎప్పుడూ తన ఆలోచనలను సోషల్ మీడియా వేదికగా పంచుకునే ఆమె తాజాగా ఒక పోస్ట్‌ను షేర్ చేశారు. 'ఈ అనంత విశ్వంలో మనం ఒక మూల ఉన్నాం' అని అర్థం వచ్చేలా ఒక ఇమేజ్ షేర్ చేశారు. రాజ్ – సమంతల వివాహం జరిగిన రోజు సోమవారం కూడా శ్యామాలి పెట్టిన పోస్ట్ చర్చనీయాంశంగా మారింది. తెగించిన వ్యక్తులు దానికి తగినట్లుగానే వ్యవహరిస్తారని ఆమె రాసుకొచ్చారు. అలాగే, మనతో రుణం ఉన్నంత వరకే బంధాలు అన్నీ ఉంటాయి. రుణం తీరిన తర్వాత బంధం శాశ్వతంగా దూరమవుతుందని శ్యామాలి ఐదు రోజుల క్రితం తన ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు.



## సమంత దంపతులు అమెరికాలో సెటిల్ అవుతారా?

రాజ్, సమంతల వివాహంపై గతంలో జ్యోతిష్యుడు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. 2023 జూన్ 27న ఆయన చేసిన ట్వీట్‌లో .. సమంత 2024లో ప్రేమలో పడుతుంది, 2025లో రెండో పెళ్లి చేసుకుంటుంది, 2026లో భర్తతో కలిసి అమెరికాలో సెటిల్ అవుతుందని పేర్కొన్నారు. ఈ జోష్యంలో ముందటి రెండు విషయాలు నిజమవడంతో, ఇప్పుడు మూడో అంశం సమంత 2026లో అమెరికాకు వెళ్లి సెటిల్ అవుతుందా? అని నెటిజన్స్ ముచ్చటించుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రశాంత్ కినీ కూడా తాజాగా స్పందిస్తూ, సమంత విషయంలో నేను చెప్పిన జ్యోతిష్యం నిజమైంది అని మరోసారి పోస్ట్ చేశారు. అయితే సమంత 2026లో అమెరికాలో సెటిల్ అయితే?ఆమె సినిమాలకు గుడ్‌బై చెబుతుందా? ఇకపై టాలీవుడ్ ప్రాజెక్టుల్లో కనిపించదా? అంటూ అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNIVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**